స్థాపితము 1925 రిజిష్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 141 : : హైదరాబాద్, బుధవారము 31 - 5 - 1961 : : 6 పేజీలు 7 నయాపైసలు

గోవధ నిషేధానికి శాసనం

త్వరితంగా రూపొందించ బడాలని అభ్యర్థన

హైదరాబాదు మే 30

ఆర్య ప్రతినిధిసభ దక్షిణ మండల కార్యదర్శి పండిత్ నరేంద్రజీ ముఖ్యమంత్రికి అందచేసిన మెమోరాండంలో గోవధ నిషేధ శాసనాన్ని చేయడంలో జాగుచేయరాదని కోరారు.

గోవధనిషేధ సమస్యను ఎల్లకాలం ఉనికితంగా పడవేయడం బాగాలేదనిప్రభుత్వం గోవులరక్షణకై త్వరలో తగు చర్యతీసుకొనక పోయినచో ఇతర పద్ధతుల ఆలోచింపవలసి ఉంటుదని వీరు తమ మెమోరాండంలో సూచించారు.

మా సంస్థ 6 వ వార్షికోత్సవ సందర్భంగా

నేటికు ఈనాటి వరకు మా వ్యాపారాభివృద్ధికి తోడ్పడిన మా ఖాతాదారులకు, మిత్రులకు మా అభినందనలు.

రాజు మోటార్ స్టోర్స్,
P. B. 339, గవర్నర్ పేట, విజయవాడ-2.
Phone: 1111. Grams: 'EVERGREEN'

మూడవ ప్రణాళిక ప్రమాణం, లక్ష్యాలతో మార్పుండబోదు

భారత-అమెరికా సమష్టి పథకాలు

అమెరికా ఎగుమతి, దిగుమతి బ్యాంకు రు. 12 కోట్ల మేరకు సహాయ పడుచున్న వైనం

న్యూఢిల్లీ, మే 30

భారత- అమెరికా దేశాలు సమష్టిగా చేపట్టిన ప్రణాళికలకై అమెరికా ఎగుమతి దిగుమతి బ్యాంక్ భారతనిక్కాలో రు.12 కోట్ల ఋణము నిచ్చింది.

భారత దేశం అమెరికాకు పి ఎల్. 480 ఆహార ఋణానికి సంబంధించిన మొత్తాలను తిరిగి చెల్లించుట వల్ల వస్తుతం బ్యాంకులో రు 4 కోట్ల ధనం యుంది భారత దేశంలో అమెరికా ఆహార పదార్థాల విక్రయంవల్ల లభించిన యీ ద్రవ్యం భారత - అమెరికా దేశాలు సమష్టిగా నిర్వహించు ప్రణాళికలకై ఖర్చుచేయాల్సియుంది.

అమెరికా ఎగుమతి దిగుమతి బ్యాంకు భారతదేశ పారిశ్రామికీకరణకు సహాయపడుటలో ప్రముఖపాత్ర వహించుచున్నది భారతీయనిక్కాను తిరిగి భారతదేశానికిచ్చుటే కాక ఈ బ్యాంకు అవసరమున డాలర్ల సహాయాన్ని కూడ చేయుచున్నది. ఇంతవరకు దేశములోని ప్రభుత్వ ప్రయివేటు పరిశ్రమలకు యీ బ్యాంకు 20 కోట్ల డాలర్ల సహాయ మిచ్చింది.

కృషియప్రణాళికకై బ్యాంకుసహాయం అధిక మొత్తంలో నుండవలదని ఆశింపబడుచున్నది. కన్నప్రభుత్వం భారత దేశానికై ప్రకటించిన 10 కోట్ల డాలర్లలో తన భాగము ఎంతో తెలిసికొనుటకు యీ బ్యాంకు అమెరికా విదేశీ ప్రతినిధి శ్రీ సిడ్నీ షెర్వుడ్ తో సంప్రదించనున్నది. ఢిల్లీలో కేంద్ర కార్యాలయం కలిగియున్న షెర్వుడ్ జూన్ 14 న యీ సందర్భంలో సంప్రదించుటకువాషింగ్ టన్ వెళ్తున్నారు.

భారత దేశ నూనె పరిశోధనకు కూడ బ్యాంకు సహాయ పడవచ్చు. అమెరికా నుండి నూనె పరిశోధన యంత్ర సామగ్రిని కొనుటకు వీలుగా ప్రభుత్వ, ప్రైవేటుకంపెనీలకు ఋణమిచ్చుటకు అమెరికా బ్యాంకుకు అధికారమిచ్చింది.

రూపాయల రూపంలో ఋణసౌకర్యం కలిగిస్తున్నందున పెక్కు ముఖ్యమైన భారత - అమెరికా సమష్టి ప్రాజెక్టులు తలెత్తినవి. కార్లషాక్ అబ్జార్ బర్లను ఉత్పత్తి చేయుటకు ఒక నూతన పారిశ్రామికసంస్థనొకటి స్థాపింపబడుతుంది. ఈ విషయములో న్యూఢిల్లీ డి. సి. ఆనందఅండ్ కంపెనీ అమెరికాలోని గాబ్రియెల్ అండ్ కంపెనీతో చేతులు కలిపింది. బ్యాంకు రు. 5 లక్షల ఋణమిచ్చింది. ఈసంస్థ సంవత్సరమునకు 12 వేల షాక్ అబ్జార్ బర్లను తయారు చేస్తుంది

ఏర్ కండిషనింగ్ పరికరాల ఉత్పత్తికి మరో సంస్థకు రు. 37.5 లక్షల ఋణమివ్వబడింది. ఈప్లాంటు బొంబాయి సమీపంలో నెలకొల్పబడుతుంది. దీనివల్ల భారత దేశ విదేశీ మారక ద్రవ్యం ఎంతో మిగులుతుంది.

మద్రాస్ రబ్బరు ఫ్యాక్టరీకి మరో రు. 5 లక్షలు యివ్వబడినవి. ఆటో మొబైల్స్ మరియు సైకిల్ ట్యూబ్ల ఉత్పత్తి చేయుటకు యీ మొత్తమివ్వబడింది. విదేశీ మారక ద్రవ్యమునకుగాను యీ కంపెనికి 21.75 లక్షల డాలర్ల ఋణంకూడ యివ్వబడింది.

...—

శ్రీ ఎ. బి. పంత్

ఇండోనీషియాలో భారత రాయబారిగా నియామకం

న్యూఢిల్లీ, మే 30

ప్రస్తుతం సిక్కింలో రాజకీయ అధికారిగా ఉన్న శ్రీ ఆపా సాహెబ్ బాలాసాహెబ్ పంత్‌ను ఇండోనీషియాకు భారత రాయబారిగా నియమించాలనీ, ఆయన శరత్కాలంలో నూతనపదవి స్వీకారంచేస్తాడనీ భారత ప్రభుత్వ విదేశవ్యవహారాలమంత్రిత్వశాఖ నేడొకప్రకటనలో తెలియజేసింది

ఢిల్లీకి నెహ్రూచేరిక

న్యూఢిల్లీ, మే 30

దుర్గాపూర్ నుండి భారత ప్రధాని శ్రీ నెహ్రూ యీ ఉదయం 10-20 లకు న్యూఢిల్లీచేరారు. ఉదయము 7 30 లకు దుర్గాపూర్ నుండి వైకౌంట్‌లోబయలుదేరిన నెహ్రూకు పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ నాయకులు వీడ్కోలిచ్చారు.

ఢిల్లీ విమానాశ్రయంలో ప్రధాని నెహ్రూను విలేఖరులు కలిసి "మీరు కెన్నడీ జూన్ నెలాఖరుకు కలుస్తున్నట్లు అమెరికా పత్రికల్లో వచ్చిన వార్త నిజమేనా" అని ప్రశ్నింపగా నాకా విషయం తెలియదన్నారు.

...——

అమృత్‌సర్ వ్యాపారస్తునికి కఠినశిక్ష

న్యూఢిల్లీ, మే 30

అమృతసర్‌లోని వ్యాపారస్తుడు శ్రీ ధర్మవీర్ సెట్ అధికారులను మాయచేసి రద్దు ఉన్ని దిగుమతికై నెన్నులు పొందిన మూడునేరాలకు ఒక్కొక్కదానికి ఆరు నెలలు కఠినశిక్ష విధించారు. ఆశిక్ష వరుసగా అనుభవించాలి. ఒకఇంట్లో పడి ఉన్న 20 చేనేతమగ్గాలనుచూపించి, తనఫ్యాక్టరీ హవేలీ జమాదార్‌లో వున్నదని అబద్ధంచెప్పి అమృత్‌సర్ పరిశ్రమల శాఖ అధికారులద్దనుంచి రద్దుఉన్ని అత్యవసరమని ఒక సర్టిఫికెటును పొందారు, ఆ సర్టిఫికెటు ఆధారంగా ఆయనకు దిగుమతి లైసెన్సులు మంజూరు అయినాయి. ప్రత్యేక పోలీసుశాఖ శాలూకు ఢిల్లీశాఖవారు ఆ కేసులను దర్యాప్తుచేశారు.

సిలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు

ఒరిస్సా గవర్నర్‌తో రాష్ట్ర మంత్రులు చర్చించే అవకాశం

హైదరాబాదు, మే 30

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పబ్లిక్ వర్క్సు మంత్రి అల్లూరి సత్యనారాయణరాజు సీలేరు హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టును గూర్చి ఒరిస్సా గవర్నర్ వై. ఎన్. శుక్ల్యాంకర్‌తో చర్చించగలరు. జాతీయాభివృద్ధి మండలి సమావేశములో పాల్గొనడానికి ఒరిస్సా గవర్నర్ ఢిల్లీ వెళ్ళగలరు.

రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి రేపు ఢిల్లీ వెళ్ళుతున్నారు. ప్లానింగ్ మంత్రి పి. రంగారెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎమ్. పి. పాయ్, పి. డబ్ల్యు. డి. సెక్రెటరీ ఎస్. ఎ. ఖాదర్ ఇరిగేషన్ అడ్వయిజర్ వెంకటకృష్ణఅయ్యర్ నేడు ఢిల్లీకి వెళ్ళారు. ముఖ్యమంత్రి తదితరులు జూన్ 3 వ తేదీన హైదరాబాదుకు తిరిగి రాగలరు. ఆదేరోజు రాష్ట్ర మంత్రి మండలి సమావేశం ఉన్నది.

——

మతపాక్షికత్వ నిర్మూలన

రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర హోంమంత్రి చర్చించే అవకాశం

హైదరాబాద్, మే 30

జాతీయాభివృద్ధి మండలి సమావేశ సందర్భంగా ఢిల్లీకి రానున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులతో జూన్ 2వ తేదీన మతపాక్షికత్వం దేశగురుతరమ అరికట్టే విషయమై కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి చర్చింపగలరు.

ఈమధ్య కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రాలకు అందినలేఖలో ఈ విషయం సూచించబడినది.

రు. 8 వేల కోట్లకే ప్రణాళిక వ్యయాన్ని పరిమితంచేసే సంకల్పం

నేడే జాతీయాభివృద్ధి మండలి సమావేశ ప్రారంభం

న్యూఢిల్లీ, మే 30

వ్యవసాయంలోను వివిధ ఉత్పత్తి లక్ష్యాల సాధనలోను మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రమాణం తగ్గించబడే అవకాశం లేదని మే 31, జూన్ 1వ తేదీలలో జరిగే జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో మూడవ ప్రణాళిక ఎక్కువమార్పులకు గురికాబోదని భావింపబడుచున్నది.

ప్లానింగ్ కమిషన్ మూడవ పంచవర్ష ప్రణాళిక యొక్క పెట్టుబడి ఖర్చులు పథకాలు ఉత్పత్తి లక్ష్యాలు ఇతర వివరాలను పొందుపరుస్తూ నికరమైన రూపములో రిపోర్టును సిద్ధము చేసినది. ఈ ప్రణాళిక వ్యయము రు. 7 వేల కోట్ల ప్రాతిపదికపై రూపొందించబడినది. గత జనవరిలో జరిగిన జాతీయాభివృద్ధి మండలి సమావేశములో రు. 8 వేల కోట్ల మేరకు మూడవ ప్రణాళిక వ్యయము ఉండవలెనని నిర్ణయించి ఉండెను. గడచిన నాలుగు మాసాలలో ప్రణాళికా పెంచవలసిన పరిస్థితులు ఏర్పడినా పూర్వ నిర్ణయానికి కట్టుబడి ఉండటమే జరిగింది.

క్రితములో జరిగిన జాతీయాభివృద్ధి మండలి సమావేశము జరిగినప్పటి నుండి పరిశ్రమలు రైతులు రవాణా కార్మిక సాంఘిక సంక్షేమ రంగాలలో కొన్నిక్రొత్తగా మరికొన్ని స్కీములు సిద్ధము చేయబడినవి. లేక ఉన్న స్కీములే విస్తృతముచేయడము జరిగింది, అందువల్ల ప్రణాళిక వ్యయము రు. 83 వందల కోట్ల వరకు పెరిగే లక్షణాలు కాన్పిస్తున్నాయి. కాని ప్రణాళికారచయితలు ఈ వ్యయాన్ని రు. 8 వేల కోట్లకే పరిమితముచేయ నిర్ణయించారు. ఈ ప్రణాళికలో చేర్చబడే కొన్నిపథకాలతొలి సంవత్సరపు వ్యయాలను ఇందులోచేర్చి అవి నాలుగవ ప్రణాళికా కాలములో పూర్తిచేయబడేలా చూడబడుతున్నవి. ఇందువల్ల ప్లానింగ్ కమిషన్ ప్రణాళికా ప్రమాణాన్ని పెరుగనివ్వకుండా చేయగలుగుతున్నది.

...——

దక్షిణాఫ్రికాతో కైరో తెగదెంపులు

కైరో, మే 30

ఐక్యఅరబ్ రిపబ్లిక్ దక్షిణాఫ్రికాతో దౌత్య సంబంధాల తెగదెంపులు చేసుకున్నట్టు నేడు అధికారికంగా ప్రకటింప బడినది.

దక్షిణాఫ్రికా రేపు రిపబ్లిక్‌కాబోతున్నది. దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరించే జాతివిద్వేష విధానానికి నిరసనగా కైరోప్రభుత్వందౌత్యసంబంధాల తెగత్రెంపులు చేసుకుంటున్నది.

కాంగ్రెసు అధ్యక్షుని వెంట ఆంధ్రమంత్రులు

రాష్ట్ర పరర్యటనలో ఉండవలసిన దిగా పి. సి. సి. అధ్యక్షుని ఆదేశం

హైదరాబాద్, మే 30

జూన్ 4 నుండి 20 వరకు ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి పర్యటించనున్న సందర్భంగా వారి వెంట వెళ్ళవలసినదని పబ్లిక్ వర్క్సుమంత్రి అల్లూరి సత్యనారాయణరాజును ఆర్థిక మంత్రి కాసు బ్రహ్మానందరెడ్డిని ఎ. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజు కోరారు. ఈ పర్యటనలో కాంగ్రెసు అధ్యక్షుని వెంట ఎ. పి. సి. సి. ప్రధాన కార్యదర్శులలో ఒకరు ఉండగలరు. తమ ఆరోగ్యం బాగులేనందున డాక్టర్ సలహాపై శ్రీ పళ్ళంరాజు సంజీవరెడ్డి పర్యటనలో వారివెంట ఉండటంలేదు.

కాంగ్రెసు అధ్యక్షులు తొలుత కడపప్రవేశిస్తారు. అక్కడినుండి జూన్ 7న గుంటూరుకు రాగలరు. కృష్ణా జిల్లాలో జూన్ 8న శ్రీకాకుళంలో జూన్ 12 న పర్యటించి జూన్ 20న భోనగిరిలో ప్రదేశ్ రాజకీయ మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు. జూన్ 21న హైదరాబాదు నుండి ఢిల్లీకి విమానంలో వెళ్ళగలరు.

——

టికెటు లేని ప్రయాణీకునిచే హత్య

రైలుస్టేషన్‌లో మరో ప్రయాణీకునిపై దుర్నయం

సికింద్రాబాదు, మే 30

కాచిగూడా-మన్మాడు రైలులో గల రైలు అసిస్టేషన్‌లో ఒక టికెట్ లేని ప్రయాణీకుడు మరో ప్రయాణికుని కత్తిపోట్లకు గురిచేసిన సంఘటన వార్త యీమధ్యాహ్నం యిక్కడకు అందింది. గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో మరణించాడు.

551 డౌన్ కాచిగూడా-మన్మాడ్ ఎక్స్‌ప్రెస్ రైలు స్టేషన్ చేరగనే అందులో ప్రయాణం చేస్తున్న ఒక టికెట్‌లేని ప్రయాణికుడు రైలు నుండి జాల్నాకు ప్రయాణం చేయడానికి రైలు ఎక్కిన డబ్ల్యు. ఎల్. ఆనంద్ అను నాతనిని కత్తితో పొడిచాడు ఆతనిని పోలీసులు అరెస్టు చేశారు ఆనంద్‌కు ప్రథమ చికిత్సఅరిపి ఆసుపత్రిలో చేర్చారుగాని తరువాత ఆతడు చనిపోయాడు. (ప్ర. వి)

——...

నేషనల్ షిప్పింగ్ బోర్డు

జి. ఎల్. మెహతా అధ్యక్షతన పునర్ నిర్మాణం

సూరత్, మే 30

భారత ప్రభుత్వం నేషనల్ షిప్పింగ్ బోర్డును పునర్ నిర్మించినది. దీనికి జి.ఎల్. మెహతా రెండు సంవత్సరాల కాలపరిమితికై ఛైర్‌మన్‌గా నియమింపబడినాడు.

ఈబోర్డులో22గురుసభ్యులు ఉంటారు, వీరిలో8గురు ఎం.పిలు, ఐదుగురు కేంద్రప్రభుత్వ ప్రతినిధులు, నలుగురు నౌకా యజమానుల ప్రతినిధులు. నలుగురు నౌకానివారల ప్రతినిధులు ఉంటారు.

స్టేట్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్

హైదరాబాద్, మే 30

జులై 1 వ తేదీన స్టేట్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ప్రారంభ సమావేశం జరుగుతుంది.

జాయింట్ స్టాఫ్ కౌన్సిళ్ళ నిర్మాణాన్ని ప్రభుత్వోద్యోగులు ఆహ్వానించారని కౌన్సిల్ విధులలోనిర్బంధ మధ్యవర్తిత్వ పరిష్కారాన్ని గూడా చేర్చాలని ఇవి శాఖ జిల్లా లేక కార్యాలయ స్థాయిలో ఏర్పరచబడరాదనిగూడా సూచింపబడినదని కార్మిక సంఘ ప్రతినిధి ఒకరు నేడుఢిల్లీలో పేర్కొన్నారు.

—

షెడ్యూల్డు తెగలు వెనుకబడిన తరగతులు

వారికోటా ఉద్యోగాలు ఖాళీగా ఉంచాలనే నిర్ణయం సరికాదని విమర్శ

హైదరాబాద్, మే 30

ప్రభుత్వ ఉద్యోగాలలో షెడ్యూల్డుతెగలు రక్షణాలు గల అభ్యర్థులకయి ప్రత్యేకించిన కోటాలో ఆయా తెగల అభ్యర్థులు లభించనిచో మూడేండ్లవరకు ఉద్యోగాల ఖాళీగా ఉంచాలని ఈ మధ్య రాష్ట్రప్రభుత్వం చేసిన ఉత్తర్వు వల్ల పరిపాలనా సామర్థ్యం దెబ్బతినగలదని ఊహింపరాని పరిణామాలు ఏర్పడగలవని మాజీమంత్రి పి. తిమ్మారెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

——

భోపాల్ భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ

ఇండోర్, మే 30

భోపాల్ సమీపంలోగల భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీ పనివారలు అందులో శిక్షణ పొందుతున్న వారు సమ్మెచేయ రాదంటూ లేబర్ కోర్టు జడ్జి ఇంజక్షన్ ఆర్డరుఇచ్చారు.

సహకార వ్యవసాయంలో నిర్బంధం ఉండదు

జాతీయ సహకార వ్యవసాయ సలహా మండలి సమావేశంలో శ్రీ ఎస్. కె. డే. ప్రసంగం

న్యూఢిల్లీ, మే 30

కేంద్రసమాజ వికాస, సహకార మంత్రి శ్రీ ఎస్. కె. డే ఇక్కడ జాతీయసహకార వ్యవసాయ సలహా మండలి ద్వితీయ సమావేశంలో ప్రసంగిస్తూ, సహకార వ్యవసాయ సంఘాలలో బలవంతంగా ఏవరినీ చేర్చడం జరగదనీ, వాగపూర్ తీర్మానంలో నిర్దేశించిన విధానంలోంచి మెల్లగా తప్పించుకుందామనే ప్రసక్తి లేనేలేదనీ ఉద్ఘాటించారు. సహకార వ్యవసాయ పథకాన్ని మెల్లగా వెనక్కు నెడుతున్నారని కొందరు ప్రతీపవర్గాలు ధనికవర్గాలు చేస్తున్న ప్రచారం నిరాధారంఅసత్యంఅనియనస్పష్టంచేశారు.

ధనికుల్ని రూపుమాపడం సహకార వ్యవసాయం లక్ష్యం కానేకాదనీ, సోషలిస్టు వ్యవస్థలో సంపన్నులు కూడా ఉండకతప్పదనీ, అయితే కలవారికి లేనివారికి నధ్య వ్యాత్యాసతమ్యం ఎక్కువగా మాత్రం ఉండరాదనీ, చెప్పారు. అందరికీ సమానావకాశాలు కల్పించడం, ధనికులకు దరిద్రులకు మధ్య ఉండే వ్యత్యాసాన్ని తగ్గించడం ఇదే ప్రభుత్వవిధానం అని మంత్రి వివరించారు.

సభ్యులు వ్యాయంగా డబ్బు పంపాలిన సభ్యుల విరాళాల కోసం సహకారముగా ప్రజలలో దేశమంతటా కృషిచేయడ జరుగుతున్నదని కనుపించుతోంది.

పత్రికలవారిని కట్టడి చేయడం కోసం చందాల సేకరణకు ప్రజలమధ్య ఆస్తి అప్పుల పంపకం

జులై 1 న ఉభయ ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశం

హైదరాబాద్, మే 30

సంకీర్ణ మద్రాస్ రాష్ట్ర ఆస్తి అప్పుల విభజనకు సంబంధించి మిగిలిఉన్న కొన్ని అంశాలను చర్చించేందుకు ఆంధ్ర-మద్రాస్ రాష్ట్రాలఅధికారులు జులై 1 వ తేదీన సంప్రదింపులు జరుపగలరు.

ఈమిగిలిఉన్న అంశాలు స్వల్పమైనవి కావున వీటి పరిష్కారం సులభంగానే జరుగగలదని ఉభయ రాష్ట్రాల అధికారులసమావేశానికి కేంద్ర హోంమంత్రాంగ ప్రతినిధి ఒకరు హాజరుకాగలరని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

పన్న రైతాంగంలోని ఈ వర్గం సహకారాన్ని సంపాదించడం అవసరమనీ, అప్పుడు ఈ కార్యక్రమం విస్తరించగలదనీ, ఆయన చెప్పారు. సహకార వ్యవసాయం వ్యవసాయ-పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడుతుందనీ, గ్రామీణ సమాజంలోని వెనుకబడినవర్గాల ఆర్థికసహాయానికి అది సాధనం అవడమే కాకుండా, ఆర్థిక వికేంద్రీకరణకు కూడా సహాయభూతం అవుతుందనీ, మంత్రి వివరించారు. రాష్ట్రసహకార వ్యవసాయమండలుల నిర్మాణంలో సాధించిన ప్రగతి, 1961-62 లో సహకార వ్యవసాయ కార్యక్రమం, సహకార వ్యవసాయ సంఘాలకు ప్రభుత్వ బంజరుభూములు మిగులు భూముల కేటాయింపు, మొదలైన విషయాలను సమావేశంలో చర్చించారు.

——

నేడే ప్యారిసుకు కెన్నడీ రాక

ప్యారిస్, మే 30

యువైస్ పెడ్ నలకొల్పు సంకల్పం

కెన్నెడీ నలకొల్పు సంకల్పం

ప్రపంచ శాంతి కోసం సహకారముగా ప్రపంచంలో దేశమంతటా కృషిచేయడ జరుగుతున్నదని కనుపించుతోంది.

పత్రికలవారిని కట్టడి చేయడం కోసం చందాల సేకరణకు

ప్రజలమధ్య ఆస్తి అప్పుల పంపకం

జులై 1 న ఉభయ ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశం

హైదరాబాద్, మే 30

సంకీర్ణ మద్రాస్ రాష్ట్ర ఆస్తి అప్పుల విభజనకు సంబంధించి మిగిలిఉన్న కొన్ని అంశాలను చర్చించేందుకు ఆంధ్ర-మద్రాస్ రాష్ట్రాలఅధికారులు జులై 1 వ తేదీన సంప్రదింపులు జరుపగలరు.

ఈమిగిలిఉన్న అంశాలు స్వల్పమైనవి కావున వీటి పరిష్కారం సులభంగానే జరుగగలదని ఉభయ రాష్ట్రాల అధికారులసమావేశానికి కేంద్ర హోంమంత్రాంగ ప్రతినిధి ఒకరు హాజరుకాగలరని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

——

అస్సాంకు కేంద్ర హోంమంత్రి ప్రయాణం

కలకత్తా, మే 30

నేటి మధ్యాహ్నం ఐ.ఎ.సి. విమానంలో కేంద్రహోం మంత్రి లాల్ బహద్దుర్ శాస్త్రి ఐదురోజుల పాటు అస్సాం పర్యటనకై వెళ్లారు.కలకత్తాలో శ్రీశాస్త్రి బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి రాయ్‌తో అస్సాం రాష్ట్ర భాషా వివాదాన్ని గూర్చి చర్చించారు.

——

ఉత్తర చైనాలో కాటక పరిస్థితులు

పెకింగ్, మే 30

ఉత్తర చైనాలోని లియావోనింగ్ రాష్ట్రంలో కాటక పరిస్థితులు ఏర్పడటంవల్ల పట్టణాలలోని పాఠశాలలు పరిశ్రమలు ప్రభుత్వ కార్యాలయాలనుండి 45 వేల మంది రైతులకు తోడ్పడటానికి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లారు. ఈ రాష్ట్రంలో 4 వేల చదరపు మైళ్ళ ప్రాంతంలో కాటక పరిస్థితులు ఏర్పడినవట.

——

ఆహార, వ్యవసాయ కార్మిక శాఖా మంత్రి శ్రీ కూకల రామచంద్రారెడ్డి జూన్ 4 వ తేదీ ఉదయం 6.30 గంటలకు బయలుదేరి హైదరాబాదు జిల్లా వికారాబాదు వెళ్లి ఆ మధ్యాహ్నం సాయంత్రం 4-30 గంటలకు రాజధానికి చేరుతుంటారు.

మళ్లీ లావోస్ సమావేశం

వాయిదా

జెనీవా, మే 30

భారత కాలమానంప్రకారం గత రాత్రి 8-3 లకు తిరిగి ప్రారంభం కావలసిఉన్న జెనీవా అంతర్జాతీయ సమావేశం మళ్ళీ వాయిదాపడింది. నాల్గుదినాలుగా జెనీవాసమావేశం జరగడంలేదని పాఠకులకు తెలిసిన విషయమే.

జెనీవాసమావేశం తిరిగి ఎప్పుడు ప్రారంభమయ్యేదీ తరువాత ప్రకటింప బడుతుందనీ సాధ్యమైనంత త్వరలోనే యీసమావేశం తిరిగి మొదలవుతుందనీ సహాధ్యక్ష రాజ్యాల ప్రతినిధి వర్గాలు ప్రకటించాయి.

బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్ల్ ఆఫ్ హోం జూన్ 18నుండి 16వరకు అమెరికా విదేశాంగమంత్రిడీన్‌రస్క్‌తోను ఐక్యరాజ్యసమితి ఉన్నతకార్యదర్శి దాగ్‌హామర్ షెల్డుతోను చర్చలకై అమెరికా వెళ్ళనున్నట్లు లండన్‌లో ప్రకటింపబడింది.

నామోన్ చర్చల్లో అంగీకారం

లావోస్ విప్లవకారుల అధీనంలో ఉన్న ప్రాంతంలోని నామోన్‌లో దక్షిణ పక్ష ప్రభుత్వ ప్రతినిధివర్గం, పాథెట్‌లావో, తటస్థవాద మాజీ ప్రధాని ప్రతినిధివర్గాలమధ్య సాగుతున్న చర్చల్లో లావోస్ మిశ్రమ ప్రభుత్వ స్థాపనకుగాను ఒక అంగీకారం కుదిరినట్లు నిన్న ప్రకటింపబడింది

యుద్ధవిరమణ సమస్యపై సైనిక ప్రతినిధులమధ్య చర్చలు జరగడానికి కూడా ఒక అజెండా ఆమోదింపబడిందట.

బుధవారంనాడు తిరిగి యీ నామోన్ చర్చలుప్రారంభమౌతాయి. రాజకీయ అజెండాలోని అంశాలుఇవి:

(1) కొత్త ప్రభుత్వపు తాత్కాలికపుచేర్పాటు పద్ధతి. (2) నియామకానికి విధానం. (3) ఎవరెవరితో ఎలా ఏర్పాటు కావాలి. (4) దాని కార్యరంగం. (5) దానివిధానం.

చివరి రెండంశాలపై మొదట చర్చలు జరగాలన్న పాథెట్‌లావో ప్రతిపాదన ఆమోదింపబడింది.

సైనిక వ్యవహారాల అజెండా అంశాలు ఇవి:

(1) యుద్ధవిరమణ చర్చలు. (2) త్రైయిపాక్షికపరిశీలక సంఘనియామకం. (3) అంతర్జాతీయ కంట్రోలు కమిషన్‌కు చెందినఅంశాలు. (4) కమిషన్‌కు సంయుక్త కమిటీకి మధ్య లయొజన్ విషయాలు.

తూర్పు పాకిస్తాన్‌కు తుఫాను ఉప్పెన

ఢక్కా, మే 30

గంటకు 80 మైళ్ళవేగంతో తుఫాను 8 అడుగుల ఎత్తు అలలతో ఉప్పెన నేటి ఉదయం చిటకాంగ్ కోస్తా ప్రాంతాల ముంచెత్తివేసింది. దీనివల్ల వైర్‌లెస్ మరియు నదీరవాణా సర్వీసులలో ఆటంకం కలిగింది.

ఈ తుఫాను ఉప్పెన కాక్స్‌బజారుకు పశ్చిమాన 61 మైళ్లదూరంలో కేంద్రీకృతమై ఉన్నది. కుతుబ్‌దియా దీనికిగూడా దీనిదెబ్బ తగులుతున్నది. సోనేద్వీప్, హాటియా, రామ్‌గటి జిల్లాలు నవఖాళీ జిల్లా కోస్తాకు తుఫానుదెబ్బ తగులుతున్నది.

విషాన్నంవల్ల 9 మంది మృతి

క్విలాన్, మే 30

ఆహారం విషమయం కావడం వల్ల ఒక పురుషుడు,8మంది పిల్లలుమృత్యువాత పడినారు వీరిలో అయిదుగురు ఆస్పత్రిలో చేర్చబడిన తర్వాత చనిపోయారు. మొత్తం ఆస్పత్రిలో ఈ సంవత్సరంగా చేర్చబడిన వారి సంఖ్య 21. నలుగురు ఆస్పత్రిలో చేర్చబడక ముందే దారిలో చనిపోయారు.

రేవు కార్మికుల జీతాల స్కేళ్లు

జీజిభాయి సంఘం ఏకగ్రీవ నివేదిక

న్యూఢిల్లీ, మే 30

పెద్ద రేవులలోని ఉద్యోగుల జీతాల స్కేళ్ళు ఒకే రకంగా వుండాలని వివిధ కార్మిక సంస్థలు కోరినందున మూడవ తరగతి, నాల్గవ తరగతి ఉద్యోగుల జీతాలు, అలవెన్సులను గురించి విచారణ జరపడానికి 1958 నవంబరులో భారత ప్రభుత్వం శ్రీ పి. సి. చౌదరి ఐసిఎస్.ను ప్రత్యేకోద్యోగిగా నియమించారని కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు:-ఆప్రకటనలో ఇంకా ఇలా వుంది:-

బొంబాయి, కలకత్తా, మద్రాసు, కొచ్చిన్, కాండ్ల, విశాఖపట్టణాల వంటి పెద్ద రేవులలోని మూడవ తరగతి, నాల్గవ తరగతి ఉద్యోగాలనన్నింటినీ వర్గీకరించేపనిని 1958 లో భారతప్రభుత్వం నెలకొల్పిన ప్రత్యేక సంఘం కొనసాగించింది ఆ సంఘానికి శ్రీ ఎఫ్. జీజిభాయ్ అధ్యక్షులు ఇతర సభ్యులు:- శ్రీ సి ఆర్. రెడ్డి, రేవు నిర్వహణ అధికారి, విశాఖపట్టణము, శ్రీ కె. ఎం. పలేకర్, రైల్వేలకు చెందిన సిబ్బంది వ్యవహారాల నిపుణుడు, శ్రీ జి. హెచ్. కౌర్, శ్రీ ముఖన్ ఛటర్జీ, శ్రీ కాళీముఖర్జీ, పెద్ద రేవులకు చెందిన అర్హులు ప్రతినిధులు ఆ సంఘం 9200 రకాల రేవు కార్మికులను పరిశీలించి ఒక సమగ్రనివేదికను రూపొందించి నిన్న సంతకాలు చేసి సమర్పించారు.

ఈ సంఘం సిఫార్సు 1957 అక్టోబరు 1వ తేదీనుంచి అమలులోకి రాగలవు. ఈ నివేదిక అందగానే రేవు అధికారులు ఉద్యోగుల స్కేలుకు సరైన వేతన నిర్ణాయక సంఘం సిఫార్సు చేసిన స్కేలులో పెడతారు. ఆ స్కేలు 19159 జూలై 1వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది.

——...

అన్నపూర్ణ శిఖరం

విజేతలకు రక్షణ మంత్రి అభినందనలు

న్యూఢిల్లీ, మే 30

అన్నపూర్ణ శిఖరారోహకుల జట్టు నాయకుడు లెఫ్టినెంటు యం. ఎన్. కోహ్లీకి తదితర సభ్యులకూ కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె కృష్ణ మీనన్ నేటి సాయంత్రము ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో వ్యక్తిగతంగా అభినందనలు తెలియజేశారు. ఉప రక్షణ మంత్రి సర్దార్ సుర్జిత్‌సింగ్ మజీథియా, వైమానికదళ ప్రధాని ఎ ఎం. ఇంజనీర్, నౌకాదళ ఉప ప్రధాని రియర్ అడ్మిరల్ ఎ కె ఛటర్జీ, భారతీయ సర్వశాఖోన్నత సహాయక సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎన్. భేరా ఆ సభకు హాజరైనారు. పడుగురు సభ్యులు గల యీ జట్టు అన్నపూర్ణ శిఖర సమూహములోని మూడవ శిఖరాన్ని అధిరోహించి మే 28 వ తేదీన ఖట్మాండూ నుంచి ఇక్కడికి తిరిగి వచ్చారు. మే 30 వ తేదీన వారు ప్రధాన మంత్రిని కలుసుకుంటారు.

తాండూర్‌లో సబ్బు ఉత్పత్తి సహకార సంఘం

తాండూర్, మే 30

మొన్న ఇచట ముదిరాజ్ సబ్బు ఉత్పత్తి సహకార సంఘానికి హైద్రాబాదు జిల్లా పరిషత్ అధ్యక్షులు డా॥ ఎం. ఎస్. లక్ష్మీనర్సయ్య ఎం. ఎల్. ఏ ప్రారంభోత్సవం జరిపారు. ఈ సంఘానికి తాండూర్ సమితి అధ్యక్షులు శ్రీ ఎం. మానిక్ రావు అధ్యక్షులుగా నుంటారు.

పరిశ్రమల శాఖ యిచ్చిన రు. 16 వేల ఋణం పెట్టుబడితోను, 16 గురు సభ్యులతోను ప్రారంభింపబడిన యీ సంఘం ఉత్పత్తి చేయు సబ్బుకు "కిసాన్" అనే పేరు పెట్టినట్లు శ్రీ మానిక్ రావు వెల్లడించారు.

గ్రామాల్లో సహకార సంఘాల ఆవశ్యకతయుందని డా॥ లక్ష్మీ నర్సయ్య చెప్పారు. గృహపరిశ్రమల వారంభించుటలోని ముఖ్యోద్దేశము ప్రజలు విలువ వృత్తుల్లో అరితేరి కొద్ది కాలం తర్వాత తమ శక్తిపై తామే ఆధారపడునట్లు చేయుటని. యీ విషయంలో జిల్లా పరిషత్తులకు అధిక మొత్తాల కేటాయింపు జరిగిందని, ప్రజలు సహకార సంఘాలను స్థాపించుకొని యీ మొత్తాలను వినియోగించుకోవాలని డాక్టరు చెప్పారు.

సంఘముత్పత్తి చేసిన మొదటి సబ్బు డా॥ లక్ష్మీనర్సయ్యచే మున్సిపల్ అధ్యక్షులు శ్రీ పర్వతప్పలోర్వార్‌కు విక్రయించబడింది.

ఖంజరుభూముల సాగు

రష్యా అనుభవం ఉపయోగకరమని శ్రీ పాటిల్ ప్రకటన

మాస్కో, మే 31

వాసోవియట్ దేశ పర్యటన ఎంతో సంతోషదాయకమైంది. నేనిక్కడ చూసిన అనేక విషయాలు భారత దేశానికి అనర్థదాయకమైనవి, ఉపయోగకరమైనవి అని భారత ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ టాస్ విలేఖరితో అన్నారు.

బంజరును సాగుచేయడంలో జోవి[illegible] భూమి అనేక లక్షల ఎకరాలు ఇందాక్షి. సాగుచేసుకోవచ్చునని [illegible]

[illegible] నిర్మాత పద్మశ్రీ చార్ రాయ్ కూడా వచ్చునిర్మాణత్వం [illegible]

ప్రకటన

నా క్లయింట్ శ్రీ జి. సత్యనారాయణగారు చందన్ వాడిలో నెం. 14-2-158/1 మరియు 14-2-154 వైశాల్యం సుమారు 802 చ. గజముల 6 అడుగుల స్థలమును గోపామహల్ మాలకుంటలో జీరా నాగబాబా సమీపమున నివసించుచున్న లక్ష్మణ్ దాస్ యొక్క శ్రీ మహంత్ హీరాదాస్ చేలానుండి కొనుటకు నిశ్చయించుకొని అడ్వాన్సు పైకం చెల్లించియున్నారు. కావున పై ఆస్తికి ఎవరికయిన ఏ విధమైన హక్కు అభ్యంతరము, ఆక్షేపణ మున్నగునవి వున్నయెడల అట్టివారు తమ హక్కుల రుజువు పరచు పత్రములతో నేటినుండి వారము రోజులలోపున దిగువ నుదాహరించిన నా అడ్రసుకువచ్చి నాతో సంప్రదించగలరు. లేనియెడల గడువు పూర్తయిన వెంటనే అమ్మకపు రిజిస్ట్రీ పూర్తి చేయించుకోబడును తదుపరి ఎట్టి ఆక్షేపణలు చెల్లవు.

ఇట్లు
గులాం దస్తగిర్ ఫజిల్
అడ్వొకేట్, గోపామహల్
కర్టేమండి హైద్రాబాద్ (ఆం.ప్ర)

ప్రకటన

ఇందు మూలమున అందరికి తెలియజేయునది, జనగామ తాలూకా రేబర్తి గ్రామంలోనంబరాజు మోహనాబాయ్ [illegible] కీ॥ శే॥ మాధవరావు గారి స్థలము 240 చ. గజము వైశాల్యముగలది నెం. 4-20 ఎ. దానిని 11-6-1959 ననే కొనుటకు భాయపరచుకొని అగ్రిమెంటు వ్రాయించుకొని యున్నాము. కావున పై ఆస్తికి ఎవరికయిన ఏ విధమైన హక్కు అభ్యంతరము వున్నయెడల నేటి నుండి వారము రోజులలోపున దిగువ అడ్రసువారికి తెలుపగలరు. గడువు పూర్తయిన వెంటనే రిజిస్ట్రీ చేయించుకోగలము. తదుపరి ఎట్టి అభ్యంతరములు చెల్లనేరవు.

ఇట్లు
గోలి లక్ష్మీనారాయణ
వ॥ నర్సయ్య సా॥ రేబర్తి.

ప్లవ సం॥ అధిక జ్యైష్ఠ బ॥ పాడ్యమి
ఉ. 7-35 ఉదయ విదియ
తె. 4-49 జ్యేష్ఠ ఉ. 10-47
సా.వ. 6-7 మొ॥ 7-35 వరకు
(శాలివాహన శకము: 10-3-1883)
31-5-1961 బుధవారము

"నృపనీవు మదీయంబగు
జపముఫలం బడిగి తేను
సమ్మతి నీఁగా విపరీత
ఫణితు లాడిన శపి
యింతుఁ జుమీ యెఱుంగఁ జాటితి
నీకున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

31 మే 1961
బుధ వారము

దేశములో విచ్ఛిన్నకరశక్తులు

దుర్గాపూరులో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సంఘ సమావేశాలు ముగిసినవి. ఈ సమావేశాలలో చేసిన తీర్మానాలు, జరిగిన ప్రసంగాలు పత్రికలలో ప్రకటితమైనవి. అస్సాములో చెలరేగిన కల్లోలము తరువాత జరిగిన యీ అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలు విషాదపూరితమైన వాతావరణమున జరిగినవి. భాషా విద్వేషాలు జాతీయ సమైక్యతను విచ్ఛిన్నముచేయగల ప్రమాదం మనకు స్పష్టముగా కనుపించుచున్నది. భాషా దురభిమానాలకు యితర దురభిమానాలకు దేశానికి తక్కువ అరిష్టదాయకమైనదికాదని యీ మధ్యన జరిగిన సంఘటనలు నిరూపించుచున్నవి. ఏ రాష్ట్రము గూడ సమగ్రముగా యేకభాషా రాష్ట్రము కాజాలదు. ప్రతి రాష్ట్రములోను యితర భాషల మాట్లాడువారు అనివార్యముగా నుండగలరు. భిన్న భాషల మాట్లాడు ప్రజలు పరస్పర సుహృద్భావముతో మెలగవలసి యుండును. అధిక సంఖ్యాకులు అల్పసంఖ్యాకుల భాషల పట్ల ఔదార్యముతో వ్యవహరించవలసి యుండును; అల్పసంఖ్యాకులు అధిక సంఖ్యాకులతో కలసిమెలసి, మొత్తము రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో నుంచుకొని పురోగమించవలసి యుండును. ఈనాడు దేశములో యిందుకు అనుగుణమైన వాతావరణమును సృజించవలసి యుండును.

భాషా దురభిమానము ఒక వైపున తలయెత్తి, విజృంభించి. అనేక అరిష్టములకు కారణభూతమగు చుండగా, మరొక వైపున మత దురభిమానము చెలరేగి, దేశమును విచ్ఛిన్నము చేయగలశక్తులను ప్రోత్సహించుచున్నది. రాజధానీ నగరమైన ఢిల్లీలోనే జనసంఘము యొక్క పలుకుబడి కనుపించుచున్నది. కేరళ నుండి హిమాలయముల వరకు మరొక పర్యాయము ముస్లింలీగ్ విజృంభించి. రాజకీయ రంగములో విచ్ఛిన్నకర శక్తిగా రూపొందుటకు ప్రయత్నించుచున్నది. అభివృద్ధి నిరోధక రాజకీయ పక్షాలు, కొన్ని స్థాపితమై యీ మతదురభిమాన పూరితమైన శక్తులతో అపవిత్రమైన ఒడంబడికలు గావించుకొని విజృంభించుటకు ప్రయత్నించుచున్నవి. దేశానికిస్వాతంత్ర్యము వచ్చిన తరువాత మత దురభిమాన పూరితమైనశక్తులు కొంత కాలము అణగియుండిన మాట వాస్తవమే కాని యిటీవల యీ శక్తులు మరొక పర్యాయము దేశములో కల్లోలమును వ్యాపింపజేయుటకు ప్రయత్నించుచున్నవి. ఈ ప్రయత్నమును సకాలములో గుర్తించి, యీ శక్తులను నిగ్రహించుట కొరకు కాంగ్రెస్ తగు చర్యలను దీసికొనవలసి యుండును. ఈ విషయములో యెటువంటి అప్రమత్తతకు అవకాశము లేదు. ఇప్పటికే కొంత అశ్రద్ధ జరిగినది. దేశసమైక్యతను కాపాడుటకు యెటువంటి త్యాగాలకైనను సంసిద్ధముగానుండి సమస్త ప్రయత్నములనుగావించవలసియుండును. కొంతకాలము క్రింద శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షతన నియమించిన సంఘము కొన్ని సూచనలు గావించినది. ఈ సూచనలు దుర్గాపూర్ సభలలో శ్రీ యు.ఎన్. ఢేబర్‌గారు ప్రవేశపెట్టగా ఆమోదించబడినవి. డాక్టర్ బి.సి. రాయ్‌వంటి నాయకుడు యీ సభలలో మాట్లాడుచు గడచిన పది సంవత్సరాలలో భారత సమైక్యత కొరకు కాంగ్రెస్ యేమిచేసినదని ప్రశ్నించినారు. ఈ ప్రశ్న సముచితమైనది. గతజల సేతుబంధనమువలె విచారించి ప్రయోజనము లేదు. కాంగ్రెస్ తక్షణమే దేశములో సంక్షోభము వ్యాపింపజేయుటకు ప్రయత్నించుచున్న మత దురభిమాన పూరితమైన, అభివృద్ధి నిరోధకమైన దురుపశక్తులను నిగ్రహించు పా॥ 6-00 స్థానిక వార్తలను చేయ 6-05 ప్రాంతీయ వార్తలను చేయ మరాటీ [illegible] 7-15 [illegible] దేశములో కమ్యూనిస్టు పార్టీ చర్యలు గూడ ఆందోళనకు కారణభూతమగుచున్నవి. ప్రత్యక్షముగా చైనా దురాక్రమణ కనుపడుచున్నప్పటికిని, కమ్యూనిస్టు నాయకులు దీనిని గుర్తించక పోవుట మిక్కిలి సంతాపకరమైన సంగతి. భారత దేశీయ సమైక్యతకు వామపక్షాలవారు ప్రత్యేక ప్రాధాన్యత యిచ్చుట లేదనియు, అందులో ముఖ్యముగా కమ్యూనిస్టులు విచ్ఛిన్నకర విధానాలను అవలంబించుచున్నారనియు, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ దుర్గాపూర్ సభలయందు గావించిన ఉపన్యాసాలలో స్పష్టీకరించియున్నారు. శ్రీ నెహ్రూ ప్రసంగములోని "... ఈవక్షాల వారు పెద్దయెత్తున హింసాత్మక చర్యలను అవలంబించవలెనని ప్రజలను రెచ్చగొట్టుచున్నారు. ... గతములో వీరు కొన్ని నినాదాలు లేవదీసినారు. ఆ నినాదాలనే యీనాడు గూడ వీరు పదే పదే ఉచ్చరించుచున్నారు. వీరిది అపరిపక్వమైన ఆలోచనా సరళి. వీరి ధోరణి దేశానికి ప్రమాదకరమైనది" అని చెప్పినమాటలు ప్రతి భారతీయుడు గమనించదగియున్నవి. దేశఐక్యతదృష్ట్యా యీ విచ్ఛిన్నకర శక్తులను నిగ్రహించవలసి యుండును. ఇందుకు సంపూర్ణముగాసహకరించవలసిన బాధ్యత ప్రతి భారతీయునిమీద నున్నది.

గద్వాల బేసిక్ శిక్షణాలయము

గద్వాల, మే 30

గద్వాల బేసిక్ ట్రైనింగ్ స్కూల్ యొక్క రెండవ సంవత్సరపుకోర్సులు జూన్ 1వ తేదీనుండియే ప్రారంభింపబడుతున్నాయి. ఈ శిక్షణాలయపు విద్యార్థులందరు 1వ తేదీన హాజరు కావలసినట్లు తెలియజేయబడుతున్నది.

ఆమనగల్లు, వెల్దండలలో విద్యుచ్ఛక్తి

ఆర్థికమంత్రిచే ప్రారంభోత్సవాలు: ఆమనగల్లులో ప్రాథమికవైద్య కేంద్రానికి శంకుస్థాపన

మహబూబ్‌నగర్, మే 30

ప్రతిగ్రామానికి వైద్య సౌకర్యాలవసరమని, బ్లాక్ ప్రధాన కేంద్రంలో ఒక ప్రాథమిక వైద్యకేంద్రమున్న గ్రామప్రజలందరికి సహాయకారిగా నుంటుందని, గ్రామాల్లో నివసిస్తున్న 75శాతం ప్రజలకు ఆరోగ్యవసదుపాయాలు కలిగించుట ప్రభుత్వ విధియని భారతదేశము గ్రామీణదేశం కనుక గ్రామప్రజలకు ఎంతవరకు సంరక్షణ కల్పింపబడదో అంతవరకు మనది ప్రజాస్వామిక దేశమనుటలో అర్థముండదని మే 24న ఆమనగల్లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రమునకు శంకుస్థాపన చేస్తూ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అభిప్రాయపడ్డారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ వికేంద్రీకరణను వివరిస్తూ పంచాయత్‌రాజ్ ప్రారంభంతో హైద్రాబాద్‌లో వసించు కొందరి చేతులలోని అధికారము గ్రామాల సర్పంచులకు పునఃపంపకం జరుగుచున్నదని, గ్రామాలలోని స్వల్పవిషయాలకు యిక హైద్రాబాదుకు పోవాల్సిన అవసరంలేదని పంచాయత్‌లు గ్రామాభివృద్ధిని దృష్టిలో నుంచుకోవాలని చెప్పారు

"ప్రభుత్వం హెచ్చుసంఖ్యలో ప్రాథమికవైద్య కేంద్రాల నారంభించదలచినా తగినంతమంది వైద్యులు లేరు" అని రెడ్డిగారు తెలిపారు.

విద్యుచ్ఛక్తి ప్రారంభోత్సవం జరుపుతూ శక్తిని అధికారోత్పత్తికి గ్రామాలను పారిశ్రామికంచేయుటకు వినియోగించుకోవాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి కోరారు.

"మనం ప్రస్తుతం విదేశాలనుండి పెద్దమొత్తాలను ఋణముగా పొందుచున్నాము. మనము మనకాళ్ళపై నిలబడుట నేర్చుకోవాలి. నెహ్రూగారి నాయకత్వాన దేశము తప్పక పురోగమిస్తుంది. బడ్జెట్‌లో యేమాత్రం మిగులుయున్నా విద్యుచ్ఛక్తి సౌకర్యాలకై వినియోగింపబడుచున్నది. ఇదేవంకే నాగార్జునసాగర్‌పైరు 40 కోట్లు వెచ్చింపబడినవి" అని యీ సందర్భమున ఆర్థికమంత్రి అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి యిచట ఒక వ్యాయామశాలనుకూడ ప్రారంభించారు.

సభకధ్యక్షతవహించినజిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డి మాట్లాడుచు యింతవరకు బ్లాక్‌ప్రాంతంలో 8 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యంకల్గింపబడిందన్నారు.

ఆమనగల్లు సమితి అధ్యక్షులు శ్రీ కె. వెంకటరెడ్డి ఉపన్యసిస్తూ తమ ప్రాంతం మిక్కిలి వెనకబడియున్నదని, ప్రభుత్వం యీప్రాంతవిషయమై అధికశ్రద్ధ చూపాలని కోరారు.

తర్వాత ఖమ్మం ఎం. ఎల్. ఏ శ్రీమతి లక్ష్మీకాంతమ్మ మాట్లాడుచు తృతీయప్రణాళికా కాలంలో అన్ని గ్రామాలకు విద్యుత్తుసౌకర్యం కల్గించబడుతుందని చెప్పింది.

మహబూబ్‌నగర్ జిల్లాలో రహదారి సౌకర్యాలు ప్రధానసమస్యగా నున్నట్లు శ్రీమతి శాంతాబాయి తెలిపింది.

వెల్దండలో

శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్దండలో విద్యుచ్ఛక్తిని ప్రారంభించారు. కల్వకుర్తి సమితి అధ్యక్షులు శ్రీ బి. ముత్యాలు ఆర్థికమంత్రికి స్వాగత పత్రాన్ని సమర్పిస్తూ బ్లాక్ అవసరాలను వివరించారు. సభకధ్యక్షతవహించిన శ్రీ కె రామచంద్రారెడ్డి మాట్లాడుచు వెల్దండ గ్రామంలో ఒక నూతన చైతన్యం ద్యోతక మౌచున్నదన్నారు

శ్రీ కె. సిద్దిలింగప్ప (జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు) యీసందర్భమున ఉపన్యసిస్తూ గొప్ప ప్రజాస్వామిక దేశమైన మనదేశంలో ప్రజాసేవ చేయుటకు అందరికీ అధికావకాశాలున్నాయన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరుపుతు 8గ్రామాలకు విద్యుత్ సౌకర్యాలను కల్పించేనిమిత్తం రు.18 లక్షలు వెచ్చింపబడినవని. గ్రామాలకు సంబంధించినఅన్ని విషయాలను పంచాయతులు, సమితులు సరిచూచుకోవాలని. గ్రామస్థులు శ్రమించి గ్రామాల నభివృద్ధి పరచుకోవాలని, మహబూబ్‌నగర్ లాంటి జిల్లాకు చెరువులు, బావులకై హెచ్చుగ్రాంటులు అవసరమని అన్నారు.

విద్య అభివృద్ధికి ముఖ్యమైనది బాలికలకుకూడ విద్య నేర్పించాలి అన్నారు శ్రీ బ్రహ్మానందరెడ్డి "భూమిలేనివారికి భూమి" అనునది ప్రస్తుత ప్రభుత్వ విధానమనికూడ ఆయనచెప్పారు.

పొగాకును తిరిగి ఆరబెట్టు ఫ్యాక్టరీలకు బొగ్గు

సంతృప్తికరంగా లభ్యమైన వైనం

హైద్రాబాదు, మే 30

ఆంధ్రప్రదేశ్‌లోనున్న పొగాకును తిరిగి ఆరబెట్టు ఫ్యాక్టరీలకు బొగ్గు రవాణా సంతృప్తికరంగా యుందని సికింద్రాబాదు సెంట్రల్ రైల్వే డివిజనల్ కేంద్ర కార్యాలయం నుండి వెలువడిన ప్రకటనలో వెల్లడిచేయబడింది

బొగ్గు కంట్రోలర్ మంజూరు చేసిన కోటాను ఫ్యాక్టరీలు తీసుకోనందున రైల్వేవారు కొన్ని బుక్‌చేయబడిన వ్యాగన్లనుకూడ రద్దు చేయవలసి వచ్చిందట రైల్వే శాఖపట్ల సంతృప్తిని వెల్లడిస్తూ రైల్వే కార్యక్రమం ప్రకారం అంపబడిన బొగ్గును క్రమంగా తీసికొని వినియోగించుకొనేట్లు వ్యక్తిగతంగా వినియోగదారులకు తెలియజేయబడిందని మద్రాసు పొగాకు ఎగుమతి అభివృద్ధి కౌన్సిల్ వెల్లడించింది

పికెటింగ్ ఉద్యమం తాత్కాలిక విరమణ

జూన్ 5 నుండి కొత్తదశ ప్రారంభమట

సిల్చార్, మే 30

కాచార్ జిల్లా సంగ్రామ పరిషత్ వారు నేటి నుండి జూన్ 4వ తేదీ వరకు ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్ ఉద్యమాన్ని నిలిపివేస్తూ నిర్ణయించారు.

[illegible] మంది భాషాందోళనలో [illegible] తయ ప్రారంభించబడగలదట. [illegible] 40 పుల్లల్లో కూడా పికెటింగ్ నిలిపివేయ అవుతుంది.

ఈ విరమణ సమయంలో భాషా సత్యాగ్రహులు గ్రామాల్లో పర్యటించి ఉద్యమం గురించి ప్రజలందరికి అవగాహన చేస్తారు.

పాక్ విమానాల బాంబు ప్రయోగాలకు 92 మంది మృతి

ఆఫ్గనిస్థాన్ సరిహద్దుల్లో

కరాచీ, మే 31

పాకిస్థాన్ విమానదళంచే గత వారంలో పాక్-ఆఫ్‌గన్ సరిహద్దుల్లోని బజావుర్ ప్రాంతంలో జరుపబడిన బాంబింగ్ ఫలితంగా 92 గురు చనిపోయినట్లు యీ వేళ అధికారికంగా వెల్లడించబడింది.

గత వారంలో మూడుసార్లు పాకిస్థాన్ విమానాలు బాంబులు వేశాయట.

పాకిస్థాన్ సరిహద్దు కేంద్రంవద్ద 50 మంది, మస్కానీ సంగ వారాలవద్ద మరో 31 మంది చనిపోయినట్లు శవాల్ని తోటివారు ఎక్కడికో చేర వేసినందున అసలు ఎందరు మరణించినదీ స్పష్టపడలేదని పెషావర్‌లోని డివిజనల్ కమీషనర్ తెలిపాడు.

ఎన్‌సిసి రైఫుల్సు వార్షిక శిక్షణ శిబిరం

రాజేంద్రనగరంలో వారంరోజుల పాటు నిర్వహణ

హైదరాబాదు, మే 30

తెలంగాణా ప్రాంతంలోని విద్యార్థులు అధ్యాపకుల సమిత్తం రాజేంద్రనగర్‌లో వారంరోజులుగా నిర్వహించబడుతున్న ఎన్‌సిసి రైఫుల్సు వార్షిక శిక్షణ శిబిరంలో ముఖ్యంగా గమనించదగిన అంశాలు ఏమిటంటే, పౌర జీవితంలో అధ్యాపకులుగా పనిచేసే కాడెట్లు ఈశిబిరంలో కీలక పదవులలో నియమించబడ్డారు. శిబిరంలో కట్టుదిట్టమైన పాదుపు ఉద్యమం కొనసాగించబడుతోంది. గట్టి క్రమ శిక్షణ అమలు జరుపుతున్నా విద్యార్థి సైనికులను సాంఘిక సాంస్కృతిక శిబిరం నుంచి వేరు చేయడం లేదు.

విద్యార్థి సైనికులను వారి వ్యక్తిగతమైన శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంకోసం, ఒక త్రిముఖమైన శిక్షణ కార్యక్రమం మూడు దశలలో నిర్వహించబడుతోంది. పౌర జీవితంలో కాలేజీ అధ్యాపకులుగా పనిచేసే కాడెట్లను క్యాంపులో ఎడ్జుటెంటు, క్వార్టరు మాస్టరు క్రెయింగు ఆఫీసరు, మెస్సింగు ఆఫీసరు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు వంటి కీలక పదవులలో నియమించారు. మామూలుగా ఎన్‌సిసి. క్యాంపులలో ఈపదవులను సుశిక్షితులు, అనుభవజ్ఞులు అయిన సైనికాధికారులే నిర్వహిస్తారు.

అధికారులు ప్రయోగాత్మకంగా ఒక పొదుపు ఉద్యమాన్ని కూడా ప్రారంభించారు. ఎన్.సి.సి. క్యాంపులలో మామూలుగా ఆహారానికి రోజుబత్తెం రూ.2 ఉంటుంది. కాని ఈ క్యాంపులో అది రూ1.50 కు తగ్గించారు. అయినా విద్యార్థి సైనికులకు సుష్ఠుఅయిన సుపోషకాహారానికి ఏలోపంలేకుండా ఏర్పాట్లు జరిగాయి పైగా వారికి పళ్ళు, మాంసాహారం అదనంగా సరఫరా చేస్తున్నారు.

శిబిరంలో క్రమశిక్షణ కట్టుదిట్టముగా అమలు జరుపబడుతున్నా. విద్యార్థి సైనికుల సామాజికసాంస్కృతిక కార్యకలాపాలకు వ్యాఘాతం కలుగనివ్వకుండాఅధికారులు, ఉదారదృష్టితో శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఉదాహరణకు ఈద్ పండుగలోజున సుమారు 100 మంది ముస్లిం విద్యార్థి సైనికులు స్వగృహాలకు వెళ్ళి పండుగ జరుపుకొని తిరిగివచ్చారు.

చుట్టుపక్కల చూడవలసిన ముఖ్య స్థలాలను చూసిరావడం శిబిరం కార్యకలాపాలలో ఒకభాగం. తెలంగాణా ప్రాంతపు ఆయా వివిధ కళాశాలలకు చెందిన ఈ విద్యార్థులను సాలార్ జంగ్ మ్యూజియం, చార్మినార్ వంటి వినోద యాత్రాస్థలాలకు తీసుకువెళ్ళి చూపిస్తున్నారు.

అల్జీరియావిప్లవ వైఫల్యానికి హేతువు

మాజీ జనరల్ షాల్ వివరణ

ప్యారిస్, మే 30

ఇటీవలి అల్జీరియా విప్లవానికి నాయకత్వంవహించి పట్టుబడిన మాజీ జనరల్లు మారిస్ షాల్, ఆంద్రీజెల్లర్‌ల విచారణ నిన్న సస్పెండు చేయబడింది. కోర్టులో జెల్లర్ రెండుసార్లు మూర్ఛపోయాడు.

షాల్ ఒక వాఙ్మూలమిస్తూ తమ క్రింది సైనికులు రక్తపాతంతో విప్లవం నడిపినందున అది అపజయం చెందవలసివచ్చిందన్నాడు. జాతీయరక్తపాతరహిత విప్లవాన్నే ఆశించామన్నాడు.



భింగల్ పంచాయతి సమితిని ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రారంభించినప్పటి దృశ్యము. వేదికపై జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి. ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి కూర్చున్నారు. సమితి అధ్యక్షులు శ్రీ సుదర్శన్‌రావు స్వాగత పత్రము చదువుతున్నారు.

సిబ్బంది సమ్మెల నిషేధ సమస్య

కేంద్ర ప్రభుత్వశాఖలమధ్య అభిప్రాయభేదాలు?

న్యూఢిల్లీ మే 30

ప్రభుత్వశాఖలలో సాగే సమ్మెలను నిరోధించుటకు వాటిని నిషేధించే విషయమై ప్రభుత్వ వర్గాలలో భిన్నాభిప్రాయాలున్నట్లుతోస్తున్నది.

పూర్తిగా సమ్మెలను నిషేధింపడానికి కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ తన వ్యతిరేకతను వ్యక్తంచేస్తున్నదని, మిగతా మంత్రిత్వశాఖలు సమ్మెలపై తెచ్చే నిషేధం చట్టబద్ధంగా వుండాలన్న అభిప్రాయాన్ని కలిగివున్నట్లు తెలుస్తున్నది.

సమ్మెలను పూర్తిగా నిషేధించటమంటూ జరిగితే ప్రభుత్వం నియంతృత్వ విధానాన్ని అవలంబించినట్లు కాగలదని అంతేకాక యజమాని-సిబ్బంది మధ్యవుండే సంబంధాలు దెబ్బతినిపోయే పరిస్థితి యేర్పడగలదని భావించబడుచున్నది. ప్రస్తుతం ప్రభుత్వము దేశంలో ఉదాత్తమైన పారిశ్రామిక సంబంధాలు పెంపొందింపచేయాలని తలపోస్తున్న యీ తరుణములో యీ చర్య ప్రయోజనకారి కాదని కూడా అనుకోవటం జరుగుచున్నది.

కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ కార్మిక సమస్యలను పరిశీలించి వాటిని పరిష్కరించుటకు త్రైపక్ష సంఘాలు నెలకొల్పాలన్న వుద్దేశ్యంలో ఒక చట్టాన్ని రూపొందించటానికి కృషి చేసింది. అది రావాలని ప్రభుత్వ వర్గాలలో వాదించింది కూడాను ఈ లాంటి సంఘాలంటూ దేశములో నెలకొల్పబడితే ప్రభుత్వశాఖతో తలత్రేసమ్మెలను అణచడానికి వాటిపై నిషేధచర్యలు తీసుకోవలసిన అవసరమేర్పడదు, ఏ సమయంలోనైనా ప్రభుత్వశాఖల సిబ్బందివల్ల అవాంఛనీయ పరిస్థితులు యేర్పడిన మరుక్షణంలోనే సమ్మెలను నిషేధిస్తూ వారుచేయు పనులను అక్రమచర్యలుగా ప్రకటించే అధికారం ప్రభుత్వానికి వున్నది.

ప్రభుత్వ సంస్థలలో కనపడే సమ్మెల హడావుడిని యెదుర్కొనుటకు వాటిని అణచుటకు నిషేధచట్టం తెచ్చేకన్నా దేశంలో యజమాని-ఉద్యోగి మధ్య సత్సంబంధాలు నెలకొల్పుటకు వీలుగా ఒక శాసనాన్ని తీసుకురావడానికి కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ అభిలషిస్తున్నది. దీనికై వున్న అవకాశాలనన్నింటినీ యీ శాఖ పరిశీలిస్తున్నదట. (నేషన్)

త్వరలోనే మహారాష్ట్ర విభజన?

శ్రీ రాజభావుడాంగే అభిప్రాయం

నాగపూర్, మే 30

ప్రత్యేక విదర్భరాష్ట్రం కావాలని కోరే నాయకుల్లో ఒకరగు శ్రీ రాజభావుడాంగే యిటీవల న్యూఢిల్లీలో ప్రధాని నెహ్రూను కలిసి మాట్లాడారు. త్వరలో కొన్నినెలల్లోనే ప్రస్తుత మహారాష్ట్రం రెండుగా విభజింపబడగలదని తాను నమ్ముతున్నానని ఒకప్రకటన చేశారు.

ప్రధాని నెహ్రూతో మాట్లాడిన తరువాత తనశానమ్మకం ఏర్పడిందని ఆయన అన్నారు.

యోట్మాల్‌లో మొన్న ముగిసిన నాగవిదర్భాందోళన సమితి సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ రాజభావుడాంగే యీవిషయం తెలిపారు.

వైశ్య విద్యార్థి వసతిగృహం

(హైదరాబాదు) జులై 1వ తేదీనుండి తిరిగి ప్రారంభించబడును. వసతిగృహములో చేరదలచిన విద్యార్థులు దరఖాస్తు ఫారములోపాటు 5 రూపాయల ఫీజు 30 జూన్ లోగా పంపవలెను.

కచార్ సంఘటనల విచారణకు ఉన్నతాధికార సంఘం ఏర్పాటు

వర్కింగ్ కమిటీకి పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కమిటీ అభ్యర్థన

దుర్గాపూర్, మే 30

పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశం యీవేళ ఇక్కడ జరిగి కచార్ సంఘటనలపై విచారణకు ఉన్నతాధికార సంఘాన్ని వేయాల్సిందిగా కాంగ్రెసు కార్యవర్గాన్ని కోరుతూ తీర్మానించింది. సిల్చార్ కాల్పుల్లో మృతి చెందినవారి కుటుంబాలకు తగు నష్టపరిహారము ఇచ్చే ఏర్పాట్లు చేయవలసిందిగా కూడా అభ్యర్థించబడింది.

సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి.ఎన్. పంజా అధ్యక్షత వహించారు.

భాషావాదమైనార్టీలకు రాజ్యాంగము ప్రకారము కల్పించబడిన హక్కులకు అనుగుణముగా సంప్రదింపుల పద్ధతిని అస్సాం రాష్ట్రములోని భాషా వివాదాన్ని శాశ్వతముగా పరిష్కరించాలనికూడా తీర్మానంలో పేర్కొనబడింది.

దుర్గాపూర్‌లో కాంగ్రెసు అధ్యక్షుపై జరిగిన హత్యాప్రయత్నాన్ని నిరసిస్తూ మరో తీర్మానము కావించబడింది.

డాక్టరు, మందులులేని గజ్వేలు ఆస్పత్రి

ఆరోగ్యమంత్రికి మెమోరాండం సమర్పణ

హైద్రాబాద్, మే 30

గజ్వేల్ నియోజక వర్గానికి చెందిన అఖిలపక్ష కార్యాచరణ సంఘం తాలూకా ముఖ్యపట్టణంలోని ఆస్పత్రి గడచిన ఆరుమాసాలనుంచి వైద్యుడు లేకుండా నిర్వహించ బడుచున్నదని పేర్కొంటూ యీవిషయములో తగు శ్రద్ధ తీసుకొని యీ తాలూకావాసులకు వైద్యసహాయము లభించుటకు అవసరమయ్యే యేర్పాట్లను చేయవలసిందని రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజును అభ్యర్థిస్తూ ఆయనకొక మెమోరాండాన్ని అందచేసింది.

ఈ వైద్యశాలలో 12 పడకలు వున్నాయిసి, గజ్వేల్ ప్రాంతానికి చెందిన 190 గ్రామాలవారు యీ వైద్యసంస్థపైనే ఆధారపడి వైద్య చికిత్స పొందుతున్నారని వారు డబ్బు వెచ్చించి చికిత్స పొందేంత స్థితిపరులు కారని యిప్పుడు యిక్కడి పరిస్థితుల దృష్ట్యా వారు సిద్దిపేటకుగాని హైదరాబాదుకుగాని పోవలసిన అవసరమేర్పడింది. అఖరుకు రోగులతో వారి సంబంధీకులు పొరుగూళ్ళకు పోవడానికి అనువైన రవాణా సౌకర్యాలు అందుబాటులో లేవు ఊరిలోని ఆసుపత్రిలో వైద్యుడు లేకపోవడమే కాక అసంస్థకు చాలినన్ని నాణ్యమైన మందులుకూడ సరఫరా చేయబడటం లేదని మెమోరాండములో వివరించబడినది.

ఆరోగ్యశాఖామంత్రి యీవిషయాలను పరిశీలించి గజ్వేల్ ఆస్పత్రికి వైద్యుని వెంటనే నియమించే విషయములోను అక్కడికి మందులు సరిగా సరఫరా అయ్యేటట్లు చూడగలరని దానిలో అశించబడినది.

మెమోరాండంపై శ్రీయుతులు కె. సత్యనారాయణరెడ్డి, యం. రంగారెడ్డి, చందర్ సదాశివ్ (కాంగ్రెసు) యూసఫ్ మహమూద్ (కమ్యూనిస్టు పార్టీ) మహ్మద్ అబ్దుల్ కరీం (స్వతంత్రపార్టీ) సంతకాలు చేశారట

ఆర్.టి.సి. కి 60-61లో 53 న్నర లక్షల లాభం

హైద్రాబాద్, మే 30

స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు 1960-61 సంవత్సరంలో 53 న్

శ్రీనాథభారతము

హరవిలాసము (1)

కె. విజయలక్ష్మి

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల విద్వద్గోష్ఠి నాల్గవ వ్యాసము హరవిలాసమును నేటినుండి ప్రచురిస్తున్నాం. (సంపాదకులు)

బిట్టుయూర్తి మహాకవి వచించినట్లు బహుళాంధ్రోక్తిమయ ప్రపంచమును బ్రోచిన శ్రీనాథ మహాకవి ప్రసిద్ధ రచనలలో హరవిలాస మొకటి.

ఏతత్కృతికి శ్రీనాథుడు "త్రిపురాంతక దేవదివ్య శ్రీపాద పద్మారాధకుండును, పరమ సాధకుండును, గమలభవోరుసంభవ విమల వంశావతారుండును, ధర్మద్రావిడ బిరుదాధారుండును, సుజనవిధేయుండును, గర్పూర వసంతరాయుండును, గీర్తి వనితా వల్లభుండును, బ్రతిదిన సమారాధిత పరమేశ్వరుండును, మాణిక్య సింహాసనాధీశ్వరుండును, నంగీకృత భూనురాశి ర్వాదుండును, నిజకీర్తి శాసన స్తంభాయమాన దిగంతదంతావళ దంతుండును, నభయ ద్రావిళుండును, గిష్కింధించాల క్రీడా వినోదుండును, వశీకృత నిఖిల భూ భుజుండును, సతత త్యాగధ్వజుండును, వినిర్మల కులశీలుండును, పాండ్యరాయ కందుక క్రీడావిలోలుండును, కవిజనస్తోత్రి పాత్రుండును, జితుష్షష్టి విద్యాజన్యభూమియు, నయోధ్యా నగర స్వామియోయన బరిగిన" యవచి దేవయ త్రిపురారిని కృతిస్వామిగా వరించెను. శ్రీనాథుడు చేసిన యీ నియమబద్ధ ప్రశంసయందతిశయోక్తులు గానరావు. ఏలన తిప్పయశెట్టి "కొమరగిరి వసంత నృపాలు వలన నాందోళికా ఛత్ర చామర తురంగాది రాజ్య చిహ్నములు పడసి"నవాడు. మహారాజునకుండెడు బిరుద చిహ్నములన్నియు వారి యనుయాయులు, సామంతులుగూడ ధరించుట ఆనాటి ఆచారమగుట గొమరగిరికున్న బిరుదులన్నియు శ్రీనాథుడు తిప్పయ్యకు వాడియుండును, అయినను తిప్పయశెట్టిని సామాన్య వైశ్యునిగా దలపోయరాదు.

తిప్పయ యొంతటి యైశ్వర్యవంతుడో యంతటి దైవభక్తి సంపన్నుడు. వితరణశాలి. విద్యావంతుడు. "చాముండా పరమేశ్వరీ కృపా సంవర్ధితైశ్వర్య" అను సంబోధన వాక్యముచే, నీతనియెడల దైవభక్తియు, వైశ్వర్యమును పరస్పర దోహదములయ్యెనని తెల్లమగును. మరియు నీతడు "వీరశైవసమయ వ్యాపార పారీణుడని"యు "హర చరణ స్మరణ పరిణతాంతఃకరణుడని"యు "ఉమాపతి పాదారవింద మధుకరమని"యు వర్ణింపబడినాడు. తాను శైవుడైనను, "శీలిత భారత రామాయణాది భవ్య పురాణుడు" "లక్ష్మణాగ్రజసుతా సిక్తాతురాలాపుడు"నై పర మత సహనము ప్రకటించినాడు. "యుగంధర చాణక్య నీతి నిపుణు"డగు నీతడు స్వమతస్థుడు, పర మతస్థుడనను భేదములేక యందరికి సమానముగా సరకుల విక్రయించి, లాభములలో బాటు వారి యాదరమునుకూడ పొందెను. కుమారగిరి శత్రువులుకూడ నితని మిత్రకోటిలోనివారు. రాజకీయ వైషమ్యములకు వ్యాపారమున కోటియగాదను వ్యాపార రహస్య మెరిగిన వ్యక్తిక్షముఖుడు.

తిప్పయ స్వయముగా కవిగాకపోయినను రామాయణాది పురాణముల యాసక్తితో వినుచుండెడివాడు. "శ్రీ కాళహస్తీశ్వర ప్రేమాత్మోద్భవ కాలభైరవ కృపాశ్రీవర్ధితైశ్వర్య" యును పొగడ్త, కాళహస్తి గోపురమున కడుగు భాగమున నొక పాతాళ గుహను శిల్ప వైభవము వెల్లివిరియునట్లు కట్టించుటచే సార్థకమైనది. ఈ గుహలయందు కాలభైరవ స్వామి ప్రతిష్ఠింపబడి పూజింపబడుచున్నాడు. నిరతిశయైశ్వర్యముతో బాటు బ్రాహ్మణ భక్తియు, నిరుపమాన దైవభక్తియు, వితరణ గరిమయు రాజపూజ్యతయు, తన్ను వరించు ఆంధ్ర నారీ జీవనమునకు పట్టుగొమ్మయైన తిప్పయ ప్రసిద్ధ చారిత్రక పురుషుడు.

తిప్పయశెట్టి కాలము

తిప్పయ తండ్రి దేవయ క్రీ. శ. 1320 మొదలు 1350 వరకు రాజ్యమేలిన ప్రోలయ వేమారెడ్డి కాలములోనున్నవాడు. తిప్పయ కూడ నాకాలములోనే తండ్రితోబాటు వ్యాపారి ముఖ్యుడుగానున్నట్లు

కం॥ "శ్రీ పర్వత సోపాన స్థాపక వేమక్షితీశ సామ్రాజ్య శ్రీ
వ్యాపారి ముఖ్య యన్వయ దీపక యలశాధిరాజ దేవయ తిప్పా!"

అను పద్యము వలన తెలియును. కావున తిప్పయ క్రీ. శ. 1383-1430 వరకు రాజ్యమేలిన కొమరగిరి శాలమునకు అరువది సంవత్సరముల వయస్సు గలవాడు. అతని కుమారులే కొమరగిరి వయస్సువారుందురని కందుకూరి వీరేశలింగం పంతులు గారి యభిప్రాయము. కొమర్రాజు లక్ష్మణరావుగారు కూడ తిప్పయ, ప్రోలయ వేముని కాలమున నున్నట్లును, క్రీ. శ. 1330 ప్రాంతమున జన్మించి క్రీ. శ. 1350 నాటికి కనీసము ఇరువది సంవత్సరముల వయస్సువాడైయుండునని. బండారు తమ్మయగారుకూడ తిప్పయ ప్రోలయ వేముని కాలములో నున్నట్లును క్రీ. శ. 1350 నాటికి నలువది సంవత్సరముల వయస్సువాడై యున్నట్లు నుడువుచున్నారు.

శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు కొమరగిరి కాలమునకు తిప్పయకు ముప్పది, నలుబది సంవత్సరములుండునని. అట్టి ప్రౌఢ వయస్కుడై యుండుటచేతనే వసంతోత్సవముల నత్యుత్సాహముతో నిర్వహించియుండును.

దేశము

ఆముష్మిక సంపదలహర్పు పుణ్యక్షేత్రమేగాక, అన్య దేశములతో వ్యాపారముజేయు వణిక్ప్రముఖులతో కాంచీనగరము ఆనాడు కళకళలాడుచుండెను. తిప్పయశెట్టి నివాసస్థలమట్టి కాంచీపురియందే! కుమారగిరి మరణానంతరము కొండవీటితో నవచివారి సంబంధము అంతరించెను. వృద్ధుడైన తిప్పయ నిర్వ్యాపారుడై గృహమున విశ్రాంతి తీసికొనుచున్నవాని వలె నీగ్రంథమున చూపట్టును. కోమటి వేమారెడ్డి మరణానంతరము నిరవలంబుడైన శ్రీనాథుడు దేశాటనమునకు బయలుదేరి కంచి దర్శించినట్లు "కంచి యావత లసమాస్త్రి ఖడ్గలతల" ను కాశీఖండాంతర్గత కంచి పురాంగనల వర్ణనల వలను "కట్టించె నొక తాత కంచి హర్మ్యంబుల"ని తిప్పయ తాతలు చేసిన ఘనకార్యముల వర్ణనల వలను తెలియును. తిప్పయ తాతలు కంచిలో చేసిన సత్కార్యములబట్టి, వారి స్వదేశము కంచియేనని తోపింపజేయును. ఎట్టివారికైనను జన్మభూమియందు అభిమానముండునుగదా! కావున వారు చేసిన సత్కార్యములు జన్మభూమియందే చేసియుందురు. తాత తండ్రుల దేశము కంచియైన, తిప్పయ స్వదేశమదియే యనుటలో విప్రతిపత్తి లేదు! తిప్పయను స్వదేశమగు కాంచీ పురమున దర్శించి "బాలసఖుడవు శైవ ప్రబంధమొకటి యవధరింపుము నా పేర నంకితముగ" నని యతనిచే నడిగించికొని, శ్రీనాథుడు తాను కంచిలోనున్న స్వల్పకాలములోనే "హర విలాసము"ను త్వరితగతిని రచించి తిప్పయ కంకితము చేసియుండును.

వంశము

వీరమాహేశ్వరుడు దురితదూరుడునైన తిఱుతొండనంబి ఆవచివారి వంశకర్త. ఆ వంశమున విష్ణుభక్తుడుగా పేరెన్నిక గన్నవాడు శ్రీ కంచినంబి. తరువాత ప్రసిద్ధుడు పావాణిపెట్టి. ఇతనినే ఆవచి వంశమునకు మూలపురుషునిగా, చరిత్రకారు లెరుంగుదురు. ఇతడు సింహవిక్రమ పురవాసి. "తన్నగరీశ చంద్రశేఖర పదాబ్జ వందనా నందితాత్ముడు." పావాణిపెట్టికి, ప్రోలయ వేమారెడ్డికి ప్రాపైన యవచి దేవయ పెట్టె జన్మించెను. ఆ దేవయపెట్టె వివేక నిరంజనుడయిన రామనాథ యోగీశ్వరుని పాదసేవజేసియు, వీరమాహేశ్వర వ్రతనిష్ఠాపరుడై తరుణేందు కళాధరుని శాశ్వత చిత్తముతో గొల్చుచుండెను. అతడు శివభక్తుల కొసగు మృష్టాన్నము లిట్టివి.

ఉ॥ "అకత భక్తి సంపద నహర్నిశమున్ ఘృత ఖండశర్కరా
పాతముతో నపూపములు పాయసమున్ గదళీ ఫలంబులున్
స్ఫీతముగాగ నన్నములు పెట్టును శంకర భక్తకోటి కా
నేతు హిమాచలం బవచి పెట్టికి నెవ్వరుసాటి యిమ్మహిన్."

అట్టి దేవయకు మాచాంబయందు త్రిపురారి తిరుమల నాథుడు, చామిపెట్టియు నను ముప్పురు తనయు లుదయించిరి. అందు జ్యేష్ఠుడగు త్రిపురారి (తిప్పయ) హరవిలాస కృతిభర్త. ఇతడు మహాప్రధానియగు పిల్లలమఱ్ఱి పెద్దన్నకు శిష్యుడై, యక్షర శిక్షయు, దైవమార్గ సంపన్నతయు, వివేక పరిపాటియు సభ్యసించెను. తిప్పయ ధర్మపత్ని యన్నమదేవి. మాచన, విశ్వనాథ, చినమల్ల కుమారులు వీరి నందనులు. వీరి తాతలగూర్చి శ్రీనాథుడిట్లు వర్ణించినాడు.

సీ॥ "కట్టించె నొక తాత కంచి హర్మ్యంబులు
హరిణాంకమౌళి కేశాంబపతికి
బాలార్క మని యెడి పద్మరాగము దాచె
నొక తాత కంచి నాయకుని శాభి
నొక తాత కట్టించె యోజన త్రయ దీర్ఘ
తర తటాకాంభోధి తిరువళూర
గావేరి గట్టించె గార్పాస రాసుల
నుబ్బిచోడుడు మెచ్చ నొక్క తాత

గీ॥ ప్రతి దినమ్బుఁ గపురపు దీపములు వేయు
వ్రతముగా నొక్క తాత యీశ్వరున కొసగెఁ
నిఖిలలోక ప్రసిద్ధ వాణిజ్య వంశ
ధరులు మాతాత లుభయ గోత్రముల యందు"

తిప్పయ వంశమిట్టి ప్రఖ్యాత వంశము.

వృత్తి

వీరి వృత్తి వ్యాపారము. తిప్పయ తండ్రి నానా ద్వీపములతో వ్యాపారము జేయుచుండ తానాయోడల నాధిపత్యము వహించి స్వయముగా నా ద్వీపాంతరములకేగి యందుదొరకు వాణిజ్యోచిత వస్తుసామగ్రిని, నౌకాశ్రయములను గుర్తెరిగి తదనంతరము వ్యాపారము తన హస్తగతమైనప్పుడు దానిని మెలకువతో నడుపుటకు దగిన విజ్ఞాన మార్జించుకొనియుండెను. కావున "నమ్మహారాజునకు ప్రతి సంవత్సర వసంతోత్సవంబులకుం దగిన కస్తూరి కుంకుమ సంకుమద హిమాంబు శాలాగురు గంధసార ప్రభృతి సుగంధ ద్రవ్యంబు లొడగూర్చియు జీని సింహళ తవాయి హురుముంజి జలనోగి ప్రభృతి నానాద్వీప నగరాకరంబులగు ధనకనక వస్తువాహన మాణిక్య గాణిక్యంబులు దెప్పించియు" యిచ్చుచుండును. పండువా ఢిల్లీ రాధాది పట్టణ ప్రభువులు తిప్పయ సింహళము నుండి తెచ్చు రత్నాంకురములను మాళిదాల్చుచుండిరి. మరియు చామిశెట్టి.

సీ॥ "పంజాబు కర్పూర పాదపంబులు దెచ్చి
జలనోగి బంగారు మొలక దెచ్చి
సింహళంబున గంధ సింధురంబులు తెచ్చి
హురుముంజి బలుతేజి హరులుదెచ్చి
గోవ సంశుద్ధ సంకుమద ద్రవము దెచ్చి
యాపగ నాణి ముత్యాలు దెచ్చి
కోటంగి గస్తూరికా టంకములు దెచ్చి
చీన చీనాంబర శ్రేణి దెచ్చి

గీ॥ జగద గోపాలరాయ వేశ్యా భుజంగ
పల్లవాదిత్య భూదాన పరశురామ
కొమరగిరి రాజ దేవేంద్రు కూర్మిహితుడు
జాణ జగజెట్టి దేవయ చామిశెట్టి."

ఈ వంశమువారు విదేశ వ్యాపారమునకు ప్రోలయవేమారెడ్డి కాలము నుండియు, ప్రసిద్ధి వహించియుండిరి. వీరి వర్తక స్థానములు బహుదేశ వ్యాప్తములు. వీరి ప్రధానమైన రేవు పట్టణము మోటుపల్లి.

కృతి రచనా కాలము

ఈ యంశముపై కందుకూరి వీరేశలింగము పంతులు గారిట్లభిప్రాయపడిరి:

హరవిలాస గ్రంథమునసే కొమరగిరి వసంతోత్సవములు కీర్తింపబడియుండుటచేత నీ గ్రంథ మారాజు కాలమునసే రచింపబడి యుండును.

"కంటిన్ విశుద్ధ సంతతి, వింటి బురాణములు పెక్కు విశ్వము వొగడన్
మంటి బహువత్సరంబులు, గొంటి యశోధనము నుకవికోటి నుతింపన్"

అని చెప్పుకొనుటచే నతడరువది సంవత్సరములకు పైబడిన వృద్ధుడయి యుండును. మరియు నితడు

ఆగమ జ్ఞాన నిధివి రత్నార్థ ఖనివి
బహు పురాణజ్ఞుడవు శుభ భవ్య మతివి
బాల సఖుడవు శైవ ప్రబంధ మొకటి
యవధరింపుము నా పేర నంకితముగ"

యని శ్రీనాథుని తన బాలసఖునిగా పేర్కొనెను. శ్రీనాథున కప్పటికి ముప్పది నాలుగు ముప్పది ఆయిదు సంవత్సరము లుండునుగాన బాల సఖుడన బాలుడైన సఖుడని యర్థము చేసికొనవలెను. "ఆంధ్ర నైషధాబ్జ భవుని" అనుటచే నైషధ రచనానంతరమే యీగ్రంథ రచనపాగియుండును. నైషధము పెదకోమటి వేమారెడ్డి మంత్రి మామిడి సింగన కంకితము. నైషధ రచనా కాలమునకు పెదకోమటి కొండవీటికి ప్రభువు కాలేదనియు నైషధానంతర రచనయైన యీ గ్రంథ రచనా కాలమునకు కుమారగిరి జీవించియుండుట తేటతెల్లమగును. కావున నైషధ రచనా కాలమునకు పెదకోమటి యొక మండలేశ్వరుడు మాత్రమే. శ్రీనాథుడు మామిడి సింగనను గూర్చి చేసిన స్తోత్రములన్నియు నతిశయోక్తులు. హరవిలాసమున క్రీ శ. 1397 1937 వరకు పరిపాలించిన రెండవ హరిహర రాయులు క్రీ శ. 1397-1422 వరకు పాలించిన ఫిరోజిషా పేర్కొనబడియుండుటచే నీ గ్రంథ రచన వారు జీవించియున్న కాలములోనే జరిగినదని చెప్పవలెను. క్రీ. శ. 1397-1400 మధ్యకాలమున నిది జరిగియుండును. తిప్పయ ఆనాటికి ఎనుబది సంవత్సరముల వయసువాడని వీరేశలింగము పంతులుగారి యభిప్రాయము.

(ఇంకా వుంది)

వైజ్ఞానిక ప్రపంచం

పుట్టకురుపు పరిశోధనలో నూతన విధానం

వాషింగ్టన్, మే 30

పుట్టకురుపు (కాన్సర్) పరిశోధనలో ఎలుకల్లో "స్థన" కురుపును పుట్టించి తర్వాత వెంటనే నయం చేయగల నూతన విధానం కనిపెట్టామని... ఇది నిర్దిష్ట ప్రగతి మార్గమనీ షికాగో యూనివర్సిటీ ప్రొఫెసరు ఒకరు చెప్పారు.

షికాగో యూనివర్సిటీ కాన్సర్ రీసెర్చి బెన్ మే లేబరేటరీ శాలూకు డాక్టర్ చార్లెస్ హగిన్స్ తెలియచేసిన ఈ పద్ధతిలో ఎన్నో అంశాలు "తొలి" ప్రథమమైనవిగా కనిపిస్తున్నవి.

1. ఇంతవరకు అసాధ్యంగా ఉన్న లేబరేటరీ జంతువులన్నిటికీ కాన్సరు వచ్చేటట్టు చేయటానికిదే తొలిసారి.

2. లేబరేటరీ జంతువుల్లో కాన్సరు వ్యాధిని తగ్గించటంకాక పూర్తిగా నయం చేయటానికిదే తొలిసారి.

3. కాన్సరును పుట్టించి నిర్మూలించటానికి మూడు మాసాలకుపైగా మాత్రమే పట్టింది. ఇంతవరకూ చుంచులపై ఈ ప్రయోగంచేసి చూడటానికి రెండేళ్ళు పడుతుండేది.

4. సమయం ముఖ్యపాత్ర వహించే మానవ స్తన్య పుట్టకురుపును త్వరగా నయం చేయటానికి ఎలాంటి ఔషధాలు వాడాలో ఈ విధానం మూలముగా ఇట్టే తెలిసిపోతుంది. ఇది చాల ముఖ్యమైన అంశం.

"కెమికల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మీటింగులో ఈ నూతన పద్ధతిని డాక్టర్ హగిన్స్ వివరించారు. 500 ఆల్బినో ఎలుకలకు నోటి ద్వారా 20 మిల్లిగ్రాముల డి. ఎమ్. బి. ఏ. కాంపౌండ్‌ను ఒక్కసారి పంపించేసరికి అవన్నీ 50 రోజుల వయస్సు నాటికి చనుకట్టుమీద పుట్టకురుపులు లేచి బాధ పడసాగినవి. కొన్ని ఎలుకలకు 15 రోజుల్లోనే కాన్సరు వచ్చేసింది. వాటికి 65 రోజుల వయస్సప్పుడు ఒకరియన్ హార్మోన్ ప్రొజెస్టెరోన్ ఇచ్చారు. 95 రోజుల వయస్సు నాటికి ప్రతి పది ఎలుకల్లో రెండు ఎలుకలకు ఆ గడ్డలు కరిగిపోయినవి. క్రమంగా ఆ ఎలుకలన్నిటికీ గడ్డులేకుండా పోయినవి. 65 రోజుల వయస్సులో పిట్యూటరీ ఇంజక్షన్లు ఇచ్చిన గర్భవతులుగా చేయబడిన ఎలుకల్లో స్తన పుట్టకురుపు చాల వేగంగా పెరిగిపోయింది.

కార్సినోజన్లు (కాన్సర్ పుట్టించేవి) వాటిని నిర్మూలించే ఔషధాలు పరీక్షించటందుకు ఈ విధానం "అద్భుతమైనదనీ దీని మూలంగా తగిన కాన్సరు ఔషధాలను కొన్ని వందల రెట్లు తొందరగా ఎన్నిక చేయవచ్చు ననీ డాక్టర్ హగిన్స్ చెప్పారు.

అమెరికాలో కాన్సరుపై విజయం

అమెరికాలో కాన్సరు వ్యాధి వచ్చిన వారిలో మూడోవంతు మంది ప్రాణాలు రక్షింపబడుతున్నవని అమెరికన్ కాన్సర్ సొసైటీ నివేదించింది.

ఇప్పుడిక సగంమందిని కాపాడాలని లక్ష్యించి పనిచేస్తున్నారు. ఇట్లా పూర్తి విజయానికి యత్నిస్తారు.

చాల రకాల పుట్టకురుపు రోగుల మరణ సంఖ్య కొంత అదుపులోనికి వచ్చినా, ఊపిరితిత్తుల్లో పుట్టకురుపు గల వారి మరణ సంఖ్య అధికంగానే ఉన్నది.

కాన్సరువచ్చి చికిత్స పొందిన వ్యక్తి తర్వాత అంచేళ్లు బ్రతికి కాన్సరు ఛాయలు అతనిలో కనిపించకపోతే అతని ప్రాణం "రక్షింపబడినట్లే" నని ఆ సొసైటీ భావిస్తుంది.

గుండె వ్యాధుల నిదానంలో రేడియో ఐసొటోపులు

ఏ వ్యక్తికయినా గుండె జబ్బు ఉన్నట్టి లక్షణాలేమీ కనిపించకపోయినా గుండె పోటుకు అతను తట్టుకోగలడో లేడో ముందుగానే తెలుసుకునే ఒక నూతన విధానాన్ని హ్యూస్టన్ (టెక్సాస్)లోని బేలర్ యూనివర్సిటీశాలూకు డాక్టర్ ఫిలిప్ సి. జాన్సన్ కనిపెట్టారు.

గుండెలో నెత్తురు ఎంత వేగంగా ప్రవహిస్తుందో తెలుసుకోటానికి ఆయన రేడియోఐసొటోపులను గుండెలోనికి ఇంజెక్టు చేస్తారు. జబ్బు గుండెల్లో రక్తప్రవాహం వేగం నూటికి 50పాళ్ళు మాత్రమే వుంటుంది.

ఈ విధానం చాల సులువైనదనీ, సాధారణ ఎక్స్-రే పరీక్షకంటె కష్టమైనది కాదనీ ఆయన చెప్పారు.

ఫైబ్రోనాలినిన్ రక్తపుగడ్డలను కరిగించే కొత్త ఔషధం

మరణానికి దారితీసే నెత్తురుగడ్డను కరిగించే ఒక ఎన్‌జైమ్‌ను ఏడేళ్ళు పరిశోధనలుచేసి అమెరికాలో కార్నెల్ యూనివర్సిటీ మెడికల్ కాలేజీకి చెందిన డాక్టర్ యూజిన్ ఇ. క్లిఫ్టన్ కనిపెట్టారు.

దీనిపేరు ఫైబ్రినాలినిన్. క్లిష్టమైన గుండె జబ్బులతో బాధపడే 45 మంది స్త్రీ పురుషులకు మాత్రమే డాక్టర్ క్లిఫ్టన్ ఆయన అనుచరులు ఈ పదార్థాన్ని ఇంజక్షన్ల మూలంగా ఎక్కించారు. వీరిలో 39 మంది బ్రతికారు. తతిమ్మా ఆరుగురు ఈ చికిత్స పొందే ముందుగానే పాకుతోనూ, ఆశలు వదులుకొన్న హృదయ పరిస్థితిలోనూ ఉన్నారు.

అత్యవసర సమయాల్లో ఉపయోగించదగిన ఈ ఫైబ్రోనాలినిన్ నెత్తురు గడ్డలను కరిగించటంతోపాటు పిన్న వయసు తల్లులకు వచ్చే రక్తనాళాల వాపు, ఫ్లెబిటిస్‌లాంటి వ్యాధుల చికిత్సకుకూడా పనికి వస్తుందని వారు ఆశిస్తున్నారు.

క్రొవ్వుపై పనిచేసే కొత్త హార్మోన్

క్రొవ్వు పదార్థాలను శరీరగ్రంథులలోనికి పంపించి, బయటకు పీల్చివేయగల ప్రఖ్యాత ఏ. సి. టి. హెచ్. కంటే అధిక శక్తివంతమైనదని పరీక్షలవలన తేలిన కొత్త పిట్యూటరీ (పీనస) హార్మోన్‌ను న్యూయార్క్ సిటీ గోల్డు వాటర్ మెమోరియల్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ డేనియల్ రుడ్మన్ కనిపెట్టారు.

రక్తనాళాలు గట్టిపడిపోయే వ్యాధి అతి రాసిరానన్ ఎలా వస్తున్నదో ఇంకా పేరు పెట్టని ఈకొత్త హార్మోన్‌పై ప్రయోగాల ఫలితంగా తెలియగలదు.

అమెరికాలో ఈ విషయమై నిరంతర కృషి జరుగుతున్నదనీ జంతువులపై కలిగిన ఫలితాలు మానవులకు సంబంధించే వాటితో పోల్చిచూస్తున్నారనీ ఆయన చెప్పారు.

ప్రస్తుతానికి ఈనూతనహార్మోన్‌ను "ఫ్రాక్షను ఎల్" అని అంటున్నారు.

శస్త్రచికిత్స కాలంలో విద్యుచ్ఛక్తితో మత్తు

శస్త్ర చికిత్సలో విద్యుచ్ఛక్తితో మత్తును ఇద్దరు రోగులకు కలిగించినట్లు అమెరికన్ మెడికల్ అసోసియేషన్ జర్నల్‌లో తెలియజేశారు.

పెద్ద ఆపరేషన్లలో అదుపులో ఉంచిన విద్యుచ్ఛక్తితో రోగులకు మత్తును కలిగించటం ఈ రెండు ఆపరేషన్లలోనే ప్రారంభమయినట్లు తాము నమ్ముతున్నామని ఆ ఇద్దరు డాక్టర్లు చెప్పారు. మత్తును ంచి రోగులు త్వరగా తేరుకొనుటకు మత్తు కల్గించటంవల్ల కలిగే దుష్ఫలితాలు - ఈ విద్యుచ్ఛక్తి ప్రయోగంవలన కలుగవని కూడా వారు అన్నారు. ఈ పద్ధతిని గురించి ఇంకా వారు పరిశోధనలు గావిద్దామనుకుంటున్నారు.

జాక్సన్ (మిసిసిపి) లోని యూనివర్సిటీ ఆఫ్ మిసిసిపీ మెడికల్ సెంటర్ ఆస్పత్రిలో జరిగిన రెండు ఆపరేషన్లలో విద్యుచ్ఛక్తితో మత్తును ప్రయోగించారు.

భూ ఉపరితలం కదలికను నమోదు చేసే సిస్మోగ్రాఫ్

సుదీర్ఘకాలంలో భూమి ఉపరితలం కుదించుకుపోతుందాలేక వికసిస్తుందా? ఈ ప్రశ్నకు సరైన జవాబు కోసం న్యూయార్క్ సిటీలోని కొలంబియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు భూగర్భములో ఒక సూపర్ సెన్సిటివ్ సిస్మోగ్రాఫును ఏర్పాటుచేసి పరిశీలనలు గావిస్తున్నారు.

న్యూయార్క్, షికాగో నగరాల మధ్య అంటే 700 మైళ్ళకు పైగా దూరంగల ప్రదేశంలో భూమి పై భాగంలో అంగుళంలో తక్కువ భాగంలో మార్పు కలిగినా "భూమి కదలికను నమోదుచేసే యంత్రం" (సిస్మోగ్రాఫ్) కొలవగలదు

భూ ఉపరితలం ఆటు పోట్లూ అనేవాటినికూడా ఈ గ్రాఫ్ కొలవగలదని భావిస్తున్నారు. 12 గంటల సమయంలో భూమి అరు అంగుళాలు ఎత్తుకు పెరగగలదు. లేదా లోపలికి చొచ్చుకుపోగలదు. మహా సముద్రాల ఆటుపోటుల మాదిరిగానే భూతల ఆటుపోట్లకుకూడా చంద్రుడి ఆకర్షణ శక్తే ముఖ్య కారణం.

టెలివిజన్‌తో అతిసూక్ష్మాంగ జీవుల పరీక్షలు

ప్రపంచంలో అతిసూక్ష్మాంగ జీవులనుకూడా మైక్రోస్కోపు సహాయంతో టెలివిజన్ తెరపై చూడగలవుతుంది.

పరిశోధన శాస్త్రవేత్తలు, లేబరేటరీ టెక్నీషియన్లు, విద్యావేత్తలు పరిశీలనలు గావించేందుకు వీలుగా యీ అతిసూక్ష్మజీవులను ఎలక్ట్రాని కల్‌గా పెద్దవిగా చేసి చూపించ వీలవుతుంది.

ఈ ఎర్లీట్ క్లోజ్‌డ్ సర్క్యూట్ టెలివిజన్ మైక్రోస్కోపు సిస్టంలో ఒక మైక్రోస్కోపు (సూక్ష్మదర్శిని) టి. వి. కేమెరా, టెలివిజన్ తెర ఉంటవి. ఆలెన్ బి. డ్యూమాంట్ లేబొరేటరీలు, సిల్వానియా ఎలక్ట్రిక్ ప్రొడక్ట్సు సంస్థ సమష్టిగా తయారు చేసిన యీ విధానం వలన అతిసూక్ష్మ పదార్థాలనూ 2,500 రెట్లు పెద్దవిగా చూపవచ్చును.

అతిశక్తిమంతమైన సమాచార ప్రసారిణి

రేడియో తరంగాలకంటే పది లక్షల రెట్లు ఎక్కువ సమాచారాన్ని ప్రసారం చేయగల కొత్త తరహా ఆప్టికల్ మేసరును అమెరికాలో బెల్ టెలిఫోను లేబరేటరీల శాస్త్రవేత్తలు అభివృద్ధిపరచారు.

రేడియో సంకేతాలనుగాని, శాంతి తరంగాలనుకానీ విద్యుచ్ఛక్తిగా మార్చే పరికరాన్ని మేసర్ అంటారు. అది చేసే పని విజ్ఞాన శాస్త్రీయ మైక్రోవేవ్ ఆంప్లిఫికేషన్ స్టిమ్యులేటెడ్ ఎమిషన్ ఆఫ్ రేడియేషన్ కాబట్టి దానికి మేసర్ అని పేరు పెట్టారు. ఆ పరికరాలు ఇప్పుడిప్పుడే విరివిగా వాడుకలోనికి వస్తున్నవి.

టెలిఫోను సంభాషణలు, టెలివిజన్ కార్యక్రమాలు మొదలైన సమాచారాన్ని ప్రసారం చేసేటందుకు ఆ మేసర్లు రేడియో తరంగాలకు బదులుగా కాంతి తరంగాలను వినియోగించుకొంటవి. అంతరిక్ష కమ్యూనికేషన్లలో కూడా మేసర్లు ఉపయోగపడతవి.

బెల్ టెలిఫోన్ వారు కొత్తగా కనిపెట్టిన పరికరం ఆప్టికల్ క్యావిటీ మేసర్. హీలియమ్, సీయాన్ గ్యాస్‌తో నింపబడిన 40 అంగుళాల పొడవైన ఒక ట్యూబ్ దానికి "గుండె" గా పని చేస్తుంది. మామూలు ఎలక్ట్రిక్ లైటు బల్బుకంటే ఎక్కువ శక్తిని ఉపయోగించుకొంటూ ఇల్ఫ్రారెడ్ కాంతిని నిర్విరామంగా మేసర్ పుట్టిస్తూనే ఉంటుంది. ఈ కాంతిపుంజం "సమాచార ప్రసారానికి అత్యంత శక్తిమంతమైన సాధన మయ్యే సూచనలు కానవస్తున్నవని బెల్ టెలిఫోన్ లేబరేటరీస్ వారు అన్నారు. అణు పరిశోధనలోకూడా యీ మేసర్ ఎంతో ఉపయోగిస్తుంది

.....

బ్రిటన్‌లో గాంధీ స్మారక చిహ్నం నెలకొల్పే కృషి

లండన్, మే 30

బ్రిటన్‌లో మహాత్మ గాంధీ స్మారక చిహ్నం నెలకొల్పు సంకల్పించిన సంఘం విరాళాల కోసం ఆక్లోబురులో దేశమంతటా కృషి చేసే సూచన కనుపించుతోంది. ఈలోగా వార్తా పత్రికలవారిని కలుసుకుని జిల్లాలలో చందాల సేకరణకు సంఘాలను ఏర్పాటు చేయిస్తారు. కాంస్య విగ్రహాన్ని నెలకొల్పడంతోపాటు ఇంకా ఎటువంటి స్మారక చిహ్నం నెలకొల్పాలనే అంశాన్ని ఇటీవల జరిగిన సమావేశంలో అడుంకు సంబంధించిన సంఘం పరిశీలించివచ్చి. మూంటాబాటెన్ ప్రభువు కుమార్తె "పమీలా హిక్స్ లండన్ సన్‌డే టైమ్స్" పత్రిక సంపాదకుడు హెచ్. వి. వాడ్సన్- సర్ ఫ్రాన్సిస్ ఈ సంఘంలో సభ్యులుగా ఉండడానికి అంగీకరించారు.

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు శక్తివంతముగా పనిచేయు
రింగోజోన్
ఆయింట్‌మెంట్ లేక లోషను
RINGOZONE
RINGWORM OINTMENT... LOTION
జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13

నెప్పులు, బాధలు
జ్వరగుణములు
ఇన్‌ఫ్లూయెంజానుండి
క్షేమంగాను, నిశ్చింతగాను
సత్వరంగాను
విముక్తిపొందుటకు
ఆల్పిడ్
మాత్రలను సేవించండి
జెంగల్ ఇమ్యూనిటి కంపెని లిమిటెడ్ కలకత్తా-13

వియన్నాలో జరుగనున్న కెనడీ - కృశ్చేవ్ సమావేశం

వాషింగ్టన్, మే 30

ప్రెసిడెంట్ కెనెడి, ప్రధాని కృశ్చేవ్ జూన్ మొదటి వారంలో వియన్నా నగరంలో సమావేశం కాబోతున్నారు.

కెనెడీ - కృశ్చేవ్ ముఖాముఖి సమావేశం జరిగేనాటికి, 1955 నాటి ఆస్ట్రియన్ స్టేట్ సంధి సంతకాలు జరిగిన విచున్నా నిభ ఆరవ వార్షికోత్సవం జరిగి రెండు వారాలే అవుతుంది. యుద్ధానంతరం ఆస్ట్రియా విషయంలో చాల రోజులు సాగిన వివాదం ఆ సంధితో సమసిపోయింది. ఆ సంధి ఈ పురాతన దేశానికి తటస్థ ప్రతిపత్తిని కల్పించింది. ప్రచ్ఛన్న యుద్ధ చరిత్రలో అమెరికా, సోవియట్ రష్యా రెండూ సంతకాలు చేసిన పెద్ద సంధి కూడా ఇంతవరకూ అదొక్కటే.

ఇదొక శుభ సూచన కావచ్చు. అయితే ఆనాటి ఆస్ట్రియా సంధి కుదరటానికి ముందు 300 సమావేశాలు జరిపి చర్చలు జరపటం అవసరమైందన్న సంగతి జ్ఞాపకం వస్తే సోవియట్ యూనియన్‌లో ఒప్పందాలు సాధించటం ఎంత గడ్డు విషయమో హెచ్చరికగా తెలుస్తుంది.

కనుక, వియన్నా సమావేశంలో ఏ విషయం మీదనైనా ప్రత్యక్షంగా ఒప్పందం కుదిరిపోతుందని కొనటం పొరపాటే అవుతుంది. నిజానికి ఇంత వరకూ, ఈ సమావేశం ఏర్పాటు కోసం అతి గోప్యంగా లోన జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఉండవనీ, ముఖ్యంగా, ఈ రెండు దేశాలే గాక ఇతర దేశాలకు కూడా వర్తించే ఏ సమస్యలనైనా రాయబారాలు ఉండవని స్పష్టంగా చెప్పుకొనటం జరిగింది.

ఈ రెండు దేశాలకు సంబంధించిన సమస్యలపై ఒకరి భావాలు ఒకరు ముఖాముఖి విని తెల్సుకోవాలని వీరు ఉద్దేశిస్తున్నారు.

లావోస్, అతి ముఖ్యమైన అణ్వాయుధ పరీక్ష విరమణ, నిరాయుధీకరణ వంటి తీవ్ర సమస్యలు, ఇప్పటికే అంతర్జాతీయ సమావేశాల ముందుకు రావటమో, రానుండటమో జరుగుతున్నవి.

కృశ్చేవ్‌తో సమావేశం కెనెడి వైఖరిలో ఒకభాగం. తాను గాని, తన ప్రతినిధుల ద్వారా గాని, ప్రపంచ ప్రముఖ రాజకీయ నాయకుల అలోచన ధోరణులను తెలుసుకోవాలనే కెనెడీ విధానంగా ఉంటున్నది. ఇట్లా అనేక మంది ప్రముఖులతో జరిపే సమావేశాలలో ఈ వియన్నా సమావేశం ఒక భాగమే.

ప్రెసిడెంటు కెనెడీ ఎలాగా ప్రెసిడెంటు డిగోల్‌ని కలుసుకొనటానికి యూరప్ వెళుతారు గనుక, ఇక నాల్గు అగ్ర రాజ్యాల నాయకులలో ఆయన చూడనిది కృశ్చేవ్ ఒకరే గనుక ఈసమావేశం కూడా వాటిల్లో ఒకటి అవుతుంది. మరొక రకం చెప్పాలంటే వియన్నాలో జరుగనున్న కెనెడీ - కృశ్చేవ్ సమావేశం "అధినాయక సమావేశం" కాదు. (అప్పుడే ఎవరోదీనిని "సగంసమ్మిట్" అన్నాడు) కనుక ఈ నాయకు లిద్దరూ కలిసి తీయని పదాలతో ఒక ప్రకటన చేసినంతనే ప్రచ్ఛన్న యుద్ధం ఆఖరైపోతుందను కోవటం సరికాదు.

సమావేశానికి కారణాలు

అయితే ఈ సమావేశానికి విలువ లేకపోలేదు. యువకుడూ సమర్థుడూ అయిన అమెరికన్ కొత్త ప్రెసిడెంటును కలుసుకోవాలని సోవియట్ ప్రధాని చాల రోజులుగా ఆతురతగా ఉన్నారు. అట్లానే శ్రీకెనెడి కూడా శ్రీ కృశ్చేవ్‌ని కలుసుకొని ఆ వ్యక్తి గురించి స్వయంగా తెలుసుకోగోరటంలో ఆశ్చర్యం లేదు.

ఇంత కంటె పెద్దకారణాలు ఇంకా ఉన్నవి. సంధులకు, ఒప్పందాలకు వీటితో పరోక్ష సంబంధం మాత్రమే ఉంటుంది. అయితే కమ్యూనిస్టేతర ప్రపంచంపట్ల సోవియట్ దుందుడుకు వైఖరితో వీటికి సంబంధం ఉన్నది.

శ్రీ కెనెడి అధికారంలోకి వచ్చిన తరువాత చాల సంగతులు జరిగినవి. సమస్యలంటే క్యూబా, లావోస్ మాత్రమే అనుకోవటం హ్రస్వదృష్టే అవుతుంది.

శ్రీ కృశ్చేవ్ అదివరలో అనుసరిస్తున్న సానుభూతి ధోరణిని విడనాడి కమ్యూనిస్టేతర ప్రపంచంలో తనకు ఉపయోగపడే బలహీనతలను కొనే వాటిని వినియోగించుకోవాలన్న ధోరణిలో అనేక రంగాలలో ఒత్తిడులు అధికం చేశాడు.

మూడు వర్గాల ప్రతినిధులు (కమ్యూనిస్టు, తటస్థ, పాశ్చాత్య) అనే పేరుతో తన వీటో అధికారాన్ని విస్తరింపజేసుకొని ఐక్యరాజ్య సమితి మీద పెత్తనంచలాయించాలని ఆయన చూస్తున్నాడు. అణ్వాయుధ పరీక్షల నిషేధం సంధి కుదిరినప్పుడు దానిఅలుసును తనిఖీ చేసే ఇనస్పెక్టర్లమీద తన అనిమతాలను రుద్దాలని చూస్తున్నాడు. లావోస్ తాటస్థ్యం దశాంశే తుది తీర్పరికావాలను కుంటున్నాడు. బెర్లిన్ గురించి ఈ మధ్య కొన్నికొత్త సంగతులు ఆయన బయట పెట్టాడు. మిగతా ప్రపంచంతో తన కేమీ పని లేదన్నట్టు వ్యవహరించాడు.

అమెరికన్ వైఖరిని అపార్థం చేసుకొనే ప్రమాదం

అయితే ఒక విషయం అవసరంగా కనబడుతున్నది. ఇటీవల సంఘటనను బట్టి కమ్యూనిస్టులు తదితర ప్రపంచం మీదకు చొచ్చుకు పోవటానికి అవకాశ మిచ్చినట్టుగనుక క్రీశ్చేవ్ భావిస్తే ఘోరమైన అపోహకు గురైనట్లేనని ఆయన తెలుసుకోవలసి ఉన్నది.

చెదురు సంఘటన వల్ల అమెరికా మరింత జాగ్రత్త పడిందే గాని, శాంతి చేయటం జరగలేదు. ఇటువంటి వాటి వల్ల దాని పట్టుదల హెచ్చిందే గాని సడలలేదు. ఇందువల్ల దేశంలో సమైక్యత హెచ్చిందే గాని తగ్గలేదు.

ఇప్పుడు కూడా ఇక్కడ సరిగా అటువంటిదే జరుగుతున్నది. వైస్ ప్రెసిడెంటు జాన్సన్ దక్షిణానియా పర్యటనతో ఆ ప్రాంతాన్ని కమ్యూనిజానికి విడిచి ఊరుకునేది లేదని వాషింగ్టన్ పునరుద్ఘాటించినట్టయింది. బెర్లిన్ విషయంలో, క్యూబా విషయంలో పశ్చిమార్థ గోళంలో కమ్యూనిజాన్ని అరికట్టే విషయంలో వాషింగ్టన్ అభిప్రాయాలు నిర్ద్వంద్వంగా ఉన్నవి.

ప్రెసిడెంట్ కెనెడికి దేశ ప్రజల మద్దతు విషయంలో అంతకంటె సందేహం అక్కర్లేదు. ఆయన కార్యక్రమాలు కాంగ్రెసు మద్దతును పొందుతున్నవి. ఈ సమయంలో కెనెడి — కృశ్చేవ్ సమావేశం జరగాలన్న ఆలోచనను అందరికంటే ముందు రిపబ్లికన్ పార్టీ నాయకుడు, మాజీ వైస్ ప్రెసిడెంటీ దిచర్డు నిక్సన్ బలపరిచారనేది గమనార్థం. ఈ చర్యకు రెండు పార్టీల సపోర్టు ఉన్నది.

ఈ పరిణామాలను బట్టి అమెరికన్ వైఖరిని గురించి సోవియట్ యూనియన్ అపోహ పడడం గురించి వారి వైఖరిలో ఏమి వ్యక్తం అవుతుందో తెలుసుకోవాలనే దానిని బట్టి ఈ సమావేశం విషయంలో ప్రెసిడెంటు కెనెడి చర్య వివేక పూర్తి మైనది. శ్రీ కృశ్చేవ్‌లో అమెరికాను గురించి ఏవైనా పొరపాటు అంచనాలుంటే వాటిని తొలిగించటానికి ఈ సమావేశం ఉపయోగ పడుతుంది.

అమెరికా రష్యా పరస్పర సమస్యలతోపాటు, ఇదే శ్రీ కెనెడి ప్రయాణంలో ప్రధాన ఉద్దేశ్యం.

నేటి కాలంలో ఎదుటి వారిని గురించి పొరపాటు అంచనాలనేవి మహా ప్రమాదకరమైనవి. కనుక అటువంటి వాటికి తావు లేకుండా చేయటం చాల అవసరం. ఈఒక్క విషయంలో గనుక ప్రెసిడెంటు ప్రయత్నం సఫలమైతే ఆయన వియన్నా యాత్ర చిరకాలం జ్ఞాపకం ఉంటుంది.

విజయవాడ 3 వ నెంబరు పోలీసు స్టేషన్

విజయవాడ మే 30

ఇంతవరకు గవర్నరుపేటలో 3 వ నెంబరు పోలీస్ స్టేషన్ లక్ష్మీ టాకీస్ ప్రక్కన ఉంటున్నది. దానిని ఇప్పుడు బస్సుస్టాండుఎదురుగావుండే తాలూకా పోలీస్ స్టేషన్‌ను పునర్నిర్మించి అందులోకి మార్చారు. ఈ సందర్భంలో పత్రికలవారికి అల్పాహార విందు చేశారు. డిప్యూటీ పోలీస్ సూపరింటండెంటు శ్రీ వి.సుదర్శన్, సర్కిల్ శ్రీ షేక్ మహమ్మద్ ప్రభృతులు హాజరైనారు.

శ్రీ ఐ. ఎల్. ఆచార్య కృతజ్ఞత తెలిపారు. (స్వ వి.)

తెనాలి పార్లమెంటు నియోజక వర్గం

తెనాలి, మే 30

మే 19 న తెనాలి తాలూకా కాంగ్రెసు సంఘ కార్యవర్గము సంఘ అధ్యక్షులైన రాళ్ళపల్లి కోటేశ్వరరావుగారి అధ్యక్షతన సమావేశమైనపుడు తెనాలి పార్లమెంటు నియోజక వర్గమునకు కాంగ్రెసు అభ్యర్థిగా యువకులు, విద్యావంతులు, నవసోషలిస్టు సమాజ నిర్మాణాభిలాషులైన శ్రీ కొంగర జగ్గయ్య బి. ఎ. కాంగ్రెసు అభ్యర్థిగా నియమించ వలసినదిగా ప్రదేశ్ కాంగ్రెసు వారిని కోరుతూ అత్యధిక మెజారిటీతో ఒక తీర్మానం చేయబడింది.

దేశ లక్ష్యసాధనకు సిద్ధంచేయబడిన సరిక్రొత్త నావ

స్వతంత్ర పార్టీని గూర్చి శ్రీ జూలూరి ఉపమానం

హైదరాబాద్, మే 30

ఈ మధ్య సికింద్రాబాదు స్వతంత్ర పార్టీ సంయుక్త నియోజకవర్గ శాఖ ఆధ్వర్యాన జరిగిన కార్యకర్తల సమావేశములో, శ్రీ జూలూరి వీరేశలింగము, స్వతంత్ర పార్టీ ఉపాధ్యక్షులు, ప్రసంగిస్తూ, భారతీయులందరు స్వాతంత్ర్య సముపార్జనకోసం ఒకే నావలో, మహాత్మాగాంధీజీ నాయకత్వాన ప్రయాణంచేస్తూ, అనేక కష్ట నష్టాలకు గురిఅయినా కూడా తమ లక్ష్యసిద్ధికోసం, అచంచల విశ్వాసంతో సమరం సాగించారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. చేతుల్లోకి అధికారము రావడంతోనే తమ తమ అస్తిత్వాలను విస్మరించి, గాంధీజీ అడుగుజాడలనే తిరస్కరించి, వేరే పంథాను కాంగ్రెసువారు అనుసరించారు. దీనివలన, కాంగ్రెసు అనే నావ పూర్తిగా దెబ్బతిన్నది. తూట్లు పడి, నీరు లోపలికివచ్చి మునగటానికి సిద్ధంగా వున్నది. ఈ ప్రమాదాన్ని గ్రహించి, రాజాజీ ఆచార్యరంగాజీ మొదలుగాగల అగ్రనాయకులు, మరియొక శక్తివంతమైన, నూతనమైన నావను నిర్మించి, ప్రజలను ఆ క్రొత్త నావలోకి చేర్చటానికి విశ్వ ప్రయత్నము చేస్తున్నారు. దీనికి ప్రజలందరూ కూడా ఉత్సాహంగా తోడ్పడుతూ, ఆ మునిగిపోయే నావనుంచి బైటపడటానికి ప్రయత్నం చేయాలి. ఈ క్రొత్త నావే, స్వతంత్ర పార్టీ నావ, దీనిలోకి చేర్చటానికి దేశమంతా బల్లకట్లు అనేకం వున్నాయి. ఈ సికింద్రాబాదు కమిటీ కూడా అలాంటి బల్లకట్టులలో ఒకటి.

సికింద్రాబాదు, అనేక కార్యకలాపాలకు ఉద్యమాలకు ఆటపట్టయి, తెలంగాణాలో విశిష్ట స్థానాన్ని సంపాదించి, ప్రతి మంచి పనికి ముందడుగువేస్తూ వచ్చినది. అదే విధంగా ఈ స్వతంత్రపార్టీ ఉద్యమానికి కూడా చేయూతనిచ్చి ఈ పార్టీ, బలబడేటందుకు సాధ్యమైనంతవరకు ప్రజలందరూ కృషిచేస్తూ ఈ గౌరవాన్నికూడా సికింద్రాబాదే దక్కించుకోవాలని, ప్రజాసీతానికి విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు.

శ్రీ పి. బాలకృష్ణగారుకూడా, కాంగ్రెసు విధానాలను తీవ్రంగా విమర్శిస్తూ, కాంగ్రెసుపార్టీ కేవలము జమీందారుల, భాగ్యవంతుల పార్టీ అని, స్వతంత్రపార్టీ సామాన్య ప్రజల బాగోగులను చూచుటకై ఏర్పడినదని అందువలన ప్రతి ఒక్క వ్యక్తి స్వతంత్ర పార్టీలోచేరి, బలపరచాలని విజ్ఞప్తి చేశారు. రాబోయేఎన్నికలలో కాంగ్రెసువారు కేవలము డబ్బు పోసుచేసి, ధనంతో గెలవాలని ప్రయత్నంచేస్తున్నారు. కాని, ఎప్పటికి ధనంకంటే ధర్మమే గొప్పది. ఆ ధర్మమే చివరకు జయం పొందుతుంది అన్నారు.

శ్రీ చంద్రశేఖర్, నిత్యానంద్, నారంగ్ కూడా కాంగ్రెసు విధానాలను విమర్శిస్తూ ప్రసంగించారు.

శ్రీ యస్. శంకరయ్య, కార్యదర్శి, వందన సమర్పణలతో, సమావేశము ముగిసినది.

దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీకి స్కాట్లెండ్ "ఇనుపతాడు"

న్యూఢిల్లీ, మే 30

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారానికి స్కాట్లెండ్‌లోని మార్టిన్-బ్లాక్ కంపెనీ 1,08,200 అడుగుల "ఇనుపతాడు"- తీగెలతో తయారైన వానిని- సప్లయ్ చేయనున్నది. అంగుళంనుంచి అయిదు అంగుళాల లావు ఉంటుంది. ఈ యీడు ఇందుకు అవసరమయ్యే ఇనుపతీగెలను స్కాట్లెండ్‌లోని స్పీడ్ వెల్ వైర్ కంపెనీ సప్లయి చేస్తుంది.

మార్టిన్ బ్లాక్ కంపెనీశాఖ ఉపమార్టిన్ బ్లాక్ (వైర్ రోప్స్) లిమిటెడ్ కొద్ది నెల క్రిందటనే భారత దేశంలో ఏర్పడినది. త్వరలో పని ప్రారంభించుతుంది.

నిరాహారదీక్షా విరమణ

మచిలీపట్నం, మే 30

మద్యపాన నిషేధ శాసనము కృష్ణా జిల్లా మండవల్లి గ్రామములో అమలు జరుగుటకు నిరాహారదీక్ష బూనిన శ్రీ నూనెపల్లి మల్లిఖార్జునుడుగారు సదరు గ్రామ గీతాకారులు కల్లునిచ్చుటాటి గెలలను తమంతట తామే నరికివేయుట చేతను గ్రామ పెద్దలు, ప్రజలు ఇంతటి నుండి మద్యనిషేధమును అమలుజరుగునట్లు తగినంత శ్రద్ధతీసుకొందుమని మాటఇచ్చుటచేతను యస్ కైన్ జి, రెవిన్యూ డిపార్టుమెంటువారు కూడా మాటఇచ్చుటచేతను 20-5-61 సాయంకాలము శ్రీ మల్లిఖార్జునుడుగారు తమ నిరాహార దీక్షను విరమించుకొన్నారు.

(స్వ. వి)

చిత్రసీమ

టాగూరు శతజయంత్యుత్సవాలు అమెరికన్ వైస్ ప్రెసిడెంటు పర్యటన విశేషాలు

1961 మే 26 వ తేదీన దేశవ్యాప్తంగా విడుదలచేయబడిన ఫిల్మ్స్ డివిజను వార్తా చిత్రంలో భారత దేశంలోనూ, లండన్, మాస్కోలలోనూ టాగూరు శతజయంత్యుత్సవ విశేషాలు, పొందుపరచబడ్డాయి.

అమెరికా, వైస్ ప్రెసిడెంటు శ్రీ లిండన్ జాన్సన్ భారతదేశ పర్యటన, మహారాష్ట్రలో శ్రీ నెహ్రూ పర్యటన దృశ్యాలు యీ చిత్రంలో చూడవచ్చును.

కలకత్తాలో పంజాబు పోలీసు జట్టుకూ సెంట్రల్ రైల్వే జట్టుకూ జరిగిన బైటన్ కప్పు హాకీ ఫైనల్సు పోటీ దృశ్యాలుకూడా ఇందులో చేర్చబడ్డాయి.

"బోదకాళ్ళు" బోద వ్యాధిపై ఫిల్మ్స్ డివిజను డాక్యుమెంటరీ చిత్రం

భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో ముఖ్యంగా కేరళ, బీహార్, ఒరిస్సా, రాష్ట్రాలలో హెచ్చుగా వున్న భోద వ్యాధిని నిరోధించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ ఫిల్మ్స్ డివిజను "బోదకాళ్ళు" అన్న శీర్షికతో ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని తయారుచేసింది. ఈ డాక్యుమెంటరీ చిత్రం 1961 మే 26 వ తేదీన విడుదల అయింది.

"యుద్ధము-శాంతి" చలన చిత్రంగా నిర్మాణం

"యుద్ధము-శాంతి" అన్న టాల్‌స్టాయ్ నవలను చలన చిత్రంగా తీయటానికి సెర్జీ బొందర్‌చుక్ పనిని ప్రారంభించారు. యువక సినిమా రచయిత అయిన వాసిలీ సోలొవ్యేవ్ దీనికి స్క్రిప్టు వ్రాస్తున్నారు. "మానవుని పాట్లు" అన్న చలన చిత్రాన్ని తీయటంలో బొందర్ చుక్‌కు తోడ్పడిన వ్లాదిమిర్ మొసకోవ్ యీ చిత్రానికి కెమేరామన్‌గా పని చేస్తారు.

"యుద్ధమూ-శాంతి" వర్ణచిత్రంగా మూడు భాగాలలో తీయబడుతుంది. సినీరమాలాగనే కనబడే విధంగా 72-మిల్లీమీటర్ ఫిలిమ్‌పైన చిత్రం తీయబడుతుంది.

వచ్చే జనవరినుండి నిర్మాణం ప్రారంభమవుతుంది. చిత్రం మూడు భాగాలూ ఒకే సమయంలో షూట్ చేయబడుతాయి.

సెర్జీ బొందర్‌చుక్ 13 సంవత్సరాలక్రితం ఇంకా సినిమా కళా విద్యా సంస్థలో విద్యార్థిగా ఉండగానే చలన చిత్ర రంగంలో ప్రవేశించారు. అలెగ్జాండర్ పెదయేవ్ నవల "యువక యోధులు" అన్న చిత్రంలో సెర్జీ జిరాసిమోవ్ ఈయనకు ముఖ్యమైన పాత్ర యిచ్చారు.

అది మొదలుకొని బొందర్‌చుక్ పది చలన చిత్రాలలో నటించారు. షేక్స్ పియర్ నాటకం "ఒథెల్లో" ఆధారంగా తీయబడిన చలన చిత్రంలోనూ, చెకోవ్ కథ "గ్రాస్ హూపర్" ఆధారంగా తీయబడిన చలన చిత్రంలోనూ ఆయన అద్భుతంగా నటించారు.

"మానవుని పాట్లు" అన్న చలన చిత్రంలో బొందర్‌చుక్ పేరు తారాపథాన్నందుకొన్నది. దానికి ఆయనే దర్శకత్వం వహించి, ఆయనే ప్రధాన భూమికను కూడా నిర్వహించారు.

"తుఫానుల గ్రహం"

లెనిన్‌గ్రాడ్ ఫిల్మ్స్ స్టూడియో శుక్రగ్రహానికి ప్రయాణం గురించి "తుఫానుల గ్రహం" అనే కాల్పనిక విజ్ఞాన చలన చిత్రాన్ని నిర్మిస్తూంది. దీని కథకు శుక్రగ్రహానికి సోవియట్ రాకెట్ ప్రయాణం ఆధారం. మానవుని అంతరిక్ష యాత్ర గురించిన అద్భుత దృశ్యాలిందులో వుంటాయి

కర్నూలు-కడప కాలువ తూము

మే 20 న శ్రీనివర్తి వెంకటసుబ్బయ్యచే ప్రారంభింపబడిన వైనం

నంద్యాల, మే 30

నంద్యాలలో స్థాపించబోవు చెక్కెర ఫ్యాక్టరీని ఫలవంతము చేయుటకై తలపెట్టిన ప్రణాళికకు అనువుగా నంద్యాల పరిసర ప్రాంతములలో చక్కెర పంటకు కావలసిన 13 వేల ఎకరములకు నీటిని సరఫరా చేయుటకు కర్నూలు-కడప కాల్వ 108/1 మైలుపద్ద ఒక పెద్ద తూముకు మే 20 న శంకుస్థాపనచేస్తూ శ్రీనివర్తి వెంకటసుబ్బయ్య ఎం. ఎల్. సి. గారు రాయలసీమలో క్షామ పీడిత ప్రజల ఆర్థికాభివృద్ధికి ఎంతో తోడ్పడగల దని తమ దృఢ నమ్మకాన్ని వెల్లడించినారు.

కర్నూలు-కడప కాల్వ లోకలైజేషన్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీయరు శ్రీ శివరామయ్యగారు ఈ సందర్భములో స్వాగతము పలికారి. ఇంజినీయరుగారు మాట్లాడుతూ ప్రస్తుతము తలపెట్టబడిన తూము కెనాలు బెడ్ రెగులేటరుకు కొంచెము ప్రక్కన నుండునని, నిర్మాణములో నున్న బెడ్ రెగులేటరు పనిరు. 107,000 లతో పూర్తి అయిన పుడు చక్కెర పంటకు విడి నెలలలో కూడా నీరు అందుబాటులో నుండునని తెల్పిరి. కెనాలుకు అధికముగా అభివృద్ధి పనులు అంతటా చురుకుగా సాగుతున్నాయని రైతులు కూడా తరి సాగుకు ఎంతో నుత్సాహముగా ముందుకు వస్తున్నారని తెల్పిరి ప్రస్తుతము తలపెట్టబడిన తూమువల్ల లోగా రైతులు పొందుతున్న లాభంద్రులు తొలిగిపోవునని, నూనెపల్లె కాల్వపైన ఈ తూము నిర్మాణము కడపటిదిని యందువల్ల సుమారు ఆరు పల్లెలకు చెరుకు పంటకు కావలసినంత నీరు లభ్యమగునని తెల్పిరి. ఈ తూమువలన నూనెపల్లి, మూలసాగరము, కానాల, చాడిచేవుల, పునులూరు, మిట్నాల మరియు బ్రాహ్మణపల్లె గ్రామాలకు చెందిన 13000 ఎకరములకు చెరుకు పంటకు నీటివసతి కల్గును.

శ్రీనివర్తి వెంకటసుబ్బయ్యగారు ప్రసంగిస్తూ కర్నూలు-కడప కెనాలు సుమారు ఒక శతాబ్దము క్రిందట నిర్మింపబడి కొన్ని సహజమైన లోటుపాట్ల వల్ల 1500 క్యూసెక్కుల నీరు మాత్రమే పారుటకు వీలుండెననియు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వములు దీని అభివృద్ధికి గానురు. 4 కోట్లు మంజూరుచేసి పనులను జరిపించుచున్నందున తమ కృతజ్ఞతను తెల్పిరి. తుంగభద్రకు నుంకేసులవద్ద ఆనకట్టను దృఢతరముగావించి, ఫాలింగు షట్టర్లను అమర్చినందున ప్రస్తుతము 3000 క్యూసెక్కుల నీరును కెనాలులో ప్రవహింప చేయడమైనదని తెల్పిరి. కెనాలు పొడపునా సిమెంటు లైనింగు చేయబడినందున హెచ్చు నీరు వచ్చుటకు వీలైనది. కర్నూలు-కడప కెనాలు గ్రామాలలో రైతులు ఆర్థికంగా అభివృద్ధి పొందుచున్నారనిరి. ఉదాహరణగా చాపి రేవుల గ్రామములో లోగడ 120 ఎకరాలు మాత్రమే రిజిష్టరయిన తరి ఆయకట్టు వుండినది. కెనాలు అభివృద్ధి పనులు జరిగిన తర్వాత అయకట్టు 2000 ఎకరములకు పెరిగినది. తలపెట్టబడిన దక్కెర ఫ్యాక్టరీ నిర్మాణము ఫలించినట్లయిన 14000 ఎకరములు చెరుకుపంటకు కావలసిన భూమి తయారగుటకు సందేహములేదని, త్వరలోనే ఫ్యాక్టరీ నిర్మాణము జరుగగలదని తను ఆశను వెల్లడించిరి. రైతులు సుఖసంపదలతో జీవించుటకు ఎంతో తోడ్పడగలదని తెల్పిరి. ఇంజినీయర్లు చేయు అమోఘమైన సేవలవల్ల జాతి సంపద అభివృద్ధికి కారకులైనారని ఇంజినీయర్ల ప్రతిభను కొనియాడిరి.

ఈ శంకుస్థాపనోత్సవములో "జనహిత" సంపాదకులు శ్రీ మగదల రామచంద్రరావు యితర ప్రముఖులు కూడ పాల్గొన్నారు.

జడ్‌చర్ల యువకమండలి సర్వసభ్య సమావేశం

జడ్‌చర్ల, మే 30

జడ్‌చర్ల యువకమండలి సర్వసభ్య సమావేశము శ్రీ ఎ. వెంకట్రావు పంచాయతి సమితి ఉపాధ్యక్షులవారి అధ్యక్షతలో జరిగినది. యువకమండలి అధ్యక్షులు శ్రీ జి. వెంకట్రావు, ఉపాధ్యక్షులు శ్రీ వి. క్రిష్ణయ్యగారు, ప్రమాణ స్వీకారము చేసిరి. శ్రీ ఎ. భీమయ్య ఎస్. ఇ. ఓ. పి. ఎస్. బ్లాక్ జడ్‌చర్లగారు దేశ పునర్నిర్మాణములో యువకుల బాధ్యత విషయములో విపులముగా ప్రసంగించిరి. శ్రీ ఎ. వెంకట్రావు తమ అధ్యక్షోపన్యాసములో అందరి సహకారముతో దేశాభివృద్ధికొరకు యువకులు ముందుకు రావల్సిందిగా ప్రోద్బోధించారు. శ్రీ జి. వెంకట్రావు యువకమండలి అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపిరి. దాదాపు (40) యువకులు ఈ సమావేశములో పాల్గొనిరి.

ఢిల్లీలో అమెరికన్ పాఠశాల భవనం

రాయబారి గాల్‌బ్రేత్ చే శంకుస్థాపన

న్యూఢిల్లీ, మే 30

చాణుక్యపురిలోని అమెరికన్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన భవనానికి అమెరికన్ రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ యీ మధ్య శంకుస్థాపన చేశారు. స్కూలు గవర్నింగ్ బోర్డు వైర్మన్ పదవి నుంచి విరమిస్తున్న డాక్టర్ డగ్లస్ ఎన్స్ మింజర్, నూతనంగా ఆ పదవి స్వీకరిస్తున్న జాన్ ఫోబ్స్, వాస్తు శిల్పి జోసఫ్ ఎలన్ స్టీన్ కూడా ఉత్సవంలో పాల్గొన్నారు.

తొలి బకెట్ కాంక్రీటుతో వెండి నాణాలను కూడా పాతేసే సాంప్రదాయకంగా శంకుస్థాపనోత్సవం జరిగింది. భారతీయ అమెరికన్ నాణేలు, స్టాంపులు, వార్తా పత్రికలు గల ఉక్కు పేటికపై కాంక్రీటు బొక్కెనను శ్రీ గాల్‌బ్రేత్ పెడుతూండగా పాఠశాల విద్యార్థులు కరతాళ ధ్వానాలు చేశారు.

ఆ నూతన పాఠశాల భవనం నిర్మించే రాజస్థానీ కార్మిక స్త్రీ, పురుషులకు రాయబారి మిఠాయిలు పంచిపెట్టారు.

జనపథ (నూ ఢిల్లీ) లోని టాజ్ బారక్సులో తొమ్మిదివేళ్ళనాడు అమెరికన్ ఇంటర్నేషనల్ స్కూలు ప్రారంభ మయింది. అప్పుడు దానిలో 12మంది విద్యార్థులు మాత్రమే ఉండేవారు. ఈనాడు భారతీయ అమెరికన్ విద్యార్థులు మొత్తం 200 మందిగల సంపూర్ణ విద్యా సంస్థగా ప్రవర్ధమానమయింది. 16 మంది అంతర్జాతీయ ఉపాధ్యాయులు అందు పనిచేస్తున్నారు.

వచ్చే ఏడాది నూతన భవన నిర్మాణంలో తొలి ఘట్టం పూర్తిఅయినాక, అమెరికన్ పాఠశాలలో కొంతభాగం అందులోనికి మారుతుంది.

ఈ పాఠశాల భవన నిర్మాణ పథకానికి పి. ఎల్. 480 నిధి నుంచి 25 లక్షల 80 వేల రూపాయలు మంజూరు చేశారు.

అమెరికా రాయబార కార్యాలయం వెనుక భాగాన 6.2 ఎకరాల స్థలాన్ని చౌక ధరకు భారత ప్రభుత్వం పాఠశాలకు ఇచ్చింది.

సూఢిల్లీ సంస్థ ఓరియంటల్ బిల్డింగ్ అండ్ ఫర్నిషింగ్ కంపెనీ అభవనాన్ని నిర్మించే బాధ్యత వహిస్తున్నది.

ఆ నూతన భవనంలో 400 మందికి పైగా విద్యార్థులకు చోటు ఉంటుంది. దానిలో ప్రత్యేకంగా నాలుగుఎయిర్ కండిషండ్ భవనాలు ఉంటవి. 1-4తరగతుల ఎలిమెంటరీ స్కూలు: 5-8 తరగతుల మిడిల్ స్కూల్; 9-12 తరగతుల హైస్కూలు, కిండర్ గార్టెన్, లైబ్రరీ, మ్యూజిక్ రూమ్, అడిటోరియమ్, జిమ్నాసియమ్ (వ్యాయామశాల మొదలైనవి ప్రత్యేక భవనం విద్యార్థులందరి ఉపయోగార్థంవేరుగా ఉంటుంది.

మారుతున్న విద్యా పరిస్థితుల ననుసరించి స్థలాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ధ్యేయంతో ఈ పాఠశాల భవనాన్ని రూపొందించారు. భవన నిర్మాణంలో మార్పులు చేయకుండా భవన భాగాల్లో గదులను పెద్దవిగాను, చిన్నవిగా మార్చుకో వీలవుతుంది.

నొప్పిలేని ఆపరేషన్

మాస్కో, మే 30

ఆపరేషన్ జరిగిన తరువాత రోగి బాధపడడం తప్పనిసరి అని ఇటీవల వరకూ భావించబడేది. ఈ సమస్యను గురించి ఆచార్య పెట్రోవ్‌స్కీ అనే మాస్కో శస్త్ర వైద్య శాస్త్రవేత్త చాల కాలంగా పరిశోధన జరిపి, ఒక కొత్త ఔషధం వాడడం మొదలుపెట్టేరు. దీనివల్ల రోగికి ఆపరేషన్‌లో గానీ, ఆ తరువాతగానీ బాధపడడు.

సాధారణంగా రోగికి మత్తుమందు ప్రభావం తొలగిపోగానే నొప్పి ఆరంభమవుతుంది. దీనిని తొలగించడానికి మార్ఫీను సైట్రిస్ ఆక్సైడ్ వుపయోగించబడుతూంది. అది నిరపాయకరమైనది. ఈ మత్తుమందు కొత్తదేమీ కాదు, కాని ఆపరేషన్ జరిగిన తరువాత నొప్పిని పోగొట్టడానికి యిప్పుడిది ఉపయోగించబడుతూంది.

వింతలు : విశేషాలు

పన్నులమ్యూజియం

పన్నులు, పన్నుల వసూళ్ళు వాటిని ఎగగొట్టే పద్ధతులు, వివిధ దేశాలలోనూ చిరకాలంగా విధిస్తూ వచ్చిన రకరకాల పన్నులు మొదలయిన చిత్రమయిన విషయాలు తెలియచేసే మ్యూజియం ఒకటి జర్మనీలో వుంది.

సుప్రసిద్ధ కవి, రచయిత అయిన గోథే, వీమార్ అనే జర్మన్ రాజ్యానికి ఆర్థిక మంత్రిగా వుండేవాడన్న సంగతి చాలా కొద్ది మందికి మాత్రమే తెల్సు. ఆతడు 1785 లో ఆర్థిక మంత్రిగా వున్న రోజులలో పన్నుల గురించి యిలా నిర్వచించాడు "పన్నులు, పాలకులు రాజ్యాన్ని సుస్థిరముగా, ప్రశాంతంగావుంచి ప్రజలను సంరక్షించడంకోసం విధించేసుంకాలు. ప్రజలు బాధలకు గురి అవకుండా చూసి ప్రజా సంక్షేమానికి ఇవి ఉపయోగపడతాయి. వీటిని చాల న్యాయంగా సమభావంతో విధించాలి" అని నిర్వచించాడు.

ఈ నిర్వచనానికి ప్రతికూలమైన పద్ధతిలో నాలుగు వేల ఏళ్ళ క్రితం పన్నులు వసూలు చేస్తున్న శిలా ఫలకం ఒకటి మెంఫిస్ నగరం దగ్గర దొరికింది. దీనినిబట్టి చూస్తే, పన్నులు వసూలు చేసే అధికారి సమక్షములో, పన్నులు యిచ్చేవారు మోకాళ్ళ మీద నిల్చుని వాటిని దాఖలు చేసుకోవాలి అలా చేయనివారిని రెవిన్యూ అధికారి తాబేదార్లు కొట్టి, తిట్టి మోకాళ్లమీద నిలుచోపెట్టేవారు. గోథే నిర్వచనం, ఈ శిలా ఫలకం ఇవి రెండూకూడా యీ పన్నుల మ్యూజియంలో చూడవచ్చు. ఈ మ్యూజియం ఫెడరల్ జర్మన్ రిపబ్లిక్‌లోని "ఫ్రాంక్ఫర్ట్" నగరములో వుంది. ఈ నగరం దక్షిణ

టీచర్స్ సర్టిఫికెట్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 30

తెలంగాణా సిబ్బంది ప్రకారం గత ఏప్రిల్‌లో జరిగిన టీచర్స్ సర్టిఫికెట్ (నాన్ బేసిక్) పరీక్షలఫలితాలు దిగువ ఇవ్వబడుతున్నాయి:

థియరీ

ద్వితీయ: 31 3 40 2 50 2 3 4 72 3 4 5 8 81 2 3 5 6 7 8

తృతీయ: 1 2 3 4 5 7 8 9 10 2 4 5 6 8 20 1 2 3 4 6 7 9 34 5 6 8 44 6 7 8 9 51 5 9 60 2 4 5 6 7 9 70 1 6 9 84 9 92 3 4 5 6 7 8 9 102 3 4 6 7 9 110 1 3 4 6 8 9 120 1 3 4 6 8.

ప్రాక్టికల్స్

ప్రథమ: 20 3 33 4 9 40 50 67 71 3 5.

ద్వితీయ: 1 4 5 10 1 6 8 21 2 4 5 6 7 9 30 1 5 6 7 9 42 3 4 5 6 7 8 9 51 2 3 4 5 6 7 8 9 60 1 2 3 4 5 9 70 4 8 9 81 2 3 4 5 6 7 8 9.

తృతీయ: 2 3 7 8 9 12 4 5 66 72 6 7.

కాన్‌బెర్రా ప్రారంభప్రయాణం

2250 మంది ప్రయాణీకులు

పట్టేనౌక

న్యూఢిల్లీ, మే 30

కోటి అరవైలక్షల పౌన్లు ఖర్చుతో నిర్మించిన 45వేల టన్నుల ప్రయాణీకుల నౌక "కాన్‌బెర్రా" ప్రారంభ ప్రయాణము జూన్ 2వ తేదీన జరుగుతుంది. ఆస్ట్రేలియా, పసిఫిక్ ప్రాంత మార్గములో యీ నౌక నడుస్తుంది. 2250 మంది యీ నౌకలో ప్రయాణము చేయవచ్చు. మామూలుగా పట్టే కాలంకంటే యీ నౌకలో వారము రోజులు ముందుగా గమ్యస్థానము చేరవచ్చు.

ఈ దిగువ నంబర్లవారు ఆయా సబ్జక్టుల్లో డిస్టింక్షన్ పొందారు:

3 (హిస్టరీ ఆఫ్ ఎడ్యుకేషన్, స్పెషల్ సబ్జెక్టు)
40 (స్పె. స)
50 (హి. ఎ. స్పె. స)
53 (స్పె. స)
54 (స్పె. స)
78 (స్పె. స)
6 13 17 19 32 68 80 నంబర్ల వారి ఫలితాలు నిలిపివేయబడ్డాయి.

AIR BREAK
HAND OPERATED
STAR-DELTA STARTERS

"MEI" STAR/DELTA STARTERS HAS BEEN DESIGNED TO PROVIDE AN EFFICIENT CONTROL FOR MOTORS UPTO 20 H P (30 AMPS) AT 400 VOLTS. THEY ARE MODERN IN DESIGN AND HAVE SPECIAL FEATURES BRIEFLY ENUMERATED ABOVE.

Industrial & Agricultural Eng. Co. (Hyd.) Ltd.
Phone: 34481 Gunfoundry HYDERABAD (A.P.) Grams: "PUMPS"
Associated Orfices at: BOMBAY, CALCUTTA, BANGALORE, MADRAS & NEW DELHI.

వైశ్య బ్యాంక్ లిమిటెడ్
(షెడ్యూల్డ్ బ్యాంక్) (స్థాపితం 1930)

రిజిష్టర్డ్ ఆఫీసు: వైశ్యబ్యాంక్ లిమిటెడ్., ఎవెన్యూరోడ్, బెంగుళూరుసిటీ

* ఫిక్స్‌డ్ డిపాజిట్లు అంగీకరించబడును మరియు వడ్డీ 1 సం॥ నుండి 5 సం॥ వరకు 4½ నుండి 5½ శాతం యివ్వబడును.
* సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ ప్రారంభించనైనది మరియు వడ్డీ సంవత్సరమునకు 3½ శాతం.
* సుమారు సంవత్సరమునకు 5% వడ్డీ వచ్చే 3 సంవత్సరముల నగదు సర్టిఫికెట్లు యివ్వబడుచున్నవి.

బంగారు నగలు మరియు వ్యాపార సరకులపై అడ్వాన్సు చెల్లించబడును.
వివరములకు మా స్థానిక కార్యాలయములతో సంప్రదించండి:

సికింద్రాబాద్ బ్రాంచి: జనరల్ బజార్.
హైదరాబాద్ బ్రాంచి: విక్టోరియా హోటల్ సమీపమున, ఆబిడ్ రోడ్.

కావ్యానికి డిగ్రీల కొలబద్ద

శ్రీ పంగనామముల రామచంద్రరావుఅభిప్రాయాలు

గుంటూరు, మే 30

గుంటూరు అరండల్‌పేట ఆంజనేయస్వామి ఆలయములో కొలది మంది రసజ్ఞుల యెదుట శ్రీ పంగనామముల రామచంద్రరావు తమ కావ్యాలలోని ఒక సన్నివేశమును భావము వివరించుచు 24వ తేదీన వినిపించిరి. తరువాత కొంతసేపు శ్రీరామచంద్రరావు ఇట్లు ముచ్చటించిరి. "కొంత కాలము కవిత్వ రచనలలోని రకముల పరిశోధించి ఒక కొలబద్ద నేర్పరచుకొంటిని. దానిపైన 60 నుండి 70 వరకూ డిగ్రీలుండును. ప్రౌఢత్వము, మార్దవము, సౌందర్యము, గేయత్వము అనెడి సాలుగు గుణములును ఒకటిగూడ లోపింపకుండ గన్పడిన ప్పుడే కావ్యము రసజ్ఞులచే పలుసారులు చదివించును. అట్లు చేయని కావ్యమునకు విలువ తక్కువని నా తలంపు. సాధారణముగా ఆ నాలుగు గుణములు సమ భాగములుగా ఉండవు. వాని లో సౌందర్యమనునది పూర్వజన్మ సుకృతముచేతనే సాధ్యం సౌందర్యము మిక్కుటమగునప్పుడే కావ్యము 65 డిగ్రీలో పడినదని చెప్పవచ్చును. మొదటి తరగతి కావ్యాలు 65, 66 డిగ్రీలోను, రెండవరకపు కావ్యాలు 64 నుండి 67 డిగ్రీలోపలను, మూడవరకపు కావ్యాలు 68 నుండి 68 డిగ్రీలోపలను ఉండును. ఈ మూడు రకాల కావ్యాలును రసజ్ఞులచే పలుసారులు చదివించును. ఎంత మధురములైనను ప్రౌఢత్వమనెడి గుణము లోపించుటవలన ఫిరదౌసీ వంటి కావ్యాలు 64 డిగ్రీదాటలేవు. ఆముక్త మాల్యదలు రామాయణ కల్పవృక్షాలవంటివి 68 నుండి ప్రారంభమై 70 గూడ దాటిపోయినవి. రసజ్ఞులలో అనేకులు ఆరెండు రకాల రచనలను పలుసారులు చదువుటలో జంకుటకు కారణమదియే. 63-68 డిగ్రీ కావ్యమును "ఎదురీత"ను నేను వ్రాయుచున్నాను. దానిని పలుసారులు చదివింపగలననియు దానితో వందల యేండ్లు జీవింపగలననియు నానమ్మిక. నాతో బాటుజీవింపజేయుటకై ఎవరికైనను ఆరుగురను తీసికొనదలచి నాకావ్యములను సభలలో వినిపించుచున్నాను. నా గ్రంథాలను శాశ్వతముగా ప్రచారము చేయుచు వాని అమ్మకమువలన వచ్చుడబ్బులో కొంత పేదలకు అన్నదానమునకై వినియోగించునట్లు చేయుటకై ఒక ట్రస్టును ఏర్పరుప బోవుచున్నాను."

యం. జి. హైస్కూలులోని ఉపాధ్యాయుడు శ్రీ బి. పౌచ్. రామలింగయ్య వందన సమర్పణ చేసిరి.

ఆడ డాక్టరులేని ప్రసూతి వైద్యశాల

మానుకోటలో

(మా విలేఖరి)

మానుకోట, మే 30

స్థానిక ప్రసూతి వైద్యశాలలో గత జూన్ మాసమునుంచి ఆడ అసిస్టెంట్ సర్జన్ బదిలీఅయి వెళ్ళినందున ఆపదవికి ఖాళీ యేర్పడింది దానిని భర్తీ చేయడానికి యింతవరకు ఎవరినీ నియమించటము జరుగలేదు.

గడచిన కొలది సంవత్సరాలనుంచి ఆస్పత్రిలో యేదో ఒక పదవి ఖాళీగానే వుంటున్నది. వెనుక ఆడ అసిస్టెంట్ సర్జన్ యిక్కడ ఆస్పత్రి పూర్తి బాధ్యత స్వీకరించి వుండే సమయములో ఆమె మొగరోగులు వుండే వార్డును కూడ పర్యవేక్షించవలసి వచ్చేది. వైద్యాధికారి హోదాలో వుండే వ్యక్తి రెండుచోట్ల ఉద్యోగ విధులను నిర్వహించటములో అనేక యిబ్బందులకు గురికావలసి వస్తున్నది ఈ పరిస్థితులనుబట్టి ఆడ అసిస్టెంటు యిక్కడ వుండటము చాల అవసరమని తోస్తున్నది. ముఖ్యముగా యీ ప్రాంతాలకు చెందిన ఆడరోగులు మొగ వైద్యునివద్దకు వెళ్ళి సలహా పొందటానికి విడియపడే స్థితికి చెందిన వారగుటచే వారు యీ వైద్యశాలలో ఈ కారణాన చెప్పుకోతగినంత వైద్య సౌకర్యము పొందలేక పోవటము జరుగుచున్నది.

మానుకోట తాలూకా కేంద్రమే కాక చుట్టు ప్రక్కల 150 గ్రామాలకు కూడలిప్రదేశంగా వున్నందున ఇక్కడి ఆసుపత్రికి ఆయాగ్రామీణులు వైద్య చికిత్స పొందుటకు రావటము సంభవిస్తున్నది. ఈ వైద్యశాలలో వైద్యుల కొరత తరచు తలెత్తుతూ వుండటం చేత వారు నిరాశానిస్పృహలకులోనవుతున్నారు. పొరుగు వైద్యశాలలలో వైద్యుల కొరత ఎప్పుడు తీరుతుందని ఎదురు చూస్తున్నారనటములో అతిశయోక్తి యేమీలేదు.

తోరూరు గ్రామములో

నిర్బంధ ప్రాథమిక విద్యాగోష్ఠి

నిర్బంధ ప్రాథమిక విద్యావధికముపై ఈ నెల 27న తోరూరు గ్రామములో జరిగిన నెల్లికుదురు పంచాయతీ సమితికి చెందిన పంచాయతీల అధ్యక్షులు ఆయా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులసంయుక్తగోష్ఠి సమావేశానికి వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. వేంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. గ్రామాలలోని స్కూళ్ళకు వెళ్ళే వయస్సుగల పిల్లలున్న తలిదండ్రులతో డ్యాటు లేనిదే యీ పథకము అమలు జరపటము సాధ్యము కాదన్నారు. దీనిని కార్యరూపంలోకి తేవడానికి గ్రామ పంచాయతీల అధ్యక్షులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంయుక్తముగా కృషిచేసి బడికి వెళ్ళే యీడుగల బిడ్డలున్న తలిదండ్రుల పేర్ల పట్టికలను తయారు చేయాలని సలహా యిచ్చారు. తరువాత స్కూళ్ల డిప్యూటీ ఇనస్పెక్టరు శ్రీ ఖీంరెడ్డి, విద్యాపథకములో పేర్కొన్న అంశాలను గురించి సమావేశములో జరిగిన చర్చలో పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వేంకటేశ్వరరావు యిటీవల నిర్బంధ ప్రాథమిక విద్యపై ఢిల్లీలో జరిగిన గోష్ఠి సమావేశములో రాష్ట్ర విద్యాశాఖ తరపున అధికార ప్రతినిధిగా పాల్గొన్న విషయము పాఠకులకు తెలిసినదే.

బాలిరెడ్డిపాలెం సమితి

కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిచే ప్రారంభింపబడిన వైనం

నెల్లూరు, మే 30

నూతనముగా యేర్పాటు చేయబడిన బాలిరెడ్డిపాలెం పంచాయత్ సమితికి కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి మే 24 న ప్రారంభోత్సవము జరిపారు. బాలిరెడ్డిపాలెంలో మంత్రి విద్యుత్తును గూడ ప్రారంభించారు.

మంత్రి యిచటికి రాగానే స్థానిక నాయకులు స్వాగతముచెప్పి పూలదండలతో సభావేదికకు తీసుకవెళ్ళారు.

బాలిరెడ్డిపాలెంలో నేడు ఏమిజరుగుచున్నదో అదే 15 ఆగస్టు 1947 న ఢిల్లీలో జరిగిందని శ్రీ గోపాల్‌రెడ్డి చమత్కరించారు. ఆవాడు బ్రిటిష్ వారి నుండి భారతీయులు ప్రభుత్వాన్ని హస్తగతము చేసుకున్నారు. నేడు బాలిరెడ్డిపాలెం ప్రజలు ప్రభుత్వము నుండి అధికారాన్ని గ్రహిస్తున్నారని అన్నారు శ్రీ గోపాలరెడ్డి. ఇపుడు ప్రజారాజ్యము స్థాపింపబడింది. పాలుచు ప్రజలను చేరునది లాంటిది ప్రభుత్వము అని ఆయన అన్నారు.

బ్లాకులోని 88 గ్రామాలు సర్వే చేయబడి వాటి అవసరాలు తెలుసుకోబడినవని, వ్యవసాయ ప్రణాళికలు, గ్రామ పంచవర్ష ప్రణాళికలు సిద్ధము చేసి ప్రభుత్వానికి సమర్పించబడినవని, వ్యవసాయాభివృద్ధికై రు. 2 వేలు వెచ్చింపబడినవని, తక్కావి ఋణాలాక్రింద రు. 4 వేలు పంపకము చేయబడినవని, నూతన బావుల సబ్సిడీలుగా రు. 29,250 రైతులకివ్వబడినవని బి. డి. ఓ తన నివేదికలో చెల్లడించాడు.

శ్రీయుతులు ఏ. సంజీవరెడ్డి, అంజప్ప, ఎన్. చంచురాంనాయుడు యీ సందర్భమున ఉపన్యసించారు. శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి సభారంభమున మంత్రికి స్వాగతము చెప్పారు.

కాంగో పార్లమెంటు ఎక్కడ సమావేశం కావాలి?

సమితికి తేలని అంశం:

హామర్షెల్డు ప్రస్తావన

న్యూయార్క్, మే 30

కాంగో నాయకులంతా హాజరయ్యేట్లుగా కాంగో పార్లమెంటు సంపూర్ణ సమావేశాన్ని అనుమతించడానికి ముందు ఒక సాధారణాంగీకారం సాధించడం అత్యవసరమని ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి హామర్షెల్డు నిన్న విలేఖరుల గోష్ఠిలో అన్నాడు.

దాదాపు ఏడాది కాలంలో హామర్షెల్డు పాల్గొన్న విలేఖరుల గోష్ఠి యిదే.

రష్యా వర్గం కాంగో ప్రధానిగా గుర్తించిన లుముంబా అనుకూల నాయకుడు పీరియంబెల్ రాష్ట్ర ప్రధాని అగు అబాసీ గిజెంగా కోరినట్లు భద్రత దృష్ట్యా కామినాలో కాంగో పార్లమెంటు సమావేశావకాశాన్ని హామర్షెల్డ్ కాదనలేదు.

ఇటు లియొపాల్డువిల్ లోని కాంగో నాయకులు అటు స్టేన్లివిల్ లోని కాంగో నాయకులూ కూడా కాంగో పార్లమెంటును సమావేశ పరచాలంటున్నారు గాని ప్రతివారికీ వారి వారి షరతులు కొన్ని ఉంటున్నాయని హామర్షెల్డు అన్నాడు. కామినా ప్రాంతంలో బలమైన సమితి స్థావరం ఉంది. సమితి స్థావరం ఉన్నచోట పార్లమెంటు సమావేశం కావడం అంత మంచిదికాదు. అయినా భద్రత దృష్ట్యా అంతమంచి ప్రదేశం ఇంకొకటి ఉండదు అని ఆయనఅన్నారు. పోనీ కసావుబూ కోరినట్లు లియొపాల్డువిల్ లో పర్యాటకు ప్రయత్నిస్తున్నారా అన్న ప్రశ్నకాయన లేదు అన్నాడు.

ఎవియన్ చర్చల ప్రగతి

జెనీవా, మే 30

ఫ్రెంచి ప్రభుత్వాధికారులతో ఎవియన్‌లో సాగుతున్న అల్జీరియా జాతీయ విముక్తి ఫ్రంట్ ప్రతినిధుల చర్చలు సాధారణ ధోరణిని అధిగమించి నిస్పష్టాంశాల పరిశీలన స్థాయికి చేరుకున్నాయని ఫ్రంట్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

గత రాత్రితో యీ ఎవియన్ చర్చల సందర్భంగా 5 సమావేశాలు పూర్తయ్యాయి.

ఈ సమావేశాలన్నింటి విషయములోనూ కూడా ఉభయ పక్షాల వారూ ఎట్టి సమాచారాన్ని బయల్పరచక మౌనం పాటిస్తున్నారు.

అల్జీరియా స్వయం నిర్ణయాధికారాంశం నిన్ననే పరిశీలనకు చేపట్టబడిందట.

కడప జిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీ ఉద్యోగులకు క్రొత్త వేతనాలు

కడప, మే 30

కడప జిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీ వారు తమ గ్రంథాలయ నిబంధికి మొదటినుండి యింక్రిమెంట్సు యిచ్చి 1-11-58 నుండి క్రొత్త వేతనములను, ఈ క్రింద కనుపరచిన మేరకు, మంజూరుచేసి 31-1-61 వ తేది వరకు అరియర్సు లెక్కకట్టి సగం మొత్తమును 30-9-1961 న యిచ్చివేసినారు. ఫిబ్రవరి నుండి క్రొత్తజీతములు యివ్వబడుతున్నవి. మిగతసగం మొత్తము త్వరలోనే యివ్వబడును.

1 వ గ్రేడు లైబ్రేరియన్ రు. 150-7 1/2-210-10-300 2 వ గ్రేడు లైబ్రేరియన్ రు. 90-4-110-5-150-7 1/2-180. 3 వ గ్రేడు లైబ్రేరియన్ రు. 65-5-125 మరియు అయిదు సంవత్సరములు సర్వీసుచేసిన వారికి 2 వ గ్రేడుకు ప్రమోషన్. క్లార్కుకం. టైపిస్టు రు. 60-3-92-4-120. ఆఫీసు రు. 82-1-60 పూన్ రు. 26-1-40.

దోపిడీ సంఘటనలో భూస్వామి మృతి

సూరత్, మే 30

గత ఆదివారం రాత్రి ధరంపూర్ తాలూకాలోని కిదషాన్ గ్రామంలో ఒక భూస్వామి ఇంటిపై 15 మంది నాయుధులు దాడిచేసి కొంత ఆస్తిని ఒక తువాకిని దొంగిలించుకు వెళ్ళారు. ఈ దోపిడిలో భూస్వామి మంజీచాడు. అతని నౌకరుకు గాయాలు తగిలాయి.

ఎర్రగుంట్లపాలెం సర్పంచ్ తొలగింపు

హైదరాబాద్, మే 30

కడపజిల్లా రాజంపేట తాలూకా ఎర్రగుంట్లకోట పంచాయతి అధ్యక్షులు శ్రీ టి చంద్రశేఖరరెడ్డిని అధికారంనుంచి తొలగిస్తూ ఆంధ్ర ప్రదేశ్ స్థానిక పరిపాలనా శాఖ డైరెక్టరు ఉత్తర్వు జారీచేశారు.

ఎద్దుబండ్లతో ఫైర్ బ్రిగేడ్ శకటం ఢీకొని ముగ్గురి మృతి

గయ, మే 30

ఇక్కడికి 9 మైళ్ల దూరంలో గల చెర్కి అను గ్రామంవద్ద వెడుతు బొంగులు తీసుకుపోతున్న ఎద్దుబండ్లతో ఢీకొని తలక్రిందులైన ఒక ఫైర్ బ్రిగేడ్ శకటలోని ముగ్గురు ఫైర్‌మన్‌లు చనిపోయారు, నల్గురు గాయపడ్డారు.

ఒక అగ్ని ప్రమాదం నిరోధించడానికి యీ శకటం పోతుండగా యీ సంఘటన జరిగింది.

ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ సంక్షేమ సంఘం

శ్రీ సంజీవరెడ్డిపై చేసిన హత్యాయత్నాన్ని నిరసిస్తూ తీర్మానం

హైదరాబాదు, మే 30

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిని హత్య చేయుటకు బెంగాలి యువకుడు చేసిన యత్నాన్ని నిరసిస్తూ, రెడ్డిగారు గండం దాటి బయటపడినందుకు అభినందిస్తూ మొన్న ఇచట కందస్వామి మార్కెట్ వర్కిలో ఆంధ్ర ప్రదేశ్ క్రైస్తవ సంక్షేమ సంఘాధ్యర్యమున యేర్పాటు చేయబడిన సమావేశంలో ఒక తీర్మానము చేయబడింది.

మరో తీర్మానంద్వారా గుల్జారీలాల్ కమిషన్ నియామకాన్ని విమర్శిస్తూ ఆంధ్ర ప్రదేశ్ క్రైస్తవులు రాష్ట్ర ప్రభుత్వానికి 1951 ఒడంబడిక విషయములో సంపూర్ణసహకారమివ్వగలరని, ప్రభుత్వం 1951 ఒడంబడికనే అమలు పరచుటకు పట్టుబట్టాలని కోరబడింది.

క్రైస్తవులు, మహమ్మదీయులు, యితర వెనకబడిన తరగతు వారితో కూడిన ఒక క్రైపాకిక సమాఖ్యమ అల్పసంఖ్యాకుల సమస్యల పరిశీలనకై యేర్పాటు చేయాలని యీ సమావేశం సూచించింది.

మరో తీర్మానంద్వారా శాసనసభలందు క్రైస్తవులకు తగు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ ఎన్నికలలో ఓడినవారిని శాసనమండలులకు ఎంపిక చేయునట్టి ప్రస్తుత పద్ధతులను ఖండించుట జరిగింది

సంఘ ఉపాధ్యక్షులు శ్రీ సి. ఐ. ఆండ్రూస్ యీ తీర్మానాలను ప్రతిపాదించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఏ. ఆదంస్ సంఘ నివేదిక సమర్పించారు. శ్రీయుతులు ఎమ్. జె. జ్ఞాగరాజ్, టి. ఎన్. జయానందమ్ కూడ యీ సందర్భమున ఉపన్యసించారు

కట్టూ ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలని కమ్యూనిస్టులకోర్కె

జబల్పూరు, మే 30

గత రాత్రి జబల్పూర్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగించిన వారంతా రాష్ట్ర సమస్యల్ని ప్రభుత్వము పరిష్కరించజాలక పోతున్నందున ముఖ్య మంత్రి డా॥ కె. ఎన్. కట్టూ ప్రభుత్వం రాజీనామా నివ్వాలని కోరారు.

పాణిబండ వ్యాపారాలు
మెర్స్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజు కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, మే 30

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుంటు బియ్యం	57-00 60-00
గుజ్జలు ,,	61 00 62-00
నెం 19 నెంబర్లు	58-00 63-00
దొడ్డు బియ్యం	54-00 55-50
గర్కలు	52-00 54-00
నానకరాంలు	59-00 63-00
బంగారు తీగెలు	65-50 66-50
గొట్టె బియ్యం	50-00 52-00
24 నెంబర్లు	64-50 66 00
ఎస్. కె. కె. బియ్యం	68 50 69-50
కొత్త సాంబర్లు	65-0 73-00
పాతసాంబర్లు	68-00 75-00
కుసుమబియ్యం	60-50 61-50
పచ్చ జొన్నలు	84 00 85-70
చప్పి జొన్నలు	81-00 84-00
తెల్ల జొన్నలు	38-00 41 00
పసుపు	90-00 108-00
కందులు పెద్దవి	43-00 44-00
కందులు చిన్నవి	38 00 39-00
మినుములు	55-00 58 50
సెనగలు	45 00 47-50
పెసలు	52-00 55-50
పులవలు	85-00 85-50
బెల్లం	28-00 46-00
మింపకాయలు	105-00 175-00
చింతపండు	86 00 95-00
వుల్లిగడ్డ	10 50 14-00
యెల్లిగడ్డ	52-00 70-00
తెల్ల నువ్వులు	185-00 150-00
ఆముదాలు	65-00 67-00
దనియాలు	82 50 91-00
కుసుమలు	50-00 54-00
యిలాతిపల్కు పెద్దది	116-00 120-00
యిలాతిపల్కు సం॥1కి	82-00 90-00
బన్‌సిగోధుమలు	54-00 58-50
శర్బతి గోధుమలు	45-00 51-00
పత్తిగింజలు	33-00 33-00
కందిపప్పు పెద్దది	57-00 59-00
కందిపప్పు చిన్నది	52-00 54-00
సెనగపప్పు	48-00 55-00
మినుపపప్పు	75-00 77-00
పెసరపప్పు	72-00 76-00
పల్కునూనె 10 కిలో	21-69 21-75
కల్నిపిండి	25-50 25-75
అనుములు	34-00 40-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును తెప్పించుకోగలరు.

లేఖిని

కరీంనగర్ - హుసునాబాద్ బస్సురూటు యథార్థవిషయాలు అయ్యా!

కరీంనగర్ - హుసునాబాద్ బస్సు ప్రయాణీకుల యిక్కట్లు అని, పొట్లపల్లి కావురస్తుడు శ్రీ వి. రాంరెడ్డిగారు నూతనముగ బస్సు నడిపే వారి యథార్థ విషయాలు తెలుకుండ ప్రచానందుంకు నిజమయినవిషయాలు పాఠక లోకానికి తెలుపవలసిన అవసరమెంతేని కలదు.

హుసునాబాద్ - కరీంనగర్ రూటును శ్రీ వి. శ్రీనివాసరెడ్డిగారు (హనుమకొండ సుమారు 32 మైళ్ళు) స్వయముగ స్వంత డబ్బుతో బాట బాగుచేయించి 1950 నుండి సుమారు పది సంవత్సరాలు బస్సు నడిపించారు. రెండవబస్సు కూడ క్రిందటి ఒక సంవత్సరమువరకు నడిపిరి. కాని తరువాత రెండు బస్సు పర్మిట్లు రద్దు చేయబడినవి.

హుసునాబాదు - కరీంనగర్ బస్సు రూటుపైన, ఒకబస్సుపుదయం హుసునాబాద్ నుండి కరీంనగర్‌కు, మరొక బస్సు ఉదయం కరీంనగర్ నుండి హుస్నాబాద్‌కు ప్రయాణం చేయుచుండును. యీ రెండు బస్సులుకాక మూడవ బస్సు హుస్నాబాద్‌నుండి ఉదయం నడుపుటకు శ్రీ వి. శ్రీనివాసరెడ్డిగారికి 1-5-1961 నాడుఆర్. టి. ఓ. కరీంనగర్ మంజూరిచేసినారు. కాని బస్సు నడిపేవేళ మంజూరిచేయలేదు మంజూరి చేయనప్పుడు యేవిధముగా బస్సు నడుపవలయునో ఆలోచింతురు గాక.

11 మే రోజున బస్సుమధురైనుంచి మంచి కండిషన్‌లో ఉన్నది. ఖరీదుచేసి కరీంనగర్ తెచ్చి ఆర్. టి ఓ కు చూపించి పర్మిటు తీసుకొని 12 వ తేదిన హుసునాబాద్‌కు బస్సు తీసుకవచ్చి ప్రజలకు చూపించి అనుమానాలు కూడ తొలగించిరి. బస్సు పాతసరుకనియు 5 - 6 మైళ్ళకన్నా ఎక్కువ నడువదనియు తప్పుడు ప్రచారము సాగించిన, రెండు రోజులలో మధురైనుంచి యిచ్చటికి (సుమారు 600 మైళ్ళు) యెట్లుచేయనో గ్రహించవలయును. బస్సు నడచుటకు సిద్ధముగా నున్నది. ఎ. పి. ఆర్. 555 నెంబరుగల బస్సు మంచి కండిషన్‌లో కలదు.

ఇట్లు,
సి. ఆర్. హుసునాబాద్

6 వ సంయుక్త వారము
శ్రీకాంత్ ప్రొడక్షన్స్
సతీసులోచన
(ఇంద్రజిత్)
అంజలీదేవి, ఎన్. టి. రామారావు, రంగారావు, రమణారెడ్డి, చలం.
సాగర్ అలంకార్
హైదరాబాద్. 2 ఆటలు: 6-00, 9-30.
సికింద్రాబాద్. 2 ఆటలు: 6-15, 9-30.
మరియు రామా- వరంగల్.
—విజయ విడుదల.

భారతాధ్యక్షుని బంగారు పతకము పొందిన చిత్రము!
ఎల్. వి. ఫిల్మ్స్
అనూరాధ
తా: బాలరాజ్‌సహాని, అభిళట్టాచార్య, లీలావాయుడు.
మినర్వా- సికింద్రాబాద్
కొత్త ఆర్. సి. ఎ. పరికరములతో పెద్ద స్క్రీన్ ఏర్పాటు గలదు.
ప్రకాశ్ - మంగల్ హాట్
ఆటలు: 6-30, 9-30.
—అన్న పూర్ణా విడుదల.

రెండవ వారము
నేడు మరియు రేపు
సా॥ 2-00 గం॥
ప్రత్యేక మ్యాటినీ
తెమినీ పిక్చర్స్:
బాలనాగమ్మ
కొత్త ప్రింట్ (తెలుగు)
తా: పుష్పవల్లి, శాంతనమాల, సుబ్బారావు.
కమల్ టాకీస్
చాదర్ ఘాట్

నేడే చూడండి! నేడే చూడండి!
సినిమా ప్రేక్షకులచే పొగడబడుచున్న మహత్తర చిత్రము

హాస్యముచే మిమ్ముల కడుపుబ్బ నవ్వించు వినోద రస చిత్రము.
వీనస్ పిక్చర్స్:
నజ్‌రాన
తా: రాజ్‌కపూర్, వైజయంతిమాల, ఉషాకిరన్, ఆగ.
జమ్‌రుద్ మహల్ హైదరాబాద్ అప్లోదకరమైన ఏర్‌కండిషన్డ్ థియేటర్ ఆటలు: ఉ॥ 12-30, 4-00, 9-30.
అజంతా సికింద్రాబాద్. ఆటలు: 2-30, 6-0, 9-45.
జమ్‌రుద్‌లో ఆదివారము 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-45.
జమ్‌రుద్‌లో ప్రతిరోజు సా॥ 4-0 నుండి 6-0 గం॥ అడ్వాన్సు బుకింగ్.
న్యూమదన్-గుల్బర్గా. విజయ-లాతూర్. రాజరాజేశ్వరి-వరంగల్.

నేటి రాత్రి నేటి రాత్రి
"తుమ్ రూఠిరహో మై మనాతా రహూ....."
హై మెరి ఉల్ ఝునజర్ వర్ దేశి కే సంగ్....."
ఫిల్మ్ యుగ్స్:
ఆస్కాపంచి
సంగీతం: శంకర్ జైకిషన్.
తా: రాజేంద్రకుమార్, వైజయంతిమాల. రాజ్ మెహర, నజీర్ హుస్సేన్, లీలాచట్నీస్, సుందర్, షా మిందర్ (నూతనస్టార్).
అశోక్ హైదరాబాద్. 6-00, 9-00.
లిబర్టీ బషీర్‌బాగ్. 3-00, 6-00, 9-30.
మనోహర్ సికింద్రాబాద్. 6 00, 9-00.
ఆటల సమయములలో హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

7 వ దిగ్విజయ సంయుక్త వారం!
డి. బి. ఎన్. వారి
పెండ్లి పిలుపు

చిత్రా లక్ష్మి వేంకటలక్ష్మి
సికింద్రాబాద్. వరంగల్. ఖమ్మం.
ఆటలు: 6-00, 9-30.
2-8-61 నుండి: సెలెక్టు-అల్లారం. జగత్-సైదాబాద్.
—పూర్ణా రిలీజ్.

ఇప్పుడింకా వీలు
వాయిదాల పద్ధతి కొనుగోలు



● వివిధ రకముల పంకాలు
● తేలికవాయిదా మొత్తములు
● షరతులకు మీకు దగ్గరలోనున్న ఉషా డీలరును సంప్రదింపుడు
వే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా-31.
ఉషా
నాణ్యతకు పెట్టింది పేరు

ఏజంట్లు:
(1) ఏజంట్స్ & డిస్ట్రిబ్యూటర్స్ ప్రయివేట్ లిమిటెడ్. 108, సర్దార్ పటేల్ రోడ్. సికింద్రాబాద్.
(2) మెసర్స్: నథూలాల్ జి, 67/ఎ రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

నారీసుధార్ సొసైటీ రాష్ట్ర శాఖచే ఆసఫ్‌నగర్‌లో నిర్వహింపబడుతున్న మహిళల రక్షణ గృహములో ఉంటున్న కుమారిలక్ష్మి అను నామెకు దుర్గాభవన్ లో పని చేస్తున్న శ్రీ బాలరాజ్ అనునతనితో మే 20 న వివాహంజరిగింది.

నేడే చూడండి.

నవమోహనాంగుడు, నవనీత చోరుడు అయిన కృష్ణభగవానుని ప్రేమగాథ!

మహేంద్రా పిక్చర్సు వారి

కృష్ణ ప్రేమ

నిర్మాత: ఎమ్.వి.ఆర్.ఎ.దాస్. దర్శకుడు: ఆదుర్తి.

సంగీతం: పెండ్యాల.

తా॥ జమున, ఎస్. వరలక్ష్మి, గిరిజ, బాలయ్య, రేలంగి, మొ॥

కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్

శ్రీనివాస్ - వరంగల్

ఆటలు: 6-15, 9-30.

—శ్రీ ఫిల్మ్స్ విడుదల.



హైద్రాబాదు-ఎ

గురువారం, జూన్ 1

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 సంగీత పరిచయ కార్యక్రమము, 8-45 ప్రసార సమాప్తి.

12 వ సంయుక్త వారము!

ప్రసాద్ ప్రొడక్షన్స్:

ససురాల్

తా: రాజేంద్రకుమార్, సరోజాదేవి, డేవిడ్, సుశాంతో తె.

రాయల్ - హైదరాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30

ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30

5 వ వారం: రమేష్ నిజామాబాద్.
4 వ వారం: రీగల్ లాతూర్.

చంద్రకాంత్-రాయ్‌చూర్.
లక్ష్మి-నాందేడ్.

—ప్రసాద్‌పిక్చర్స్ విడుదల.

(Trupix)

నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ పంచాయతి సమితి అధ్యక్షులుగా శ్రీ సుదర్శన్‌రావు ఎన్నుకోబడినారు. వీరు ఇంతకుపూర్వం నాన్ బ్లాక్ ప్రతినిధిగా ఉన్నారు.

జీపు ప్రమాదంలో యిద్దరు కాంగ్రెసు మహిళల మృతి

కటక్, మే 30

ఒరిస్సాలో ఎన్నికల ప్రచారానికి బయలుదేరిన పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు మహిళా వలంటీర్లు గల ఒకజీపు మరో శకటంతో ఢీకొన్న ప్రమాదంలో యిద్దరు మహిళలు చనిపోయారు, మరొకరు గాయపడ్డారు. ఇక్కడికి 85మైళ్ళదూరానగల ఖుర్దా వద్ద నిన్నసాయంత్రం యీ ప్రమాదం జరిగింది.

గత పదిహేను దినాలలో ఇలా ఎన్నికల ప్రచారానికి వెళ్ళుతున్న కాంగ్రెసువారి జీపులు ప్రమాదానికి గురికావడం యిదిరెండోసారి. మే19న ఇలాగే సంబల్‌పూర్‌కు చెందిన ప్రముఖ కాంగ్రెసు కార్యకర్త శ్రీ రాధేశ్యాంమెహర్ జీపు ప్రమాదంలో చనిపోయారు.

బ్రిగేడియర్ జనరల్ రాజా

ఎలిజబెత్‌విల్, మే 30

ఉత్తర కటాంగాలోని ఐక్యరాజ్య సమితి పటాలాలకు సర్వ సేనానిగా బ్రిగేడియర్ జనరల్ రాజా (ఇండియా) నియమింపబడినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం, 1-00 స్త్రీసంసార్ (ఉర్దూ) 1-30 యూనివర్సిటీలకు 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 కలం-యి-శాయిర్, 7-30 నాకవి మిత్రుడు బసవరాజు ప్రసంగము రాయప్రోలు సుబ్బారావు, 7-40 విరామసంగీతం. 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 రేడియో వార్తావాహిని,8-40 విరామసంగీతం, 8-45 ఎస్.ఎస్. బాలముకుంద్, 9.00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయ కావ్య కార్యక్రమము, సుదామచరిత్ర, 10-00 ఎస్.ఎస్.బాలముకుంద్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హాయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 6-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 వి. సరస్వతి: వీణ, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వి. సరస్వతి: వీణ, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ 4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా 9-15 బసవరాజు అప్పారావు గేయాలు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 వి. పెద్దన్న: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం, 1-00 వి. పెద్దన్న: నాదస్వరం, 1-30 యూనివర్సిటీలను 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వాకవి మిత్రుడు బసవరాజు అప్పారావు ప్రసంగము, 7-45 రాగం, తానం, పల్లవి, 8-45 లలిత సంగీతం, 9-00 ఆం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 జాతీయ కావ్య కార్యక్రమము సుదామ చరిత్ర, గుజరాతీ మూలం: ప్రేమానంద్, 10-00 మహేంద్రవాడ బాపన్న శాస్త్రి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సామరస్య సాధనకు మనుష్య వర్ణన శాస్త్ర ప్రాముఖ్యం

కొడైకెనాల్ వేసవిపాఠశాలలో డా॥ లక్ష్మణ స్వామి ప్రారంభోపన్యాసం

న్యూఢిల్లీ, మే 30

మద్రాసు విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సెలరు డా॥ఎ ఎల్.ముదలియార్ కొడైకెనాలులో మొన్న కేంద్ర వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖవారు మనుష్య వర్ణన శాస్త్రంపై ఏర్పాటు చేసిన మొదటి వేసవి పాఠశాలను ప్రారంభిస్తూ, ముఖ్యంగా ప్రాచీన సమాజాలకు సంబంధించిన శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రచారం చేసినట్లయితే యీనాడు మానవ జాతిని ఎదుర్కొంటున్న వివిధ జటిలసమస్యలను సరిగ్గా అవగాహన చేసుకోవడం సాధ్యపడగలదని అన్నారు.

ఈవేసవిలో ఏర్పాటు చేస్తున్న నాలుగు వేసవి పాఠశాలల్లోను మనుష్య వర్ణన శాస్త్రాన్ని గురించి ఏర్పాటుచేసిన యీపాఠశాల ఒకటి. మనుష్యవర్ణన శాస్త్ర సర్వేజైకర్టరు ప్రొఫెసరు ఎస్.కె. లోస్ యీ వేసవి పాఠశాలను నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మనుష్య వర్ణన శాస్త్రజ్ఞులు, సామాజిక శాస్త్రజ్ఞులు, శాస్త్రజ్ఞులు మొత్తం సుమారు 25 మంది యీ పాఠశాలకు హాజరవుతున్నారు.

వీరిలో చాలామంది 25-35 ఏళ్ళకు మధ్య వయస్సు వారే.వర్ణ వ్యవస్థలో మార్పుల ఫలితాలు, జాతుల పునర్వర్గీకరణ, దేశాటన వ్యవసాయం మాని ఒకచోట స్థిరపడి వ్యవసాయం చేసుకోడంవల్ల కలిగే ఫలితాలు మొదలైన విషయాలు యీ వేసవి పాఠశాలలో చర్చకువస్తాయి. ఈ పాఠశాల రెండు వారాలపాటు సాగుతుంది.

ఆదిమజాతులు, కులాలు, సామాజికవ్యవస్థ మొదలు ఎలా ప్రారంభం అయింది సరిగ్గా తెలుసుకుంటే సాంఘిక ఆర్థిక సమైక్యతను సాధించడంలో అది ఎంతో తోడ్పడుతుందనీ, గతాన్ని అవగాహన చేసుకోగలిగితే వర్తమానంలోని విభేదాలను రూపుమాపుకోగలుగుతామనీ డాక్టరు మొదలియారు తన ప్రారంభోపన్యాసంలో చెప్పారు

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశం ప్రపంచహితానికి ఎంతో కృషి చేస్తోందనీ, భారత ప్రజల సామాజిక వ్యవస్థయొక్క పుట్టు పూర్వోత్తరాలను గురించి పశ్చిమదేశాలు సమితి సంస్థలు ఇప్పుడు చాలా ఆసక్తి వహిస్తున్నాయనీ ఆయన అన్నారు. పూర్వం భారత ఉపఖండానికీ ఆగ్నేయ ఆసియా ప్రాంతానికీ చాలా విషయాలలో పోలికలుఅనుబంధాలు ఉండేవని పరిశోధనలవల్ల తేలిందని యీ గోష్ఠి ఫలితంగా సామాజిక శాస్త్రాల అభివృద్ధి మరికొన్ని భారతీయ విశ్వ విద్యాలయాలలో మనుష్య వర్ణన శాస్త్రజ్ఞుల శాఖల ఏర్పాటు విషయమై దృష్టి కేంద్రీకృతం కాగలదని ఆశిస్తున్నామనీ అన్నారు. విశ్వవిద్యాలయాలు, పరిశోధనాసంస్థలకు చెందిన సీనియరు విద్యార్థులు సర్వే కార్యక్రమంలో పాల్గొనేందుకు మనుష్య వర్ణన శాస్త్ర సర్వేశాఖవారు అవకాశం కల్పించాలని డాక్టరు మొదలియారు సూచించారు.

అంతకుపూర్వం ప్రొఫెసరు ఎస్ కె. బోసు ప్రసంగిస్తూ, యువ శాస్త్రజ్ఞులు ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకోవడానికీ, మనుష్య వర్ణన శాస్త్రంలో పరిశోధనకు ఉత్తమ విధానాలను రూపొందించడానికీయీ వేసవి పాఠశాల తోడ్పడగలదని అన్నారు.

మద్రాసు విశ్వ విద్యాలయంలో మనుష్యవర్ణన శాస్త్రంలో ప్రొఫెసరు డాక్టరు యు. ఆర్. ఎఫెన్‌ఫెర్స్ కలకత్తా విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టరు సెర్కార్, లక్నో, పూనా, అణ్ణామలైనగర్, బరోడా, ఉస్మానియా, మైసూరువిశ్వవిద్యాలయాలు ఆయా పరిశోధనా సంస్థల ప్రతినిధులు యీ వేసవి పాఠశాలలో పాల్గొంటున్నారు.

అమ్మకంపన్నునుండి తప్పించుకొనువారికిఎం.పి.లో నూతనపథకం

భోపాల్, మే 30

రాష్ట్రంలో అమ్మకం పన్ను నుండి తప్పించుకొనుట నరికట్టుటకై మధ్య ప్రదేశ్ ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది.

"ఈపథకంక్రిందఎవరైనా యిచ్చిన సమాచారంవల్ల అమ్మకపుపన్ను శాఖ నిబంధనల ప్రకారం నేరారోపణ జరిగినచో అట్టి సమాచారాన్నందజేసిన వారికి ఒకవేయిరూపాయల రొక్కపు బహుమతి యివ్వబడుతుంది. అయితే సమాచారం వీలైనంత వరకు వ్రాతమూలకంగా యుండాలి సమాచార మిచ్చినవారు తమ పేరును బహిర్గతం చేయగూడదని కోరినవారి కోరిక మన్నింపబడుతుంది. బహుమానం ప్రభుత్వోద్యోగంలో లేనివారికే యివ్వబడును. ఉద్యోగములో నున్నవారు బహుమతి పొందుటకు అర్హులు కారు"అని ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించబడినది.

స్వయంగా వడ్డించి విస్తళ్ళు ఎత్తివేసిన పశ్చిమబెంగాల్ మంత్రి

దుర్గాపూర్, మే 30

దుర్గాపూర్ ఏ. ఐ. సి. సి. సమావేశాలకు హాజరైన ప్రతినిధులకు స్వయంగా భోజనం వడ్డించిన ఒకేఒక మంత్రి పశ్చిమ బెంగాల్ ఇరిగేషన్ మంత్రి శ్రీ అజయముఖర్జీ.

శ్రీ ముఖర్జీ సాధారణ దుస్తులు ధరించి రోజూ 18 గంటలపాటు వంట ప్రదేశంలో గడిపారు. ఆయనే స్వయంగా విస్తళ్లు ఎత్తివేశారు.

శ్రీ ముఖర్జీ వయస్సు 60. 1942లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సాగిన మిడ్నపూర్ విప్లవాని కాయనే నాయకుడు. ఆయన బ్రహ్మచారికూడ.

జపాన్‌లోదావానలానికి 5 గురిమృతి

వందమందికిపైగా గాయాలు

టోకియో, మే 30

ఉత్తర జపాన్‌లోని అటవీ ప్రాంతములో సంభవించిన దావానలం శీఘ్రముగా గాలివాలునుబట్టి వ్యాపించిన కారణముగా 5 గురు చనిపోయారు. మరో ఇద్దరు కనిపించడములేదు,వంద మందికిపైగా గాయపడ్డారు. 1500 గృహాలు అగ్నికాహుతి అయ్యాయి.

మంటలు యీ ఉదయముకూడా ప్రజ్వలిస్తూనే ఉన్నాయి.

రాత్రి అంతా యీ మంటలార్పడానికి ప్రయత్నాలు సాగాయి కాని మంటలింకా అదుపులోకి రాలేదు.

అగ్గిపుల్లల ఉత్పత్తి ప్రమాణీకరణ

40 పుల్లలు, 60 పుల్లలు గల అగ్గిపెట్టెలకు గల పన్ను మినహాయింపు సౌకర్యం ఉపసంహారణ

న్యూఢిల్లీ, మే 30

అగ్గిపుల్లల ఉత్పత్తి పద్ధతిని ప్రమాణీకరించడానికి గాను 1961 మార్చి 1వ తేదీ నుంచి 60 అగ్గిపుల్లలు గల అగ్గిపెట్టెలకు పన్నుతగ్గింపు సౌకర్యం కల్పించబడినదనీ, దానితో పాటు ఇప్పటిప్రమాణాల కనుగుణంగావుండే అగ్గిపెట్టెల తయారీని ప్రోత్సహించడానికి 40 పుల్లలపెట్టెలకు 60 పుల్లల పెట్టెలకు అమల్లోవున్న పన్ను తగ్గింపు రేట్లు మరొక మూడుమాసాలవరకూ అమలులో వుండటానికి భారత ప్రభుత్వం నిర్ణయించినదనీ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ శాఖలూకు రెవిన్యూ శాఖ నేడొక పత్రికాప్రకటనలో తెలియచేశారు ఆ ప్రకటనలో ఇంకా ఇలావుంది. ఆ నిర్ణయం మేరకు 40 పుల్లలు, 60 పుల్లల పెట్టెలకు గల ఆ పన్ను తగ్గింపు సౌకర్యం 1961 జూన్ 1వ తేదీనుండి ఉపసంహరించబడుతుంది

కుటీరపరిశ్రమగా అగ్గిపెట్టెల పరిశ్రమను నిర్వహించేవారు అగ్గిపుల్లలు చేయడానికి వెదురు వుపయోగిస్తారు. కనుక 50 అగ్గిపుల్లలు గల అగ్గిపెట్టెలకు పన్ను సౌకర్యం మరింత సడలించబడింది. ఇట్టి అగ్గిపెట్టెలను మార్కెటులో ప్రవేశపెట్టడానికి గల ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా కుటీరపరిశ్రమక్రింద వెదురునుంచి పుల్లలు తయారయిన 40 పుల్లలు గల పెట్టెలకు కూడా యీ పన్ను సౌకర్యం విస్తరింప చేయడానికి భారతప్రభుత్వంనిర్ణయించారు. ఈసౌకర్యం 1962 ఫిబ్రవరి 28 వరకూ మాత్రమే వుంటుంది.

చెకొస్లోవాకియాలో శ్రీ పాటిల్ పర్యటన

న్యూఢిల్లీ, మే 30

భారతప్రభుత్వ ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ ప్రాగ్‌లోవున్న మూడురోజులలోనూ చెకొస్లోవాకియా ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ జె. ఉపెల్‌ను కలుసుకున్నారు. ఉభయదేశాల వ్యవసాయ సమస్యలను వారు చర్చించారు.

శనివారము రోజున శ్రీ పాటిల్ ప్రధాన మంత్రి శ్రీ సిరోకిని కలుసుకున్నారు. వ్యవసాయ విషయములో ఉభయదేశాలు పరస్పరము చేసుకోగల సహాయాన్ని గురించి వారు చర్చించారు.

తరువాత శ్రీ పాటిల్ పిల్లలకు పాలు తయారుచేసే ఫ్యాక్టరీని, ఒక వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు.

ప్రాగ్‌లోని భారత రాయబారి ఏర్పాటుచేసిన విందులో శ్రీ పాటిల్, రష్యా, యుగోస్లావియా, యునైటెడు కింగ్‌డమ్, సమిష్టి అరబ్ రిపబ్లిక్, హంగరీల రాయబారులను, యునైటెడు స్టేట్సు ఛార్జి డి ఏఫైర్సును కలుసుకున్నారు. శ్రీ పాటిల్ నిన్న బుడాపెస్టుకు వెళ్ళారు. నిన్న విమానాశ్రయమువద్ద శ్రీపాటిల్‌కు చెకొస్లోవాకియా ఆహార మంత్రి శ్రీ యుపెల్, విదేశ వ్యవహారాల ఉపమంత్రి, భారత రాయబారి, రష్యా, హంగరీల రాయబారులు వీడ్కోలు యిచ్చారు.

పైలెట్లు నావిగేటర్ల శిక్షణ

ఎయిర్ వైస్ మార్షల్ ఆర్. రాజారాం ప్రసంగం

హైదరాబాద్, మే 30

దేశ వ్యవహారాలను ముందు దృష్టిలో పెట్టుకోవాలని తర్వాత తమ క్రింద పనిచేసేవారి విషయము గురించి ఆలోచించాలని ఎయిర్ వైస్ మార్షల్ శ్రీఆర్. రాజారాం నేడు జాతీయ రక్షణ కళాశాలలో పైలట్ అధికారులుగా శిక్షణపొందిన విద్యార్థుల నుద్దేశించి చేసిన ప్రసంగములో నిబ్బందికి సలహా యిచ్చారు. బేగంపేటలో జరిగిన పెరేడ్ కార్యక్రమములో ఆయన పాల్గొంటూ చేసిన ప్రసంగంలో 77 బి, 78 కి చెందిన పైలట్లు, కోర్సులు 19 వ నావికా కోర్సు పూర్తిఅయిన సందర్భములో జరిగిన విద్యార్థుల (పైలట్ల) పెరేడ్ ప్రదర్శనంలో వారు అందచేసిన వందనాన్ని ఎయిర్ వైస్ మార్షల్ స్వీకరించారు. ఈ కార్యక్రమము పూర్తి అయిన తర్వాత గ్రూప్‌కెప్టెన్ ఎస్. డబ్ల్యు. బొబ్ అందచేసిన కోర్సు నివేదికలో అధికారులుగా శిక్షణపొందిన విద్యార్థులు పాధించిన అభివృద్ధిని సమీక్షించారు.పైలట్లుగాను నావికులుగాను శిక్షణపొందిన వివిధ రీతులలో అంతరిక్షాన విమాన చోదనలో శక్తిని సంపాదించారని కొద్దిమంది నావికాధికారులు జెట్ విమానాలు నడపడంలో నిపుణతను సంపాదించారని దానిలో ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎయిర్ వైస్ మార్షల్, విమానచోదనలో ఆద్వితీయ స్థానాన్ని ఆక్రమించిన విద్యార్థి అధికారులకు ట్రాఫీలను వీరిలో ఉన్నతస్థాయిని అందుకొన్న విద్యార్థికి రాష్ట్రపతి ట్రాఫీని బహూకరించారు. జెట్ విమానమునడుపుటలో నిపుణుడని పించుకొన్న ఎస్. ఎస్. షెహ్‌గాల్‌కు ఎయిర్ ఛీఫ్ మెడల్ లభించింది. ఎస్.ఎస్॥ రాజరత్నంకుఉత్తమ నావిగేటర్ ఊబ్రాయ్‌కి యిదేవిధంగా ఎయిర్ ఛీఫ్ పతకాలు లభించాయి. దీనిలో మిగిలిన గెలుపొందిన వారికి ట్రాఫీలు అందచేయ బడ్డాయి.

కొత్తగా అధికారులుగా పట్టంపొందిన విద్యార్థులనుద్దేశించి శ్రీరాజారామ్ చేసిన ఉపన్యాసంలో అధికారులుగా శిక్షణపొందిన వారంతా పెద్ద మనుష్యులుగా వ్యవహరిస్తూ యెదటివారిని గౌరవించాలనిహితవుచెబుతూ వైమానిక దళంలో ఉజ్జ్వలమైన భవిష్యత్తువున్నదని,దీనిలోపనిచేయు నిబ్బందికి తమప్రతిభను వ్యక్తంచేసుకొనే అవకాశాలు లభిస్తూవుంటాయని చెప్పారు. దేశానికి ప్రభుత్వానికి విధేయులై వుండాలని తమపై అధికారులకు సహోద్యోగులకు తమక్రింద పనిచేయువారు సన్నిహితులై వుండాలని, పెద్ద బాధ్యతతో తమ పరం చేసిన పనిని తృప్తికరంగా నిర్వహించాలని ఆయన సూచన చేశారు. ఈవిధంగా వ్యవహరించుటకు దేశంలో వైజ్ఞానికంగాను యితరత్రాను యిప్పుడు జరుగుచున్న అభివృద్ధిని గమనించాలని ఎయిర్ మార్షల్ విద్యార్థి అధికారులకుసలహా యిస్తూ తన అభినందనలు తెలియచేశారు.

ఆరూర్ అడవుల్లో గొడ్డళ్ళతో పోరాటం

చివరకు ఒక క్రూరజంతువుమృతి

హైద్రాబాద్, మే 30

సదాశివ్ పేటలోని ఆరూర్ అడవులలో యీనెల 28న యిద్దరు గ్రామస్తులమధ్య చెలరేగిన వాదులాట కారణంగా వారిద్దరిమధ్య చెలరేగిన గొడ్డళ్ళ కొట్లాట చిరుతపులి మరణంతో ముగిసింది.

ఒకనెలరోజులక్రిందట చిరుతపులుల మధ్య పశువులను తరలించటంలో వచ్చిన తగవుఉద్ధృతమయ్యేసమయంలో గ్రామస్తులు జోక్యంచేసుకోవటం వల్ల అప్పట్లో అదిసమసిపోయింది.

తిరిగి ఈ యిద్దరు వారి పొలాలలో కుప్పలను కొట్టుకొనుటలో తారసపడ్డారు. అకస్మాత్తుగా యిద్దరి పాతతగాదా జ్ఞప్తికివచ్చివాదస్వీయరక్షణ నిమిత్తము గొడ్డళ్ళతో కొట్టుకొన్నారు. ఈ కొట్లాటలో ఒక చిరుతపులి యిరుక్కొని యిద్దరి గొడ్డళ్ళ వ్రేట్లకు చచ్చింది. దానితో వారు తమ కొట్లాటకు స్వస్తి చెప్పారు. నిందితుల పేర్లు బాగయ్య, చందయ్య.

ఈ సమాచారాన్ని విన్న సర్పంచ్ సదాశివపేట సమితి బ్లాక్ అభివృద్ధి శాఖాధికారి, వైద్యాధికారి ఆ గ్రామానికి వెళ్ళి కొట్లాటలో గాయపడ్డ యీ యిద్దరు గ్రామస్తులకు ప్రథమ చికిత్స చేసి క్రూర జంతువును చంపినందుకు వారిని అభినందించారు.

సోషలిస్టు పార్టీ

వారణాసి, మే 30

వచ్చే జనరల్ ఎన్నికలలో సోషలిస్టు పార్టీ రెండువందల పార్లమెంటు సీట్లకు వివిధ రాష్ట్రాలలో 12 వందల అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయగలదు,

రష్యాలోని భారత రాయబారి శ్రీ కె.పి.ఎస్. మీనన్ పదవీ విరమణ

న్యూఢిల్లీ, మే 30

రష్యాలో భారత రాయబారిగా 9 సంవత్సరాలు పనిచేసిన శ్రీ కె. పి. ఎస్. మీనన్ రేపు ఆ పదవి నుండి వైదొలుగుతున్నారు.

ఆయనస్థానే నియమింపబడిన శ్రీ సుబిరుల్ దత్ ఖాన్ మధ్య ప్రాంతంలో పదవీ స్వీకారంచేస్తారని తెలుస్తున్నది.

శ్రీ కె పి ఎస్.మీనన్ కొన్నాళ్ళు నల్లసముద్ర ప్రాంతంలోని ఆరోగ్య కేంద్రం సోచిలో మకాం చేస్తారు. తరువాత ఆయన జర్మనీ, స్కాండినేవియా దేశాల్లో పర్యటిస్తారు. సెప్టెంబరులో యిండియాకు తిరిగి వచ్చేముందాయన కొన్ని వారాలు లండన్‌లో ఉంటారు.

శ్రీ మీనన్ గత వాగం రష్యా ప్రధాని కృశ్చేవ్‌ను కలిసి 90 నిమిషాలు చర్చించి ఉన్నారు. వారు అంతర్జాతీయవ్యవహారాలు మాట్లాడుకున్నారనీ శ్రీ నెహ్రూ నుండి ఒక సందేశాన్ని ఆయన కృశ్చేవ్‌కు అందజేశారనీ తెలుస్తున్నది.

స్టాలిన్ మరో 10 దినాలకు చనిపోతాడనగా ఆయన స్టాలిన్‌ను కలిసి చర్చించిన కొద్దిమంది రాయబారుల్లో ఆఖరి రాయబారి కూడా. .....

న్యాయస్థానాలలో అనుసరించే పద్ధతులు

సులభతరం చేయడానికి శిక్షాస్మృతుల సవరణ కృషి

న్యూఢిల్లీ, మే 30

న్యాయస్థానాలలో అనుసరించే పద్ధతిని సులభతరం చేయడానికి సివిల్ ప్రొసీజరు కోడుకు కొన్ని సవరణలను న్యాయశాస్త్ర వ్యవహారాల కమిషన్ రాష్ట్రాలకు పంపారు. న్యాయస్థానాలు ఇచ్చే పరస్పర విరుద్ధమైన తీర్పులు, మొదలయిన వాటిని తొలగించడానికి ముఖ్యంగా ఇప్పుడు విడి హైకోర్టులకుగల నిబంధనలను రూపొందే అధికారం కేంద్రీకరణకు సిఫార్సులు చేశారు.

క్రిమినల్ శిక్షాస్మృతిని కూడా సవరించడానికి తలపెట్టి అందుకవసరమైన సవరణలను గురించి న్యాయశాస్త్ర వ్యవహారాల కమిషను కృషి చేస్తున్నది. కొలది వారాలలోవాటిని కూడా రాష్ట్రాలకు అందజేస్తారు.

న్యాయస్థానాలలో ప్రజలనుసరించే పద్ధతిని సులభతరంచేసే పనిని క్రిందటి సంవత్సరము పునర్నిర్మింపబడిన న్యాయశాస్త్ర వ్యవహారాల సంఘం చేపట్టింది సంఘములో యీ క్రింది సభ్యులున్నారు. శ్రీ టి. ఎల్. వెంకట్రామయ్య, సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జి. అధ్యక్షుడు శ్రీ పత్తిపాటి సత్యనారాయణసత్యనారాయణరావు మద్రాసు హైకోర్టు జడ్జి. శ్రీ ఎల్. ఎన్. మిశ్రా హైదరాబాదు హైకోర్టు రిటైర్డు ప్రధాన న్యాయమూర్తి, శ్రీ జి.ఆర్. రాజగోపాల్, ప్రత్యేక కార్యదర్శి, కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ.

ఈ రెండు శిక్షాస్మృతుల సవరణ కృషి యీ సంవత్సరాంతములోగా పూర్తి కాగలదు. అద్దె-కొనుగోలు వ్యవహారాల విషయములో చట్టము రూపొందించవలసిన పద్ధతులను గురించి ప్రభుత్వానికి తమ సిఫార్సు అందజేశారు.

జానంపేట,మూసాపేట గ్రామాలలో యువకమండలుల స్థాపన

(స్వ. వి)

మహబూబునగరం, మే 30

జానంపేట గ్రామం మహబూబునగరంజిల్లాలో జడ్చర్ల సమితికి చెందిది. ఈ గ్రామంలో యువజనుల సమావేశము శ్రీ టి. కిషన్‌సింగ్ (మండలకాంగ్రెసు అధ్యక్షులు) అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో శ్రీ ఎ. భీమయ్య (యస్. ఇ. ఒ) యువకమండలి బాధ్యతలు విపులముగా తెలిపారు. శ్రీ యుతులు బాలాజీ (టీచరు) గారు, యం. రంగయ్యకూడామాట్లాడారు అధ్యక్షులు మాట్లాడుచు యువకులు గ్రామానికే కాకుండా దేశానికి వెన్నెముక వారనియు ఈ ప్రజాస్వామ్య రాజ్యములోయువకులముందుకువచ్చినిర్మాణాత్మకంగా పనిచేసిననాడే మనకు లభించిన స్వరాజ్యం, గ్రామరాజ్యం పటిష్ఠం కాగలవనీ తెల్పుచు, క్రమశిక్షణకు బద్ధులై యుండాలని ఉపన్యసించారు.

ఈదిగువ కార్యవర్గముఏర్పాటైంది: జి. వెంకట్రాములు (అధ్యక్షులు) గంగిరెడ్డి (ఉపాధ్యక్షులు) నాగన్న గారు (కార్యదర్శి) బి. క్రిష్ణారెడ్డి (కోశాధిపతి)

మూసాపేట గ్రామంలో శ్రీ ఎ. భీమయ్య (యస్-ఇ-ఒ) శ్రీ చంద్రమౌళి (గ్రామసేవక్) కృషిఫలితంగా యువజనుల సమావేశం శ్రీ గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. క్రిందికార్యవర్గం ఎన్నుకోబడింది.

బి. నాగప్ప (అధ్యక్షులు) రఘురాములు (ఉపాధ్యక్షులు) భరతులు (కార్యదర్శి) ఏ. నారాయణ గౌడ్ (కోశాధిపతి)

సైన్యంలో రెగ్యులరు కమిషన్లు

న్యూఢిల్లీ, మే 30

ఇంజినీరు, సిగ్నలు, ఎలక్ట్రికల్, మెకానికుల ఇంజినీర్ల దళాలలోను సైనిక విద్యాదళంలోను శాశ్వత మయిన రెగ్యులర్ కమిషన్‌లు మంజూరుచేసే నిమిత్తం 16వ గ్రాడ్యుయేట్ల కోర్సులో 50 సీట్లకు పురుషులయిన భారతీయ పౌరులను ఎన్నిక చేస్తారనీ, అయితే ఈ ఖాళీలసంఖ్యను దరిమిలాను అవసరాన్ని బట్టి మార్చవచ్చుననీ, డెహ్రాడూన్‌లోని భారతీయ మిలిటరీ అకాడమీలో 1962 జనవరిలో యీ తరగతి ప్రారంభం అవుతుందనీ, రక్షణ మంత్రిత్వ శాఖ నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడించింది.

అంతిమంగా ఎన్నిక అయిన అభ్యర్థులు భారతీయ మిలిటరీ అకాడమీలో 12 నెలల శిక్షణ పొందవలసి ఉంటుంది. ఈ శిక్షణలో కృతకృత్యులయినవారికి శాశ్వత రెగ్యులర్ కమిషన్లు మంజూరు చేయబడుతాయి.

అకాడమీలో శిక్షణ ఉచితంగా ఇస్తారు. తలిదండ్రులు లేదా గార్డియన్‌లు ఆదాయం నెలకు రు. 800లకు మించని సందర్భంలో సైనిక విద్యార్థికి ప్రభుత్వం ఆర్థిక సహాయంకూడా మంజూరు చేస్తుంది.

తగిన ఇంజినీరింగు విద్యార్హతలు ఉన్న అభ్యర్థులకు శిక్షణ కాలములో సెకండ్ లెఫ్టినెంట్ హోదాలో శాశ్వతాత్మక పార్టు సర్వీసు రెగ్యులర్ కమిషనుమంజూరు చేయవచ్చును. అట్టి వారికి శాశ్వత రెగ్యులరు కమీషను ఇచ్చిన తర్వాత రూల్సును అనుసరించి సుమారు రెండేళ్ళ ముందునుంచి సర్వీసులో ఉన్నట్లు పరిగణనకూడాలభించవచ్చును.

సైనిక విద్యాదళాలలో చేరగోరే అభ్యర్థులు గణితశాస్త్రంలోగాని, పదార్థ విజ్ఞాన శాస్త్రంలోగాని, ఎమ్.ఎ. లేదా ఎమ్.ఎస్.సి. పట్టాన్ని పుచ్చుకున్నవారై ఉండాలి. దానితో పాటు విద్యాబోధనలో డిగ్రీ లేదా డిప్లొమా ఉండాలి. లేకపోతే గణిత శాస్త్రంలో లేదా పదార్థ విజ్ఞాన శాస్త్రంలో ఎం.ఎ. లేదా ఎం.ఎస్.సి. డిగ్రీ పుచ్చుకుని ఉండి, ఒక స్కూలు, కళాశాల లేదా విశ్వవిద్యాలయంలో 1961 డిసెంబరు 30 నాటికి 8 ఏళ్ళ బోధనానుభవం కలిగివున్న వారైవుండాలి.

ఇంజనీర్లు, ఇ. ఎం. ఇ. సిగ్నల్సు, దళాలలో చేరగోరే అభ్యర్థులు 1935